**గుంతకల్లు రైల్వే,నవంబరు 1,ప్రభాతవార్త** భారత రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దక్షిణ మధ్య రైల్వే జోన్‌వ్యాప్తంగా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 3.0ని ప్రారంభించింది. ప్రతి ఏడాది పెన్షనర్లు తమ పెన్షన్ కొనసాగింపు నిమిత్తం నవంబరు నెలలో తమ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించవలసి ఉంటుంది. పింఛనుదారులకు సాధికారత కల్పించేందుకు లైఫ్ సర్టిఫికేట్‌లను సమర్పించడానికి మరింత నిరంతర అనుకూలమైన ప్రక్రియను నిర్ధారించడానికి డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ప్రక్రియను కేంద్రప్రభుత్వం పెద్దఎత్తున చేపట్టింది. దీంతో పింఛనుదారులందరికీ ముఖ్యంగా సీనియర్ పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుస్తూ లైఫ్ సర్టిఫికేట్‌ను డిజిటల్‌గా సమర్పించే సౌలభ్యం వారికి కల్పిస్తోంది. పెన్షన్/పెన్షనర్ల సంక్షేమ శాఖ(డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెన్షన్,పెన్షనర్ల వెల్ఫేర్) యూ.ఐ.డి.ఏ.ఐ,ఎం.ఇ.టి.వై.ల సహకారంతో 70లక్షల మంది కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల "ఈజ్ ఆఫ్ లివింగ్"ని పెంపొందించడానికి ముఖ ప్రమాణీకరణ(ఫేస్ అథెంటికేషన్)ను ప్రారంభించింది. డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ల ప్రధాన ప్రయోజనాలు.. సౌలభ్యం : భౌతిక ధృవీకరణ(ఫిజికల్ వెరిఫికేషన్) కోసం పింఛనుదారులు పెన్షన్ పంపిణీ కార్యాలయాలకు వెళ్లవలసిన అవసరం లేదు. లైఫ్ సర్టిఫికేట్ పొందే ప్రక్రియను సులభతరం చేస్తుంది. తద్వారా పెన్షనర్లకు సమయం వృధా కాదు. ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ప్రమాణీకరణ ప్రక్రియకు భద్రతా అంశాన్ని జోడిస్తూ మోసపూరిత క్లెయిమ్‌ల ప్రమాదాన్ని తగ్గింపచేస్తుంది. ఫేస్ అథెంటికేషన్ ద్వారా జీవిత ధృవీకరణ పత్రాన్ని సమర్పించే విధానం : కేంద్రప్రభుత్వ పెన్షనర్లు ఆన్‌లైన్‌లో తమ లైవ్ సర్టిఫికేట్‌లను అప్‌లోడ్ చేయవచ్చని సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు. ప్రతి నవంబరు ఒకటి నుంచి ప్రారంభమయ్యే లైవ్ సర్టిఫికేట్‌లో ప్రారంభ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభం అయింది. ఫేస్ అథెంటికేషన్ టెక్నాలజీ ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ఆండ్రాయిడ్ ఆధారిత స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగించి ఆధార్ ఆధారంగా రూపొందించబడింది. పెన్షనర్/ఫ్యామిలీ పెన్షనర్ గూగుల్ ప్లేస్టోర్‌కి వెళ్లి యూ.ఐ.డి,ఏ.ఐ తాజా వెర్షన్ (ప్రస్తుతం 0.7.43)తో ఆధార్ ఫేస్ ఆర్.డి(ఎర్లీ యాక్సెస్) అప్లికేషన్ కోసం సెర్చ్ చేసి,స్మార్ట్‌ఫోన్‌లో ఆధార్ ఫేస్ ఆర్.డి యాప్‌ని విజయవంతంగా ఇన్‌స్టాల్ చేసాకా,ఇది యాప్ మేనేజర్/యాప్ సమాచారం కింద ఉన్న సెట్టింగ్‌లలో కనిపిస్తుంది. ఈ అప్లికేషన్ జీవన ప్రమాణ్ అప్లికేషన్ నేపథ్య ప్రక్రియ కోసం ఉపయోగించబడుతుంది. దీన్ని ఇన్‌స్టాల్ చేసుకోవడం తప్పనిసరి.

## టిటిడి బోర్డులో బంజారాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

### - హాథీరాంజీమహంతు ఆస్తులు పరిరక్షణ చేయాలి
### - తెలంగాణ ఎంపి బలరామ్‌నాయక్



**తిరుమల,నవంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రఖ్యాతిచెందిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం బోర్డులో బంజారాలకు ప్రాతినిధ్యం కల్పించాలని,ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారమందించాలని తెలంగాణ ఎంపి బలరామ్‌నాయక్ కోరారు. శ్రీవేంకటేశ్వరస్వామికి హాథీరాం బావాజీ సేవలు చేశారన్నారు. బంజారాలకు ప్రాతినిధ్యం కల్పించి ఆ వర్గాన్ని ప్రోత్సహించాలని విన్నవించారు. వేలకోట్లరూపాయలు విలువైన భూములు హాథీరాంజీ పేరుతో ఉన్నాయన్నారు. ఇవన్నీ కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగానే స్పందిస్తారని ఆశిస్తున్నట్లు నాయక్ తెలిపారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు. శుక్రవారం ఉదయం ఆయన ఆలయంలోనికి చేరుకుని విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఉద్యోగుల అవినీతి, అక్రమాలపై ఫిర్యాదు చేసే వారికి రక్షణగా ప్రభుత్వం

### - ఫిర్యాదుల రక్షణ కోసం నోడల్ అధికారి నియామకం

**విజయవాడ,నవంబరు1,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల అవినీతి,అక్రమాలపై ఫిర్యాదు చేసే వారికి రక్షణ కల్పించడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందు కోసం ఇంటిలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్రను నోడల్ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు.ఫిర్యాదు చేసే సదరు వ్యక్తులు నోడల్ అధికారిని సంప్రదించాల్సిందిగా ఈ ఉత్తర్వులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేసారు.ప్రభుత్వ విభాగాలు,కార్పోరేషన్లు, ప్రభుత్వకంగ సంస్థలు, స్థానిక సంస్థలు,ప్రభుత్వ సొసైటీల్లోని ఉద్యోగుల అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేసే వారికి రక్షణగా ఈ ఆదేశాలు విడుదలయ్యాయి,దీని వలన ఫిర్యాదుదారులకు బెదిరింపులు,ఇతర ఇబ్బంది కలిగించే ప్రతీకార చర్యలు జరిగే అవకాశం లేకుండా ఈ ఉత్తర్వులు సహకరిస్తాయి.ఫిర్యాదుదారుల నుంచి అభియోగాలు ఎదుర్కొంటున్న వారిపైన నోడల్ అధికారి నిఘా పెట్టి ఉంచుతారు.

## రాష్ట్రీయ ఏక్‌తా దివస్ - ఆర్టీసి హౌస్‌లో ఘనంగా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి వేడుకలు

**సచివాలయం. నవంబర్ 1. ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రీయ ఏకతా దివస్ సందర్భంగా దేశ సేవలో తెగువ చూపి ఉక్కుమనిషిగా పేరు గాంచిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వేడుకను గురువారం ఏపిఎస్ ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశ స్వాతంత్ర్యానంతరం దేశ సేవలో అడుగడునా ఆయన చూపిన తెగువ, సాహసోపేతమైన నిర్ణయాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ప్రధాన కార్యాలయ డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ (హెచ్‌ఆర్‌డి మరియు డబ్ల్యూ) కుమారి సాంబ్రాజ్యం మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారత దేశ ఐక్యత కొరకు ఆయన చేసిన ఎనలేని అమూల్యమైన సేవల విశిష్టతను వివరించారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలోనూ, స్వాతంత్ర్య భారతావని మొదటి ఉప ప్రధానిగా. హోమ్ శాఖా మంత్రిగా దేశ సేవలో ఆయన చూపిన తెగువ కారణంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్‌కు ఉక్కు మనిషిగా పేరుగాంచారన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు దేశ ఐక్యతను సుస్థితరంగా కాపాడేందుకు ఈ నాటికీ దోహదం చేస్తున్నాయన్నారు. ఈ వేడుకలకు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) రవివర్మ, సిపిఎం స్వరుపానందరెడ్డి, డిప్యూటీ సిపిఎం (హెచ్‌ఆర్‌డి అండ్ వెల్ఫర్) కుమారి సాంబ్రాజ్యం, ఏడి (విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ) శోభామంజరి, ఆర్టీసీ అధికారులు, సూపర్వైజర్లు, వివిధ అసోసియేన్ ప్రతినిధులు, ఉద్యోగులు, తదితరలు పాల్గొన్నారు. రాష్ట్రీయ ఏకతా దివస్ సందర్భంగా వేడుకలకు విచ్చేసిన వారితో దేశ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

## టిటిడి బోర్డులో బిజెపి భానుకు స్థానం



**తిరుమల, నవంబర్ 1ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి రావడంతో ఇటీవల నియామకమైన టిటిడి బోర్డులో మాజీ బోర్డు సభ్యుడు, మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుకు అనుచరుడు భానుప్రకాష్‌రెడ్డికి మళ్ళీ స్థానం దక్కింది. గతంలో ఈయన అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు పాలనలో 2015వ సంవత్సరం నుండి 2017వరకు టిటిడి బోర్డులో సభ్యుడుగా కొనసాగాడు. ఇప్పుడు సిఎం చంద్రబాబునాయుడు తాజాగా తిరుపతికి చెందిన బిజెపి అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డికి బోర్డు సభ్యుడుగా అవకాశం కల్పించాడు. నిత్యం భక్తుల సమస్యలపై, సౌకర్యాలపై, టిటిడిలో అక్రమాలపై గొంతెత్తే భానుకు స్థానం దక్కడంతో అభిమానులు అభినందనలు తెలిపారు. ఇప్పటికే తాజా టిటిడి బోర్డులో నలుగురు సభ్యులు గతంలో పలు బోర్డుల్లో సభ్యులుగా వ్యవహరించారు. స్వామివారి సేవాభాగ్యం కలగడం ఆనందంగా ఉందని అన్నారు. 25మంది సభ్యులుతో ఛైర్మన్‌గా బిఆర్ నాయుడును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

## ఏడుకొండలవానికి హారతి

### - దీపావళి ఆస్థానంలో మెరిసిన శ్రీవారు



**తిరుమల,నవంబర్ 1ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం సాయంత్రం రాత్రి వైఖానస ఆగమోక్తంగా దీపావళి ఆస్థానం నిర్వహించారు. ఆనందనిలయంలో లోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం అర్చకులు జరిపించారు. వేంకటేశ్వర స్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరించారు. ఆలయంలోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను, విశ్వక్సేనులను గరుడాళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహించి నివేదనలు సమర్పించారు. రూపాయి హారతి ఇచ్చి స్వామివారి ఆశీస్సులందుకున్నారు. సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులు ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు.ఈ కార్యక్రమంలో టిటిడి పెద్దజీయంగారు,చిన్నజీయంగారు. టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

## నిఘా నేత్రాలతో రైల్వే కార్మిక సంఘాల ఎన్నికలు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 1,ప్రభాతవార్త** మరో నెలరోజులలో తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణ మధ్య రైల్వేలో జరుగనున్న రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో(ఎస్‌బిఇ-03-2024)లో మొత్తం జోన్ పరిధిలో 170పోలింగ్ కేంద్రాలతో పాటు సమస్యాత్మక ప్రాంతాల వద్ద సిసి కెమెరాల ఏర్పాటు,అర్హులైన ఓటర్లను గుర్తించేందుకు కొత్తగా యూనికోడ్ విధానాన్ని,ఏర్పాటు చేయనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. దేశవ్యాప్తంగా డిసెంబరు 4,5వ తేదీల్లో సాధారణ రైల్వే సిబ్బందికి,6న కేవలం రన్నింగ్ క్యాడర్ సిబ్బందికి మాత్రమే నిర్వహించనున్న ఈ ఎన్నికలలో జోనల్ ప్రధాన కేంద్రంలో 5 పోలింగ్ కేంద్రాలతో పాటు, సికింద్రాబాద్ డివిజన్‌లో 39,హైదరాబాద్ డివిజన్‌లో 19,విజయవాడ డివిజన్‌లో 37,గుంతకల్లు డివిజన్‌లో 34,గుంటూరు డివిజన్‌లో 13,నాందేడ్ డివిజన్‌లో 15,తిరుపతిలోని సిఆర్ఎస్‌లో రెండు,గుంటుపల్లి,లాలాగూడ వర్క్‌షాపులలో మూడేసి చొప్పున మొత్తం దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 170పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఓటరుకు యూనికోడ్ : ఎన్నికల నియమావళి మేరకు రహస్య బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించనున్నారు.



## డా. బేతవోలుకు 'విద్వన్మణి' పురస్కారం

### ఘనంగా జరిగిన చినజీయర్‌స్వామి తిరునక్షత్ర మహోత్సవం

**శంషాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** త్రిదండి శ్రీమన్నారాయణ రామనుజ చినజీయర్‌స్వామి తిరునక్షత్ర మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటలకు దివ్య సాకేత క్షేత్రంలో తీర్థగోష్ఠి, ఆరాధన జరిగాయి. తర్వాత ప్రధాన వేదిక వద్ద 10 గంటలకు అవార్డు కార్యక్రమం నిర్వహించారు. 31వ జీయర్ పురస్కారం శ్రీమాన్ ఖగేంద్రాచార్య సువేదీ శుక్లయజుర్వేద సలక్షణ ఘనపాటికి లభించింది. అలాగే ప్రముఖ సాహితీవేత్త డా. బేతవోలు రామబ్రహ్మంను 'విద్వన్మణి' పురస్కారంతో ఘనంగా సన్మానించారు. ఆయన రచించిన విష్ణుపురాణ వ్యాఖ్య గ్రంథాన్ని చినజీయర్‌స్వామి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. మరికొన్ని ఆధ్యాత్మిక గ్రంథాలను కూడా ఈ సందర్భంగా స్వామి ఆవిష్కరించారు. విష్ణుపురాణ వ్యాఖ్య రచనను చినజీయర్‌స్వామి తనకు అప్పగించడం తన పూర్వజన్మ సుకృతమని రామబ్రహ్మం ఈ సందర్భంగా పేర్కొన్నారు. తిరునక్షత్రం సందర్భంగా 69 కిలోల లడ్డూను జీయర్‌స్వామి స్పృశించి మంగళాశాసనాలు తెలియజేశారు.

## సంపద సృష్టించడం, సజావుగా పథకాలు అమలు చేయడం ఒక చంద్రబాబుకే సాధ్యం

### - పెనుకొండలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించిన మంత్రి సవిత



స్వయంగా టీ చేసిన మంత్రి

**అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ ఎమ్మార్వో కార్యాలయంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని రాష్ట్ర బిసి సంక్షేమశాఖ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసే వాహనాలను మంత్రి సవిత జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆమె టీ స్వయంగా టీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సంపద సృష్టించడం సజావుగా పథకాలు అమలు చేయడం ఒక్క చంద్రబాబుకే సాధ్యమని నాడు 25 ఏళ్లక్రితం దీపం పథకం పెట్టి, ప్రతి ఒక్కరికీ గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారని, ఎన్నికల హామీల్లో భాగంగా ఇప్పుడు దీపం-2 పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని పేర్కొన్నారు. సత్యసాయిజిల్లాలో 5,36,289 మంది లబ్దిదారులకి అందజేస్తున్నామని మంత్రి తెలియజేశారు.

## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

### - గుజరాత్ న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రరాయ్



**తిరుమల,నవంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లుగుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాన వేంద్రరాయ్ తెలిపారు. శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జనసంద్రంగా కాణిపాకం ఆలయం

**కాణిపాకం, నవంబర్ 1 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి అలయం శుక్రవారం దీపావళి పండుగ పర్వదినం సందర్భంగా భక్తుల రద్దీతో పోటెత్తింది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలకు, కారా ్యలయాలకు గురు,శుక్ర, శని, ఆదివారాలు సెలవు రోజులు ప్రకటించడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు అనూహ్యంగా ఆలయ దర్శనార్థం పెద్దఎత్తున తరలివచ్చారు.

## శివయ్య సన్నిధిలో ఆకాశ దీపం ఏర్పాటు

**శ్రీకాళహస్తి, నవంబర్ 1 ప్రభాతవార్త:** కార్తీకమాసం..తెలుగు సంవత్సరంలో ఎనిమిదవ నెల. పౌర్ణమిరోజున కృత్తికా నక్షత్రం అనగా చంద్రుడు కృత్తికా నక్షత్రంతో కలసిన రోజు కావున ఈనెల కార్తీకం. శివుడు, మరియు విష్ణువు లిద్దరి పూజకోసం చాలాపవిత్రమైనది. ఈ కార్తీకమాసం స్నానాలకు మరియు వివిధ వ్రతములకు శుభప్రదమైనది. ఈ నెల 1 నుంచి 31 వ తేదీ వరకు కార్తీకమాసం ఉంటుంది. కార్తీకమాసం గురించి స్కంధ పురాణంలో ఈవిధంగా పేర్కొనబడింది.శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తిక మాసం సందర్భంగా శుక్రవారం రాత్రి కోటమండపం వద్ద ఆకాశదీపాన్ని ఆలయ ఇఒ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ ఆదేశాలతో డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దంపతులు దీపం వెలిగించి శ్రీకారం చుట్టారు. కార్తిక మాసం శివుని ఆలయంలో దీపం పెడితే మంచిదనే నమ్మకం ఉంది. దాంతో మొదటి రోజు నుంచే ఆలయంలో దీపాలు వెలిగించటం మొదలుపెట్టారు.శుక్రవారం రావటంతో ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంది.ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి పర్యవేక్షణలో ఎఇఒ లోకేష్‌రెడ్డి,సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, పోటు ఇన్‌చార్జి సురేష్‌రెడ్డి, వేదపండితులు గోవిందశర్మ తదితరుల పర్యవేక్షణలో ఆకాశ దీపం అవిష్కరించారు. కార్తీకమాసం శివకేశవులకి ప్రీతి పాత్రం ఈమసంలో దేశం లో నలుమూలలా ఉన్న ఆలయాల్లో రుద్రాభిషేకాలు, లక్షబిల్వార్చనలు, రుద్ర పూజలు విశేషంగా జరుపుతారు. విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు అనుగ్రహించి వారి అభీష్టాలు నెరవేర్చుతాడని నమ్మకం. అందుకే స్వామికి 'అశుతోషుడు' అన్న పేరు వచ్చింది. 'అభిషేక ప్రియ శివః' శివునికి అలంకారాలతో రాజోపచారాలతో, నైవేద్యములతో పనిలేదు. మనస్సులో భక్తి ఉంచుకుని శివుడిని ధ్యానిస్తూ చేసే అభిషేకంతో శివుడు ప్రీతిపాత్రుడవుతాడు. శివాభిషేకం అన్ని దోషాలను పోగొట్టి సకల శుభాలను కలిగిస్తుంది. ఈమాసంలో శివార్చన చేసే వారికి గ్రహదోషాలు, ఈతిబాధలు ఉండవు. శివునిని బిల్వపత్రాలు(శ్రీవృక్ష పత్రములు)తో పూజించిన స్వర్గంలో లక్ష సంవత్సరాలు జీవించవచ్చును ప్రతీతి. ప్రదోషకాలంలో పరమేశ్వరుడు, ఏకకాలంలో రెండు రూపాలని ప్రదర్శిస్తూ ఎడమభాగాన పార్వతీ, కుడిభాగాన పరమేశ్వర రూపంగా అర్ధనారీశ్వరునిగా దర్శనమిచ్చే సమయమే ప్రదోషకాలంగా చెప్పబడుతుంది. తులసీ దళాలతో శ్రీమహావిష్ణువుని కార్తీకమాసంలో పూజిస్తే ముక్తిదాయకం. ఈమాసంలో విష్ణువు దామోదర నామంతో పిలవబడుతాడు. 'కార్తీక దామోదర ప్రీత్యర్థం' అని ఈ మాసాన వ్రత దీక్ష ఆచరించాలి. తులసి చెంత హరిపూజ పుణ్యప్రదం. సత్యనారాయణవ్రతం, విష్ణుసహస్రనామపారాయణం చేయడం శ్రేష్టం. శివానుగ్రహానికి, విష్ణువు అనుగ్రహానికి ఈమాసం ఎంతో మంచిది.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆకాశదీపాన్ని వెలిగిస్తున్న డిప్యూటి ఇఒ, తదితరులు

2-11Pg5exKPR.qxd:2-11Pg5exKPR.qxd 1/1/02 6:59 AM Page 1



# అధ్యక్షుడుగా గెలిస్తే భారత్‌తో పటిష్ట సంబంధాలు



## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడిని తీవ్రంగా ఖండించిన ట్రంప్

**వాషింగ్టన్, నవంబరు 1:** బంగ్లాదేశ్‌లో ఇటీవల హిందువులపై జరిగిన దాడిని రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ఖండించారు. తాను అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే భారత్‌తో అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. దీపావళి పండుగ నేపథ్యంలో సోషల్‌మీడియా వేదికగా ఆయన పోస్టు చేశారు. ఈ సందర్భంగా హిందువులకు ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు బైడెన్, డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్‌లు అమెరికాతోపాటు, ప్రపంచంలోని హిందువులను పట్టించుకోలేదని విమర్శించారు. 'బంగ్లాదేశ్‌లో హిందువులు, క్రైస్తవులతోపాటు ఇతర మైనారిటీలపై జరిగిన అనాగరిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. అల్లరి మూకలు హిందువుల ఇళ్లు, దుకాణాలను దోపిడీ చేశాయి. దీంతో ఆ దేశంలో తీవ్రమైన భయానక గందరగోళ పరిస్థిలు తలెత్తాయి. నా హయాంలో ఎప్పుడూ ఇలా జరగలేదు. అమెరికాతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందులను కమలా, బైడెన్‌లు విస్మరించారు. ఇజ్రాయెల్ నుంచి మొదలుకొని, ఉక్రెయిన్, అమెరికా దక్షిణసరిహద్దు వరకు విపత్తులు ఎన్నో ఉన్నాయి. మే అధికారంలోకి వస్తే మళ్లీ అమెరికాను బలంగా తయారుచేసి శాంతిని నెలకొల్పుతాం. రాడికల్ లెఫ్ట్ నుంచి ఎదురవుతున్న మత వ్యతిరేక ఎజెండాగా నుంచి హిందూ అమెరికన్లకు రక్షణ కల్పిస్తాం. హిందువుల స్వేచ్ఛ కోసం పోరాడతాం. నా పరిపాలనతో ఇండియాతోపాటు నా స్నేహితుడు మోడీతో బలమైన భాగస్వామ్యాన్ని ఏర్పచుకుంటాం. కమలాహారిస్ గెలిస్తే అధిక పన్నులు, కఠికమైన నిబంధనలతో మీ చిన్న వ్యాపారాలను దెబ్బతీస్తుంది. నేను గెలిస్తే పన్నులు, నిబంధనల్లో కోత విధిస్తా. అమెరికాను చరిత్రలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిర్మిస్తా. ఇంతకుముందు ఎన్నడూ లేనివిధంగా అమెరికాను అత్యంత శక్తివంతంగా, ఉత్తమంగా తీర్చిదిద్దుతా. అమెరికాను మరోసారి ఉన్నతస్థాయిలో నిలబెడతా. దీపావళి పండుగ చెడుపై విజయం సాధించేలా చేస్తుందని నమ్ముతున్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో మాజీ ప్రధాని షేక్ హసీనా గద్దె దిగిన తర్వాత హిందువులను లక్ష్యంగా చేసుకుని అల్లరిమూకలు దాడులకు దిగిన విషయం తెలిసిందే. వారి నివాసాలు, వ్యాపార సంస్థలపై దాడులు చేసి తగులబెట్టారు.

గతంలో అధ్యక్షుడి ఉన్న సమయంలో భారత్‌తో ట్రంప్ సానుకూలంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. ట్రంప్, మోడీ హౌడీ మోడీ పేరుతో 2019లో టెక్సాస్‌లో, 2020లో అహ్మదాబాద్‌లో 'నమస్తే ట్రంప్' పేరిట భారీ సమావేశం ఏర్పాటు చేసిన సంగతి విదితమే. ఈ రెండు సభలకు ఇరు దేశాల నుంచి భారీ మద్దతు లభించింది. దీంతో భారతీయుల్లో ట్రంప్ పట్ల అభిమానం పెరిగింది. ఈ నేపథ్యంలోనే అమెరికాలో భారీ సంఖ్యలో ఉన్న ఇండో అమెరికన్లను ఆకట్టుకోవడానికి అందివచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదు. ఇక అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ఇంకా సరిగ్గా ఐదు రోజులే ఉండటంతో ట్రంప్, కమలా విజయమే లక్ష్యంగా హోరాహోరీగా ప్రచారం చేస్తున్నారు. అమెరికాలో ఉన్న అరబ్ అమెరికన్లతోపాటు ఇతర దేశాల నుంచి వచ్చి స్థిరపడిన వారిని తమవైపు తిప్పేందుకు ఇరువురు నేతలు చెమటోడుస్తున్నారు.



## ఐదు రాష్ట్రాల ఆవిర్భావ దినోత్సవం

### ప్రధాని మోడీ శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ, నవంబరు 1:** ఐదురాష్ట్రాలప్రజలకు ప్రధానిమోడీ శుభాకాంక్షలు తెలిపారు. నవంబరు ఒకటవ తేదీ వాస్తవానికి దేశంలోని మధ్య ప్రదేశ్, కర్ణాటక, కేరళ,హార్యానా, ఛత్తీస్‌ఘర్ వంటి రాష్ట్రాలతోపాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రం కూడా ఆవిర్భవించింది ఆరోజే. తన సోషల్ మీడియా హ్యాండిల్‌పై ప్రధాని మోడీ ఈ రాష్ట్రాలప్రజలకు రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కన్నడ రాజ్యోత్సవ అనేది ఒక ప్రత్యేక సందర్భమని, అపారమైన సంస్కృతి, కన్నడ సాంప్రదాయాలకు నిలువెత్తునిదర్శనంగా ఈరోజు నిలుస్తుందని చెప్పారు. ఈరాష్ట్రంలో అత్యంత నిపుణులైన ప్రముఖులతో భాసిల్లుతోందని, విభిన్నరంగాల్లో అత్యున్నతస్థాయి అభివృద్ధిని సాధించిందని, కర్ణాటక ప్రజలు నిరంతరం సుఖసంతోషాలతో ఉండాలని అభిలషిస్తున్నట్లు మోడీ తన పోస్టులో వివరించారు. అలాగే మధ్యప్రదేశ్ ప్రజలకు సైతం మోడీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి సహజసిద్ధమైన వనరులతో అలరారే మధ్యప్రదేశ్‌లో సాంస్కృతిక వారసత్వం కూడా అపారమని పేర్కొన్న మోడీ ఛత్తీస్‌ఘర్ ప్రజలకు సైతం శుభాకాంక్షలు తెలిపారు. విభిన్నరకాల గిరిజన సంస్కృతులు, గిరిజన సాంప్రదాయాలతో అలరారే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలనే కోరుకుంటున్నట్లు తెలిపారు. తీరప్రాతం రాష్ట్రం అయిన కేరళలో ప్రాచీన సాంప్రదాలకు అత్యంత విలువలనిస్తారని, కష్టపడిపనిచేసే ప్రజలే ఎక్కువన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది కేరళనుంచి వెళ్లినవారే ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో కూడా కేరళ ప్రజలు దేశ,రాష్ట్ర అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేస్తారని చెప్పారు. ఇక హర్యానా పరంగా చూస్తే సుసంపన్నమైన చారిత్రక వారసత్వం ఉందని, దేశ అభివృద్ధికి కీలక భూమిక పోషిస్తున్నదని ప్రధాని మోడీ శుభాకాంక్షలు తెలిపారు.

## ఏకాభిప్రాయంలేకుండా వన్‌నేషన్ వన్ ఎలక్షన్ అసాధ్యం

### ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



**బెంగళూరు, నవంబరు 1:** ఏకాభిప్రాయ సాధన లేకుండా దేశంలో వన్‌నేషన్ వన్ ఎలక్షన్ నిర్వహించడం అనేది అసాధ్యమని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే అన్నారు. పార్లమెంటులో ఈ అంశానికి సంబంధించి ఏకాభిప్రాయ సాధన అవసరమని ఆయన అన్నారు. ఈ బిల్లు పార్లమెంటుకు వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని పరిగణనలోనికి తీసుకోవాలని, అప్పుడే ఈ బిల్లు ఆమోదం పొందుతుందని అంతేకాకుండా వన్‌నేషన్ వన్ ఎలక్షన్ విధానం అప్పటివరకూ ఆచరణ సాధ్యం కాదని అన్నారు. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రం వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌ను ఆమోదించుకునేందుకు శతవిధాలా ప్రయత్నాలుచేస్తోందని ఈ బిల్లుతోపాటే ఉమ్మడి శిక్షాస్మృతిఅమలుకు కూడా ప్రయత్నాలు చేస్తోందని దుయ్యబట్టారు. గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో జరిగిన జాతీయ వేడుకల్లో మోడీ మాట్లాడుతూదేశవ్యాప్తంగా వన్‌నేషన్ గుర్తింపును సాధించామని, ఇపుడు ఆధార్ గురించి ప్రపంచం మొత్తం చర్చించుకుంటున్నదన్నారు. అలాగే విభిన్న పన్ను వ్యస్థలన్నింటినీ మిళితంచేసి వన్ నేషన్ వన్ ట్యాక్స్ సిస్టమ్‌గా జిఎస్టీని తెచ్చామన్నారు. అలాగే దేశంలోని విద్యుత్ రంగాన్ని ఏకీకృతంచేసి వన్‌నేషన్ వన్‌పవర్‌గ్రిడ్‌ను అమలుకు తెచ్చామన్నారు. అలాగే వన్ నేషన్ వన్‌రేషన్‌కార్డు, వన్‌నేషన్ వన్ హెల్త్ ఇన్సూరెన్స్ తెచ్చామని, ఆయుష్మాన్‌భారత్ అదేకోవలోకి వస్తుందని మోడీ చెప్పిన సంగతితెలిసిందే. ఈ ఏడాది సెప్టెంబరు నెలలో పార్లమెంటులో బిల్లును ఆమోదించారు. లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలోను, పట్టణ, పంచాయతీ సంస్థల ఎన్నికలు ఆతర్వాత వందరోజుల్లోపు నిర్వహించాలని నిర్ణయించారు. వీటన్నింటి సంగతి ఎలా ఉన్నా ఏకాభిప్రాయ సాధన లేకుండా పార్లమెంటులో చర్చలు జరగకుండా వన్‌నేషన్ వన్ ఎలక్షన్ అమలు సాధ్యం కాదని కాంగ్రెస్ పార్టీ ఇందుకు పూర్తిగా వ్యతిరేకమని ఖర్గే ధ్వజమెత్తారు.

## ప్రముఖ ఆర్థికవేత్త వివేక్ దేబ్రాయ్ కన్నుమూత



**న్యూఢిల్లీ, నవంబరు 1:** ప్రముఖ ఆర్థికవేత్త, ప్రధాని ఆర్థిక సలహామండలి ఛైర్మన్‌గా వ్యవహరించిన వివేక్ దేబ్రాయ్ 69వ ఏట కన్నుమూసారు. అఖిలభారత వైద్యవిజ్ఞాన సంస్థలో చేరిన ఆయన చికిత్స చేస్తున్న వైద్యులు శుక్రవారం ఉదయం ఏడు గంటలకు తుదిశ్వాస విడిచారని ప్రకటించారు. ఆయనకు పేగు సంబంధిత అవరోధాలు పెరిగాయని వీటికితోడు అధిక రక్తపోటు, చక్కెర స్థాయిలు కూడా అధికం అయినట్లు ఎయిమ్స్‌అ ధికారులు వెల్లడించారు. 2015లోనే బిబేక్ దేబ్రాయ్‌కు పద్మశ్రీ అవార్డు నిచ్చి కేంద్రం సత్కరించింది. ఆర్థికవేత్తల్లో అత్యున్నత శిఖరం దేబ్రాయ్ అని ప్రధాని నరేంద్ర మోడీ తన సంతాపం ప్రకటించారు. ఆర్థికరంగం, చరిత్ర, సంస్కృతి, రాజకీయాలు, ఆధ్యాత్మికరంగాల్లో కూడా అపారమైన విజ్ఞానసంపద ఉన్న ప్రముఖవ్యక్తి అని ఆయన కొనియాడారు. పబ్లిక్ పాలసీపరంగా ఆయన చూపించిన మార్గం ఇప్పటికి శిరోధార్యమన్నారు. దేబ్రాయ్‌తో ఉన్న తన చిత్రాన్ని సోషల్‌మీడియా హ్యాండిల్‌లో పోస్టుచేసి ఆయన పట్ల మోడీ తన అభిమానాన్ని చాటుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ ఒక ప్రముఖ ఆర్థికవేత్త, మేధావిని మనం కోల్పోయామని పేర్కొంటూఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. కోల్‌కత్తాలోని రామకృష్ణ మిషన్ స్కూలు, ప్రెసిడెన్సీ కళాశాలల తర్వాత ఢిల్లీలోని స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్, కేంబ్రిడ్జిలోని ట్రినిటి కళాశాలలో చదువుకున్నారు. తాను చదువుకున్న ప్రెసిడెన్సి కళాశాలలోనే పనిచేసారు. గోఖలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ ఎకనిమిక్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్‌ట్రేడ్‌లలో కూడా ఉన్నతపదవుల్లో కొనసాగారు. ఆర్థిక శాఖలో యుఎన్‌డిపి ప్రాజెక్టులో న్యాయసంస్కరణల విభాగానికి డైరెక్టర్‌గా కూడా కొనసాగారు. 2019 జూన్ ఐదువరకూ ఆయన నీతి ఆయోగ్‌సభ్యునిగా వ్యవహరించారు. ప్రాచీన సంస్కృత భాషల్లో ఉన్న మహాభారత, భగవదీతలను ఆయన అనువదించారు. అనేక పుస్తకాలు, పరిశోధన పత్రాలు, ప్రముఖ వ్యాసాలను కూడా ఆయన తర్జుమాచేసారు. అనేక దినపత్రికలకు కన్సల్టింగ్; కంట్రిబ్యూటింగ్ ఎడిటర్‌గా కూడా పనిచేసారు. ఆర్థికవ్యవస్థపై అపారమైన అనుభవం ఉన్న మెరిట్ కలిగిన ప్రతిభావంతులయిన జనరల్ కేటగిరీ విద్యార్థులకు విద్యారుణాలు లభించడంలో ఎదురవుతున్న ఇబ్బందులపై సోదాహ రణంగా వ్యాసాలు రాసారు. అలాగే అమెరికా, యూరోప్; కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాం డ్‌లలో చదువుకునే వారికి విద్యారుణాలు లభించడంలో ఎదురయ్యే సమస్యలనుకూడా ఆయన ప్రస్తావించారు. అయితే విద్యాపరమైన రుణాల్లో బకాయిలు దేశవ్యాప్తంగాచూస్తే 1,23,066 కోట్లవరకూ ఉన్నాయని ప్రకటించింది. సుమారు 13 లక్షల మంది విద్యార్థులు విదేశాల్లో చదువుకుంటున్నారని బిబేక్ స్వయంగా వెల్లడించారు.



## జమ్మూకాశ్మీర్‌లోని చీనాబ్ వంతెన వివరాలు తెలుసుకుంటున్న పాకిస్థాన్

### వెల్లడించిన ఇంటెలిజెన్స్ వర్గాలు

**శ్రీనగర్, నవంబరు 1:**జమ్మూకశ్మీర్‌లోని చినాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే వంతెనపై పొరుగుదేశం పాకిస్థాన్ కన్నేసినట్లుగా ఇంటలిజెన్స్ వర్గాలు పేర్కొన్నట్లు పలు మీడియా సంస్థలు వెల్లడిస్తున్నాయి. జమ్మూకశ్మీర్‌లోని రైసీ, రామబాణ్ జిల్లాల మధ్య నిర్మిస్తున్న ఈ వంతెనకు సంబంధించిన వివరాలు సేకరించమని చైనా పాకిస్తాన్‌ను కోరడంతో ఆ దేశ ఇంటెలిజెన్స్ వర్గాలు ఈ బ్రిడ్జి గురించిన కీలకమైన విషయాలు తెలుసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఆ వివరాలు ఎందుకు తెలుసుకుంటున్నారనే విషయంపై స్పష్టత లేదు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన చినాబ్ రైల్వే వంతెన నిర్మాణం దాదాపు పూర్తయిన విషయం తెలిసిందే. దీని నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వానికి 20 ఏళ్ల పట్టింది. ఇటీవల ఈ వంతెనపై తొలి రైలు ట్రయల్‌రన్‌ను విజయవంతంగా నిర్వహించారు. కశ్మీర్‌ను భారత్‌లోని మిగతా ప్రాంతాలలో అనుసంధానించేందుకు చేపట్టిన ఈ నిర్మాణాన్ని ఉధంపూర్, శ్రీనగర్, బారాముల్లా రైల్వే లింగ్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించారు. ఇప్పటివరకు చైనాలోని బెయిపాన్ నదిపై నిర్మించిన 275 మీటర్ల పొడవైన షుబాయ్ రైల్వే వంతెన పేరుతో ఉన్న ప్రపంచ రికార్డును ఇది అధిగమించింది. పారిస్‌లోని ప్రఖ్యాత ఈఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 30 మీటర్లు ఎక్కువగా ఉండటం విశేషం. నదీగర్భం నుంచి 359 మీటర్ల ఎత్తున ఉన్న ఈ రైల్వే వంతెన పొడవు 1,315 మీటర్లు.

## 'మహా'ఎన్నికల బరిలో 7995 మంది అభ్యర్థులు



**ముంబయి, నవంబరు 1:** మహారాష్ట్రలో నవంబరు 20వ తేదీ జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మొత్తం 7995 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. నామినేషన్లకు చివరి రోజయిన గతనెల 29న దాదాపు 4996 మంది నామినేషన్లు దాఖలుచేసారని ఎన్నికల సిఇఒ తెలిపారు. మొత్తం 288 స్థానాలకు ఒకేరోజు పోలింగ్ జరుగుతోంది. మహాయుతితోపాటు, మహావికాస్ అగాఢిలపై పలువురు నాయకులు తిరుగుబాటుచేసి స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేసారు. తిరుగుబాటు చేసిన అభ్యర్థుల్లో బోరివాలి నుంచి గోపాల్‌శెట్టి, ఉమరేడ్‌నుంచి రాజు పారవే, తూర్పు అంధేరినుంచి స్వీకృతిశర్మ, చించ్‌వాడ్‌నుంచి నానాకాటే తదితరులున్నారు. నామినేషన్ల ఉపసంహారణకు నవంబరు నాలుగోతేదీవరకూ గడువు ఉండటంతో రెబెల్స్‌ను బుజ్జగించేందుకు పార్టీలుప్రయత్నిస్తున్నాయి. ప్రధాన కూటములయిన బిజెపి షిండే శివసేన అజిత్ ఎన్సీపీల కలయికతో వచ్చిన మహాయుతి, కాంగ్రెస్ శివసేనథాకరే, శరద్ పవార్‌ఎన్సీపీల కలయికతో వచ్చిన మహావికాస్ అగాఢి కూటముల అభ్యర్థులు, ఇతర పార్టీలు స్వతంత్ర అభ్యర్థులు మొత్తం నామినేషన్లు దాఖలు చేసారు. వీరిలో అత్యధికంగా బిజెపి తరపున 148 మంది కాంగ్రెస్ తరపున 103 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేసారు. 2019 ఎన్నికల్లో బిజెపి 164 స్థానాలు, కాంగ్రెస్ 147 స్థానాల్లో పోటీచేసాయి. కానీ ఈసారి రాజకీయ సమీకరణాలు మారడంతో ప్రధానకూటముల్లో సీట్ల పంపకాలు ఆలశ్యం అయ్యాయి. ఇక మిగిలిన పార్టీలు శివసేన యుబిటి 89, శివసేన షిండే 80, ఎన్సీపీ ఎస్పీ 87, ఎన్సీపీ ఎపి 53 స్థానాల్లో పోటీచేస్తున్నట్లు ప్రకటించాయి. అయితే అభ్యర్థులకు రెబెల్స్ బెడద ఎక్కువగానే ఉంది. అటు మహాయుతి, ఇటు మహావికాస్ అగాఢిలో కూడా ఇదే సమస్య అభ్యర్థులను భయపెడుతోంది.

### హెజ్‌బొల్లా ఆయుధశక్తిపై ఇజ్రాయెల్ పైచేయి

## 70 శాతం డ్రోన్లు ధ్వంసం

**టెల్‌అవీవ్, నవంబరు 1:** లెబనాన్‌లోని హెజ్‌బొల్లా గ్రూప్‌నకు చెందిన 70శాతం డ్రోన్లను ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది. సెప్టెంబరు మధ్య నుంచి దాడులను తీవ్రతరం చేసి దాని 'యూనిట్ 127'నుభారీగా దెబ్బతీసినట్లు పేర్కొంది. ఆ డ్రోన్ యూనిట్ కమాండర్, 10 శాతం మంది ఆపరేటర్లను మట్టుబెట్టినట్లు తెలిపింది. ఉత్తర లిటానీ ప్రాంతంలో జరిగిన ఆపరేషన్‌లో 54పొజిషన్లను కూడా దెబ్బ తీశామని చెప్పింది. దాదాపు ఆ యూనిట్ ఆపరేషన్లు నిర్వహిస్తున్న 24 ప్రదేశాలు, 8 అసెంబ్లింగ్ సెంటర్లు, ఆరు అండర్ గ్రౌండ్ బేస్‌లు, 7 డ్రోన్ గోదాములను పేల్చేసినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. వాస్తవానికి హెజ్‌బొల్లా డ్రోన్లతో ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు కూడా ఇబ్బంది పడుతున్నాయి. రాకెట్లతో పోలిస్తే వీటిని కూల్చివేసిన సందర్భాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఫలితంగా ఇజ్రాయెల్ ఆస్తి, ప్రాణ నష్టాలకు డ్రోన్లే ప్రధాన కారణంగా నిలిచాయి. మొత్తం 1,300 ప్రయోగించగా వాటిల్లో 231ని మాత్రమే కూల్చేశాయి. 90 శాతం రాకెట్లను కూల్చేసిన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు కేవలం 80 శాతం మాత్రమే యుఎవిలను అడ్డుకున్నాయి. దారుణంగా దెబ్బతిన్న హెజ్‌బొల్లా రాకెట్ శక్తి.. హెజ్‌బొల్లా అంటేనే ఓ రాకెట్ శక్తి. ఇజ్రాయెల్‌తో యుద్ధంలో అది తీవ్రంగా దెబ్బతిన్నది. దీని వద్ద యుద్ధానికి ముందు దాదాపు 1.5 లక్షల ప్రొజెక్టయిల్స్ ఉండేవి. దాని అమ్ముల పొదిలోని దాదాపు 80 శాతం రాకెట్లు, క్షిపణులను ఇజ్రాయెల్ ధ్వంసం చేసింది. ఈ విషయాన్ని ఆ దేశ రక్షణ మంత్రి గాల్లంట్ పేర్కొన్నారు. రెండ్రోజుల క్రితం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం హెజ్‌బొల్లా మిగిలిన 20 శాతం శక్తితోనే పోరాడుతోందని చెప్పారు. మరోవైపు హెజ్‌బొల్లాకు అండగా నిలిచిన ఇరాన్‌లోని క్షిపణి ఇంధన మిక్సర్లను ఇజ్రాయెల్ ధ్వంసం చేసింది. దీంతో హెజ్‌బొల్లా కూడా తిరిగి క్షిపణులను వెంటనే తయారు చేసుకోలేని పరిస్థితి తలెత్తింది.

## దేవీరమ్మ జాతరలో తొక్కిసలాట

### 12 మందికి తీవ్రగాయాలు

**బెంగళూరు, నవంబరు 1:** కర్ణాటకలోని చిక్కమగుళూరులోని దేవీరమ్మ కొండపై జరిగే జాతరకు వెళ్లేందుకు భక్తులు పోటెత్తడంతో తొక్కిసలాట జరిగింది. వేలాది సంఖ్యలోభక్తులు ఒక్కసారిగా రావడంతో కొండలపై జారిపడి పలువురికి గాయాలయ్యాయి. మల్లెనహళ్లిలోని దేవీరమ్మ కొండపై ఉన్న గుడివద్ద గురువారం ఉదయం ఈ ఘటనజరిగింది. గత రెండురోజులుగా జిలాలో కురుస్తున్న భారీ వర్షాలు కూడా ఇందుకు కారణమని అధికారులు వెల్లడించారు. సందర్శకుల భద్రతకోసం జిల్లా యంత్రాంగం పోలీసులు ముందస్తు చర్యలుచేపట్టినప్పటికీ భారీ వర్షాల కారణంగా కొండలు తడిగా మారాయని వెల్లడించారు. ఆలయం నుంచి తిరిగి వస్తుండగా పడిపోవడంతో సుమారు 12 మంది భక్తులు గాయపడ్డారని ప్రస్తుతం వారి ఆరోగ్యపరిస్థితి నిలకడగానే ఉందని అధికారులు తెలిపారు. చిక్‌మగళూరు ప్రాంతంలోని చంద్రద్రోణ కొండపై ఈ దేవాలయం ఉంది. ఈ మందిరానికి ఒక ప్రత్యేకత ఉంటుంది. కేవలం దీపావళి సందర్భంగా మాత్రమే ఆలయాన్ని తెరుస్తారు.



## సరిహద్దుల్లో సైనికులతో ప్రధాని దీపావళి వేడుకలు

**న్యూఢిల్లీ, నవంబరు 1:** దేశ సైనిక బలగాలతో కలిసి ప్రధాని ఈసారి కూడా దీపావళి వేడుకలు జరుపుకున్నారు. గుజరాత్‌లోని కచ్‌తీరంలో ఉన్న రక్షణ సిబ్బందితో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఆర్మీ యూనిఫాం ధరించి సైనికులకు మిఠాయిలు పంపిణీచేసారు. 2014లో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించినప్పటినుంచి ప్రధానిమోడీ వివిధ ప్రాంతాల్లో సైనికులతోకలిసి వేడుకలు చేసుకోవడంసాంప్రదాయంగా కొనసాగించారు. 2014లో సియాచిన్ సరిహద్దుల్లో ఉన్న సైనికులతో కలిసి చేసుకోగా ఆ తర్వాత సంవత్సరం పంజాబ్ సరిహద్దుల్లోను, హిమాచల్‌ప్రదేశ్‌లోని సుమోడో సరిహద్దు వద్ద సైనికులతో కలిసి దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు. అలాగే జమ్ముకాశ్మీర్‌లోని గురేజ్ సెక్టార్, ఉత్తరాఖండ్‌లోని హర్సిల్, జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరి, రాజస్థాన్‌లోని లాంగేవాలా, కాశ్మీర్ సరిహద్దుల్లోనినౌషేరా, కార్గిల్, గత ఏడాది హిమాచల్‌లోని లెప్చా ప్రాంతాల్లో సైనికులతో కలిసి ఆయన దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు. 2014లో తన మొట్టమొదటి పర్యటనలో సియాచిన్‌వద్ద మాట్లాడుతూ 125కోట్లమంది భారత పౌరులు ఈరోజు దీపావళి స్వేచ్ఛగా జరుపుకుంటున్నారంటే అది మన సైనికులు అంకితభావంతో చేస్తున్న విధినిర్వహణ అని పేర్కొన్నారు. వారి కుటుంబీకుల ప్రతినిధిగా తాను ఈ స్థావరాలకు వచ్చానని ఆనాడు వ్యాఖ్యానించారు. అంతకుముందు దేశప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దేశప్రజలందరికీ ఈ దీపావళితో ఆరోగ్యం, సంతోషం, ప్రకాశవంతమైన జీవితాలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తన సందేశంలో వివరించారు. అంతకుముందు ప్రధాని మోడీ గుజరాత్‌లో సమైక్యతావిగ్రహం వద్ద జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. గుజరాత్‌లోని ఏక్తానగర్‌వద్ద ఈ కార్యక్రమాలు జరిగాయి. సర్దార్ వల్లబ్‌భాయ్ పటేల్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## భారత్‌చైనా సరిహద్దుల్లో పెట్రోలింగ్ షురూ

**న్యూఢిల్లీ, నవంబరు 1:** భారత్‌చైనా సరిహద్దుల్లో ఇరుపక్షాల దళాల ఉపసంహారణ తర్వాత ఇపుడు ఎవరికి వారు గస్తీని ప్రారంభించారు. భారత్ వైపు సరిహద్దుల్లో మన భద్రతా బలగాలు పెట్రోలింగ్‌న ఃప్రారంభించాయి. తూర్పు లడక్ ప్రాంతంలోని డెమ్‌చోక్ వద్ద గస్తీకేంద్రం ఏర్పాటుచేయడంతోపాటు సరిహద్దుపొడవునా పెట్రోలింగ్ డ్యూటీలు ప్రారంభం అయ్యాయి. దేశ్‌పాంగ్‌ప్రాంతంలో కూడా పెట్రోలింగ్‌ను ప్రారంభించనున్నట్లు కమాండింగ్ అధికారులు తెలిపారు. అలాగే వాస్తవాధీన రేఖ వెంబడి అనేక ప్రాంతాల్లో దీపావళి సందర్భంగా రెండువైపులా పరస్పరం అభినందించుకుని మిఠాయిలు పంపిణీచేసారు. సైనిక దళాల ఉపసంహారణతో ఇపుడు పెట్రోలింగ్‌కూడా ప్రారంభం కావడంతో 2020 ఏప్రిల్ ముందునాటికి ఉన్న వాతావరణం నెలకొంటుందని అంచనా. ఇక పెట్రోలింగ్ కూడళ్లు, ప్రాంతాలు, నిర్వహించుకోవాల్సిన సరిహద్దు వంటి వాటిపై క్షేత్రస్థాయి కమాండర్లు ఇప్పటికే ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. అయితే ఇరువైపులా క్షేత్రస్థాయి కమాండర్లు మాత్రం పరస్పరం చర్చలు జరుపుకుంటుంటారు. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ గతనెలలోనే దళాల ఉపసంహారణకు సంబంధించిన ఒప్పందం పూర్తి అయిందని 2020లో చెలరేగిన అంశాలకు సంబంధించి ఇప్పటికీ పరిష్కార మార్గాలు గుర్తించామని చెప్పారు.

2020 నాటి పరిస్థితులతో రెండుదేశాల మధ్య సంబంధాలకు కొంత బ్రేక్‌పడిన సంగతి కూడా తెలిసిందే. గాల్వాన్ లోయలో జరిగిన ఘర్షణలతో భారత్‌వైపునుంచి సుమారు 20 మందికిపైగా సైనికులు తీవ్రగా యాలతో చనిపోవడం జరిగింది. మారణాయు ధాలు వినియోగించకూడదన్న ఒప్పందానికి ప్రత్యామ్నాయంగా కర్రలు, వైర్లు చుట్టిన కర్రలతో చైనా సైనికులు దాడులకు దిగడంతో భారత సైనికులు అనుకోకుండా గాయాల పాల య్యారు. అయినా కూడా ధీరోదాత్తంగా పోరాడి చైనా సైనికులను వెనక్కి తరిమేసారు.

## మహారాష్ట్రలో శతాధిక వృద్ధ ఓటర్లు 47,392

### ఈనెల 20వ తేదీ పోలింగ్‌కు సర్వం సిద్ధం



**ముంబయి, నవంబరు 1:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు అర్హులైన 9.7 కోట్లమంది ఓటర్లలో 47,392 మంది శతాధిక వృద్ధులైన ఓటర్లు కూడా ఉన్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈనెల 20వ తేదీ మహారాష్ట్ర ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర ముఖ్య ఎన్నికల ధికారి వివరాలప్రకారం మొత్తం 22,22,704 మది ఓటర్లు 18నుంచి 19 ఏళ్లమధ్యలో ఉన్నారని, శతాధికవృద్ధుల పరంగా చూస్తే వందేళ్లు ఆపైబడి 109 ఏళ్లవరకూ ఉన్నవారు 47,392 మందివరకూ ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 9,70,25,119 మంది ఓటర్లు ఉంటే వారిలో 5,00,22,739 మందివరకూ పురుషులు,469,96,279 మంది మహిళలు ఉఏంటే 6,101 మందిథర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. మొత్తం 288 నియోజకవర్గాలకు ఈనెల 20వ తేదీ పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు ఈనెల 23వ తేదీనే పూర్తవుతుందని ముఖ్యఎన్నికలఅధికారి ప్రకటించారు.

### కెనడాలో భారీస్థాయిలో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు

## భాతరత సంతతి వ్యక్తి అరెస్టు



**ఒట్టావా, నవంబరు 1 :**కెనడాలో భారీగా డ్రగ్స్ గుట్టు రట్టయింది. వాంకోవర్ పరిధిలో అక్రమంగా నడుపుతున్న ల్యాబ్‌ను పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో జరిపిన దాడుల్లో మాదక ద్రవ్యాలతో పాటు పలు రకాల రసాయనాలు, ఆయుధాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. భారత సంతతికి చెందిన గగన్ ప్రీత్ సింగ్ రంధవాను అరెస్టు చేశారు. ఈ సోదాల్లో భాగంగా కెనడా పోలీసులు కేజీల కొద్ది ఫెంటానిల్, మెథాం ఫెటమైన్, కొకైక్, ఎండిఎంఎ వంటి డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వాటిలో ప్రాణాంతక రసాయనాలున్నాయని తెలిపారు. వాటితో పాటు తుపాకులు, పేలుడు పదార్థాలు, ఇంకా పలు ఆయుధాలు, 5 లక్షల డాలర్ల నగదును గుర్తించారు. అక్రమంగా ఆయుధాలను కలిగి ఉండటం, డ్రగ్స్‌కు సంబంధించి రంధవా పలు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడని తెలిపారు. ఈ కేసులో మరికొంత మందిని అరెస్టు చేయనున్నట్లు తెలుస్తోంది. అక్రమంగా డ్రగ్స్ ఉత్పత్తి, సరఫరా చేస్తోన్న గ్రూప్‌ను కొన్ని నెలలపాటు దర్యాప్తు అనంతరం చేయగలిగామని వెల్లడించారు. వీరికి అంతర్జాతీయంగా సంబంధాలు ఉన్నాయన్నారు.

## స్వతంత్రతను పక్కన బెట్టిన ఇసి

### ఘాటుగా లేఖ రాసిన కాంగ్రెస్ పార్టీ

**న్యూఢిల్లీ, నవంబరు 1:** కేంద్ర ఎన్నికల సం ఘం(సిఇసి)పై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విమర్శలు చేసింది. తన స్వతంత్రను పూర్తిగా పక్కన పెట్ట డమే లక్ష్యమైతే ఆ విషయంలో ఎన్నికల సం ఘం అద్భుతమైన పనితీరు చూపుతోందని మం డిపడింది. ఈ మేరకు లేఖ రాసింది. ఇటీవల జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందులు చేస్తూ ఫలి తాలు వెలువడ్డాయి. బిజెపి అనూహ్య విజ యాన్ని సొంతంచేసుకుందిఎన్నికల్లో అవక తవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ కాం గ్రెస్ ఫిర్యాదు చేయగా ఇసి తోసిపుచ్చింది. 'తమ కు అనుకూల ఫలితాలు రానప్పుడు కాంగ్రెస్ నిరాధార ఆరోపణలు చేస్తుంటుంది' అని విమ ర్శించింది.ఆ ఆరోపణలు బాధ్యతా రాహి త్యమై నవని తోసిపుచ్చింది. ఎన్నికల సంఘం తనకు తాను క్లీన్‌చిట్ ఇచ్చుకోవడం ఆశ్చర్యపర్చలేదని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది.

అయితే సమాధానం ఇచ్చిన తీరు, వాడిన భాష, పార్టీపై చేసిన ఆరో పణలు తాము తిరిగి లేఖ రాసేందుకు కారణ మయ్యాయని వ్యాఖ్యానించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మునిసిపల్ పాలన & పట్టణాభివృద్ధి (A1) విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం.APSHCL/2024/Vol-1/2024-25/DB-AEE/ తేదీ: 29.11.2024
పనిపేరు : నెల్లిమర్ల యొక్క జరాజుపేట లే అవుట్ కాలనీకు నీటి సౌకర్యం యొక్క ఏర్పాటు. అంచనా విలువ : రూ.2,50,000/-. స్వీకరణకు ఆఖరు తేది: 07.12.2024 మ.3.00గం. వరకు. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in వద్ద 30.10.2024న ఉ.6.00గం. నుండి ఆపై చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (PH), విజయనగరం.
DIPR.NO. 14428/CL/ADVT/1/1/2022-23 తేదీ: 01.11.2024

2-11P□g7exHMNWJQE.qxd:2-11P□g7exHMNWJQE.qxd 1/1/02 7:57 AM Page 1



# పేద ప్రజల సేవకే ఆర్టీసి :మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**చిత్తూరు, నవంబర్ 1 ప్రభాతవార్త:** పేద ప్రజలకు మరింత రవాణా సౌకర్యం మెరుగుపరచడానికి ఆర్టీసీ అగ్రభాగంలో నిలుస్తోందని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ అన్నారు. చిత్తూరులో రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి శుక్రవారం 10 నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్నడు లేనివిధంగా ఆర్టీసీలో నూతన బస్సు సర్వీసులను ప్రారంభిస్తున్నామన్నారు. పేద ప్రజలను దృష్టిలో వుంచుకుని అన్ని ఆర్టీసీ బస్సు డిపోలకు నూతన బస్సు సర్వీసులను ఇస్తున్నామన్నారు. అలాగే రానున్న రోజుల్ల దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యుత్‌తో నడిపే ఎలక్ట్రికల్ బస్సు సర్వీసులను నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే మా ఎన్నికల మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాల్లో భాగమైన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంను త్వరలో అమలు చేయనున్నామన్నారు. తమ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వమని, ఎపిఆర్‌టిసి కార్మికుల సంక్షేమంతో పాటు ఆర్టీసీలో ప్రయాణించే ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. తమ ప్రభుత్వానికి కార్మికులు, ప్రయాణీకులు రెండు కళ్ళు అని, రానున్న రోజుల్లో ఎపిఎస్ ఆర్టీసీని సంరక్షించుకొంటూ కార్మికులు, ప్రయాణీకులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల కోసం ఆర్టీసీ పని చేసేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. తమ కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడానికి చర్యలు తీసుకుంటుందన్నారు. గడచిన వంద రోజుల్లోనే ప్రజల నుండి మంచి ప్రభుత్వం అని పేరు తెచ్చుకున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాల్లో ఒకొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. అలాగే రాష్ట్రంలోని కోట్లాది తెల్లరేషన్‌కార్డుదారులకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇవ్వడానికి చర్యలు తీసుకున్నామన్నారు.



ఆకాశదీపం వెలిగిస్తున్న ఇఒ

# దుర్గమ్మ ఆలయంలో దీపావళి సంబరాలు

## - వైభవంగా ధనలక్ష్మి పూజ - ప్రారంభమైన కార్తీకమాస పూజలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 1, ప్రభాత'వార్త' :** విజయవాడ దుర్గమ్మవారి ఆలయంలో దీపావళి పర్వదినం సందర్భంగా గురువారం వైభవంగా పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధనలక్ష్మి పూజ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇఒ కెఎస్ రామారావు, ఆలయ అధికారులు, సిబ్బంది సాయం సంధ్యాకాలంలో వరసగా దీపాలను వెలిగించి ఆకాంతుల్లో టపాసులు కాల్చారు. ఈ సందర్భంగా సాయంత్రం 6 గంటలకు దుర్గమ్మ ఆలయాన్ని కవాట బంధనం చేశారు. శుక్రవారం ఉదయం దుర్గమ్మ ఆలయాన్ని తిరిగి తెరిచి పూజాదికాలు యాథావిధిగా నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ఆకాశదీపాన్ని వేదమంత్రోచ్ఛారణల నడుమ ఇఒ కెఎస్ రామారావు దంపతులు వెలిగించారు. దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని ఇఒ దంపతులు వెలిగించారు. నవంబర్ 2వ తేదీ నుండి డిసెంబర్ 1 వరకు ప్రతిరోజూ మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ప్రతిరోజు ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మీగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహానివేదనలు జరుగుతాయన్నారు. ఈనెల 3న శ్రీ అమ్మవారికి గాజుల అలంకరణ ఉత్సవం, ఈనెల 5న నాగుల చవితి సందర్భంగా శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ స్వామివార్లకు పంచామృతాభిషేకం, భక్తులచే ప్రతిరోజూ సాయంత్రం 6.30గంలకు ఆర్జితసేవగా దీపోత్సవం, ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. ఈనెల 4, 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. గురువారం సందర్భంగా శ్రీ దక్షిణామూర్తి స్వామివార్లకు పూజాదికాలను పండితులు నిర్వహించారు. దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 3న నిర్వహించబోయే గాజుల ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు ఇఒ కెఎస్ రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా దండలుగా రూపొందించిన గాజులను పరిశీలించారు.

## శివకేశవులకు ప్రీతిపాత్రం

# కార్తీకమాసం

**శ్రీకాళహస్తి, నవంబర్ 1 ప్రభాతవార్త** కార్తీకమాసం..తెలుగు సంవత్సరంలో ఎనిమిదవ నెల. పౌర్ణమిరోజున కృత్తికా నక్షత్రం అనగా చంద్రుడు కృత్తికా నక్షత్రంతో కలసిన రోజు కావున ఈనెల కార్తీకం. శివుడు, మరియు విష్ణువు లిద్దరి పూజకోసం చాలాపవిత్రమైనది. ఈ కార్తీకమాసం స్నానాలకు మరియు వివిధ వ్రతములకు శుభప్రదమైనది. నేటి నుంచి నవంబర్ చివరి వరకు కార్తీకమాసం ఉంటుంది. కార్తీకమాసం గురించి స్కంధ పురాణంలో కార్తీక మాసానికి సమానమైన మాసమేదీ లేదు. సత్యయుగంతో సమానమైన యుగమేదీ లేదు. వేదములతో సమానమైన శాస్త్రమేదీ లేదు. గంగానది వంటి పవిత్ర నదేదీ లేదు. ఈమాసంలో భక్తులు ధార్మికత అలవరచుకుని ఏకభుక్తం, లేక నిరాహారాది వ్రతాలు చేస్తారు. రాత్రులలో దేవాలయాలందు లేదా తులసి మొక్క వద్ద దీపాలు వెలిగిస్తారు. స్వయంగా దీపదానాలు చేయనివారు ఆరిన దీపాలను వెలిగించుట వలన, గాలి మొదలైన వాటి వలన దీపాలు ఆరిపోకుండా చేసి దీపారాధన ఫలితాన్ని పొందవచ్చును. కార్తీకమాసం శివకేశవులకి ప్రీతిపాత్రం ఈమసంలో దేశంలో నలుమూలలా ఉన్న ఆలయాల్లో రుద్రాభిషేకాలు, లక్షబిల్వార్చనలు, రుద్రపూజలు విశేషంగా జరుపుతారు. విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు అనుగ్రహించి వారి అభీష్టాలను నెరవేర్చుతాడని నమ్మకం. అందుకే స్వామికి 'అశుతోషుడు' అన్న పేరు వచ్చింది. 'అభిషేక ప్రియ శివః' శివునికి అలంకారాలతో రాజోపచారాలతో, నైవేద్యములతో పనిలేదు. మనస్సులో భక్తినుంచుకుని శివుడిని ధ్యానిస్తూ చేసే అభిషేకంతో శివుడు ప్రీతిపాత్రుడవుతాడు. శివాభిషేకం అన్ని దోషాలను పోగొట్టి సకల శుభాలను కలిగిస్తుంది. ఈమాసంలో శివార్చన చేసే వారికి గ్రహదోషాలు, ఈతిబాధలు ఉండవు. శివునిని బిల్వపత్రాలు(శ్రీవృక్ష పత్రములు)తో పూజించిన స్వర్గంలో లక్ష సంవత్సరాలు జీవించవచ్చును ప్రతీతి. ప్రదోషకాలంలో పరమేశ్వరుడు, ఏకకాలంలో రెండు రూపాలని ప్రదర్శిస్తూ ఎడమభాగాన పార్వతీ, కుడిభాగాన పరమేశ్వర రూపంగా అర్ధనారీశ్వరునిగా దర్శనమిచ్చే సమయమే ప్రదోషకాలంగా చెప్పబడుతుంది. తులసీ దళాలతో శ్రీమహావిష్ణువుని కార్తీకమాసంలో పూజిస్తే ముక్తిదాయకం. ఈమాసంలో విష్ణువు దామోదర నామంతో పిలవబడుతాడు. 'కార్తీక దామోదర ప్రీత్యర్థం' అని ఈ మాసాన వ్రత దీక్ష ఆచరించాలి. తులసి చెంత హరిపూజ పుణ్యప్రదం. సత్యనారాయణవ్రతం, విష్ణుసహస్రనామపారాయణం చేయడం శ్రేష్టం. శివానుగ్రహానికి, విష్ణువు అనుగ్రహానికి ఈమాసం ఎంతో మంచిది.

ఈమాసం మొదటి నుంచి సూర్యోదయానికి పూర్వమే నదీస్నానం అత్యంత ఫలప్రదం. కార్తీకనదీ స్నాన విషయంలో ఆరోగ్యసూత్రం కూడా ఇమిడి ఉంది. నదీజలాలు కొండలలోను, కోనలలోను, చెట్టుపుట్టలను తాకుతూ ప్రవహిస్తాయి.

# పోలవరం ఎత్తు తగ్గిస్తున్నా చంద్రబాబు అభ్యంతరం చెప్పరా?

## వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు తగ్గిస్తూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నా సీఎం చంద్రబాబునాయుడు అభ్యంతరం చెప్పరా అని అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలవరం ఎత్తు తగ్గించే ప్రయత్నం చేస్తుండటం సరైంది కాదన్నారు. పోలవరం ప్రాజెక్టుకు 45.72 మీటర్లు ఉంటే 195 టీఎంసీలు నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. పోలవరం ఎత్తును 41.15 మీటర్లకు పరిమితం చేయడం వల్ల 115 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉంచగలమని, దీని వల్ల ఆంధ్ర ప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గిస్తూ కేంద్రం క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నా రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. వాస్తవానికి విభజన చట్టంలో పోలవరం ప్రాజెక్టును కేంద్రమే పూర్తి చేస్తామని చెప్పినా, 2014లో చంద్రబాబుతోపాటు నాటి బిజెపి నేతలు తన స్వార్థ ప్రయోజనాల కోసం తామే నిర్మిస్తామని చంద్రబాబు చెప్పినా పట్టించుకోలేదన్నారు. పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు ఏటిఎంగా వాడుకున్నారని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పడం ఇందుకు నిదర్శనం అన్నారు. కేంద్రంలో బిజెపి భాగస్వామ్యంగా ఉన్న టిడిపి తక్షణమే పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్లతోనే నిర్మించేలా ప్రధానమంత్రి మోదీతో ప్రకటన చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. పోలవరం ఎత్తు తగ్గిస్తే కూటమి పార్టీలు, నేతలు రాష్ట్రానికి ద్రోహం చేసిన వారు అవుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా పోలవరం ఎత్తు తగ్గించకుండా కూటమి నేతలు చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. గత ఖరీఫ్ సీజన్‌లో సరైన సమయంలో వర్షాలు కురవక రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. పెట్టిన పెట్టుబడి కూడా రైతులకు అందని పరిస్థితుల్లో కరువు మండలాలను ప్రకటించిన విధానంలో ప్రభుత్వం తీసుకున్న ప్రామాణికం వల్ల జిల్లా రైతాంగం దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 17 మండలాలను మాత్రమే ప్రభుత్వంప్రకటించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేయడం సరైంది కాదన్నారు. కరువు మండలాలను ప్రకటించడం వల్ల ఇన్‌పుట్ సబ్సిడి ప్రయోజనాలు చేకూరడమే కాకుండా కేంద్ర బృందం పర్యటించి రైతులను ఆదుకునే అవకాశం ఉంటుందన్నారు. గత నాలుగు నెలల కాలంలో జిల్లాలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు రైతాంగం గురించి ఆలోచించిన పరిస్థితి కనపడటం లేదన్నారు. జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించే దిశగా జిల్లాలోని మంత్రులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు.

# మూడు గ్రామాలకు రూ.1కోటి 80 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

**పాలకొల్లు,1నవంబరు,ప్రభాతవార్త:** పాలకొల్లు మండలం కాపవరం,వాలమర్రు,అరట్లకట్ట గ్రామాల్లో రూ.కోటి 80లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం భూమి పూజలు, శిలాఫలకాలను మంత్రి నిమ్మల రామానాయుడు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వంలోనే సాధ్యం అని ప్రజలు నమ్మి భారీ మెజార్టీతో మంచి ప్రజాతీర్పు ఇచ్చారని మంత్రి అన్నారు. రూ.14 లక్షల కోట్లు లోటు ఉన్నను అభివృద్ధికి నిధులు కొరత లేదని,దశల వారిగా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి తీరుతామని అన్నారు.ప్రమాణ స్వీకారం అయిన వెంటనే మూడు వేల రూపాయలు పెన్సన్‌ను ఒకేసారి నాలుగు వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కలిపి మొత్తం ప్రతి గడపకు వెళ్ళి అందించామన్నారు. నిరుపేదల ఆకలిని తీర్చేందుకు రాష్ట్రంలో 200 దాకా అన్న క్యాంటీన్లు ప్రారంభించి కేవలం పదిహేను రూపాలయకే మూడు పూటలు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి విద్య ఒక్కటే రాజమార్గం అని 16 వేల 500 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించామని అన్నారు.దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలెండర్ల మహిళలకు ఈరోజు నుండి అందజేస్తున్నామని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని ల్యాండు టైటిల్ యాక్టు రద్దు, రైతులకు ఎగ్గొట్టిన ధాన్యం డబ్బులు మన ప్రభుత్వంలో రైతులకు చెల్లించామని తెలిపారు. గత ప్రభుత్వం అధినేత తండ్రి పదవి అడ్డుపెట్టుకుని 1 లక్ష కోట్లు రూపాయలు, ఒక్కసారి అవకాశం అని అయిదు ఏళ్ల పాలించిన కాలంలో 7 లక్షల కోట్లు మొత్తం 8 లక్షలు కోట్లు అక్రమ సంపాదన ప్రజలదని, ఆ సంపాదన రాష్ట్ర ప్రజలకు చేరాలని, రాష్ట్రంలో ఉన్న అప్పులు సగం తీరతాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో మన రాష్ట్రానికి పరిశ్రమలు నెలకొల్పడానికి అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొస్తు న్నాయని ఇది మంచి శుభపరిణామం అన్నారు. రానున్న ఐదేళ్లలో యువతీ యువకులకు 20లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.ఈ కార్యక్ర మంలో డిఇలు పి.శ్రీనివాసరావు, కలవకొలను దుర్గా రామస్వామి,సి.హెచ్.వెంకట నారాయణ, రామాయణం త్రిమూర్తులు, జి.వెంకటరత్నం,గ్రామ సర్పంచులు రుద్రరాజు శ్రీనివాసరాజు, కోలాటి రాధ,గంటా సత్యనారాయణ,యంపిటిసి సభ్యులు చింతపల్లి సాయిబాబు,యాంత్ర శైలజకుమారి,నాయకులు ఉన్న మట్ల కబర్ధి,కోడి విజయ భాస్కర్,బోనం చినబాబు,మామిడిశెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు,పాములు రజనీ కుమార్,అంగర వీరభద్ర కుమార్,అందే కోట వీరభద్రరావు, ఉద్దరాజు రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.



పాలకొల్లు మండలంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి డాక్టర్.నిమ్మల రామానాయుడు

# తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్ట పెంచేలా పనిచేస్తాం

## - టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం

**కుప్పం, నవంబర్ 1 ప్రభాతవార్త :** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ప్రతిష్టను పెంచేలా తాము పనిచేస్తామని తితిదే బోర్డు సభ్యులుగా నియమితులైన వైద్యం శాంతారాం పేర్కొన్నారు. శుక్రవారం కుప్పం తెదేపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎపిఎస్‌ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంతో కలసి ఆయన మాట్లాడారు. నాయీ బ్రాహ్మణులకు ఈస్థాయి గుర్తింపు ఇచ్చిన సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, డి.సిఎం పవన్ కళ్యాణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గతంలో వైఎస్సార్సీ పాలనలో మాజీ సిఎం జగన్ ఉత్తుత్తి జిఒ ఇచ్చి తమను మోసం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 1200 ఆలయ కమిటీల్లో నాయీ బ్రాహ్మణులకు స్థానం కల్పిస్తామని చెప్పి అన్యాయం చేశారన్నారు. వైఎస్సార్సీ పాలనలో లడ్డూ ప్రసాదాలు వ్యవహారం అందరికీ తెలిసిందేనన్నారు. తిరుమల పవిత్రతను దెబ్బతీశారన్నారు. మరలా టిటిడి ప్రతిష్ట పెరిగేలా తమ బోర్డు కృషి చేస్తుందన్నారు. తాను నాయీ బ్రాహ్మణసాధికార సమితి కన్వీనర్‌గా తెదేపా తరపున రాష్ట్ర వ్యాప్తంగా 600కార్యక్రమాలు చేపట్టి తమ కులస్తులను ఏకం చేసి ఎన్నికల్లో వన్‌సైడ్‌గా పనిచేశామన్నారు. తన చివరి రక్తపు బొట్టు దాకా తెదేపా కోసం పనిచేస్తానన్నారు. టిటిడి తరపున కుప్పంలో పెండింగ్‌లో ఉన్న వేద పాఠశాల, ఇతర సహాయ సహకారాలు అందేలా చూస్తామన్నారు. తనకు పదవి వచ్చేలా సహకరించిన ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఎపిఎస్‌ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, సిఎం చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, నేతలు ప్రతాప్, మణియాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎపిఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ ప్రపంచంలోనే అధిక ప్రాధాన్యత గల టిటిడిలో శాంతారాంకు చోటు కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. టిటిడి బోర్డుసభ్యుడి నియామకం జరిగిందన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, ఎపిఎస్‌ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

# చెన్నైలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం

**చెన్నై, నవంబర్ 1 ప్రభాతవార్త :** చెన్నై, మైలాపూర్‌లోని అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవనంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ డా.నూకసాని బాలాజీ, తమిళనాడు మాజీ పోలీసు డైరెక్టర్ జనరల్ ఆర్.శేఖర్ హాజరయ్యారు. డా.నూకసాని బాలాజీ మాట్లాడూతూ భారతదేశం గర్వించతగ్గ వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని తెలిపారు. మనం ఒకపూట తినకుండా ఉంటే ఉండలేమని, అటువంటిది 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అశువులు బాసిన పొట్టి శ్రీరాములు ప్రతి ప్రాణికోటి స్మరించదగిన వ్యక్తి అని తెలిపారు. అమరజీవి ప్రాణ త్యాగాన్ని భావితరాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. దేశంలో భాషా సంయుక్త రాష్ట్రాలు ఏర్పాడటానికి కారకులు ఆయనేనని, ఆయన నిరాహార దీక్ష చేస్తున్నప్పుడు పరామర్శించేందు ఏ ఒక్క ముఖ్య నాయకులు రాలేదని, టంగుటూరి ప్రకాశం పంతులు మొక్కుబడిగా మాత్రమే వచ్చారని తెలిపారు. ఆయన మరణం బహు దుర్భరమని తెలిపారు. అల్లూరి సీతారామరాజు దళితుల కోసం పోరాడి చరిత్రలో నిలిచిపోయారని, ఆంధ్రప్రదేశ్ అవతరణ కోసం అశువులు బాసిన పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం సూర్యచంద్రులన్నంత వరకు చరిత్రలో నిలిచి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు యూనివర్శిటీ పేరు మార్చే ప్రతిపాదన రావడం చాలా బాధాకరమని తెలిపారు. అమరజీవి స్మారక భవన నిధుల సమకూర్పుకు, పర్యాటక ప్రదేశంగా మార్చేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు ప్రముఖులు అనిల్ కుమార్ రెడ్డి, గుడిమెట్ల చెన్నైయ్య, వి.కృష్ణారావు, ముత్తినేని కృష్ణ, ఎం.వి.నారాయణ గుప్తా, ఎరుకలయ్య, జె.ఎం.నాయుడు తదితరులు పాల్గొన్నారు.



చెన్నైలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న నూకసాని బాలజీ, తెలుగు ప్రముఖులు

# బాణాసంచా పేలుడులో మృతిచెందిన వ్యక్తి కుటుంబాన్ని మంత్రి పార్ధసారధి పరామర్శ

**ఏలూరు,1నవంబరు,ప్రభాతవార్త.** ఏలూరు బాణాసంచా పేలుడులో మృతిడి కుటుంబాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్ధసారధి పరామర్శించారు. శుక్రవారం స్థానిక తూర్పు వీధి మారుతీ నగర్‌కు చెందిన దుర్గేసి సుధాకర్ కుటుంబ సభ్యులను మంత్రి కొలుసు పార్ధసారధి,ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధకృష్ణయ్య(చంటి), జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఘంట పద్మశ్రీ నగర్ మేయర్ నూర్జహాన్,స్థానిక నాయకులు ఎస్.యం.ఆర్ పెద్దబాబు, బొద్దని శ్రీనివాస్‌లతో కలిసి పరామర్శించి బాధిత కుటుంబానికి అన్ని విధాలా ఉంటామని భరోసా కల్పించారు. బాణాసంచా బస్తాల్లో తీసుకెళ్ళుతుండగా ప్రమాదవసాత్తు పేలి సుధాకర్ చనిపోయిన విషయం తెలిసిందే. దీపావళి పండుగ రోజున ఏలూరు తూర్పు వీధి గౌరమ్మ గుడి ప్రాంతంలో బాణాసంచా పేలుడులో మృతి చెందిన దుర్గేసి సుధాకర్ ప్రాణాలు కోల్పోయారు వారి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించి మట్టి ఖర్చులు నిమిత్తం 15వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేసారు. అలాగే ప్రభుత్వం నుండి రావలసిన ఎక్స్‌గ్రేషియా త్వరగా వారికి అందేలా చేయాలని అధికారులను ఆదేశించారు. దుర్గేసి సుధాకర్ కుటుంబ సభ్యులకు ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉగ్యోగం ఇప్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. అనంతరం ఈ సంఘటనలో గాయపడి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన రాష్ట్ర మంత్రి పార్ధసారధి వారి యొక్క ఆరోగ్య పరిస్థితులు గురించి క్షతగాత్రులను అడగి తెలుసుకున్నారు. హాస్పటల్ సూపరింటెండెంట్‌ను వారికి అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వారికి మెరుగైన వైద్యం ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని హాస్పటల్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఈ దుర్ఘటన జరగటం హృదయ విచారకరమని, చాలా బాధాకరమని అన్నారు. బాణాసంచా పేలుడులో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తున్నానన్నారు. మృతి చెందిన వారి కుటుంబానికి మున్సిపల్ కార్పోరేషన్ తరపున రెండు లక్షల రూపాయలు, పార్టీ తరపున ఒక లక్ష రూపాయలు అందజేస్తామన్నారు. క్షతగాత్రులకు 20వేల రూపాయలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా పోలీస్‌శాఖ మరియు అగ్రిమాపక శాఖవారు ప్రజలకు అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి కొలుసు పార్ధసారధి సూచించారు.వీరి వెంట ఏలూరు ఆర్డీఓ.అచ్యుత అంబారిష్, తహాశీల్దార్ జి.వి.శేషగిరి తదితరులున్నారు.

# విజయవాడ - విశాఖ నడుమ 16 జనసాధారణ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లు

**విజయవాడ,నవంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** పండుగల తరుణం కావడంతో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా విజయవాడ- విశాఖ నడుమ 16 జనసాధారణ్(అన్ రిజర్వుడ్) రైళ్ళు శుక్రవారం నుంచి అందుబాటులోకి వచ్చాయి.ఆ మేరకు విజయవాడ రైల్వే డివిజన్ రైల్వేస్ అధికారులు ఒక ప్రకటన విడుదల చేసారు.ఈ సమాచారాన్ని అనుసరించి విశాఖ- విజయవాడ జన్ సాధారణ్ ఎక్స్‌ప్రెస్(08567) రైలు ఇవ్వాళ, ఈ నెల 3, 4, 6,8,11,13 తేదిల్లో విశాఖలో ఉదయం 10గంటలకు బయలుదేరుతుంది.సాయంత్రం నాలుగు గంటలకు విజయవాడ చేరుకుంటుంది.విజయవాడ- శిశాఖ ప్రత్యేక రైలు(08565) విజయవాడలో సాయంత్రం 6.30గంటలకు బయలుదేరి రాత్రి 12.36 గంటలకు విశాఖ చేరుకుంటుంది. ప్రత్యేక రైళ్ళు విశాఖ- విజయవాడ నడుమ దువ్వాడ, అనకాపల్లి,యలమంచిలి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తాడేపల్లి గూడెం, ఏలూరు,గన్నవరం స్టేషన్ల మీదుగా రాకపోకలు కొనసాగిస్తాయి.

# మహిళ విషయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ

## - ముగ్గురి దారుణ హత్య

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 1, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా కాజులూరు మండలం శాలపాక ఘర్షణ ముగ్గురు ప్రాణాలు తీసింది. పాత కక్ష్యలు నేపథ్యంలో కత్తులతో దాడి చేసుకున్న ఇరువురు వర్గాల్లో ముగ్గురు మృతి చెందారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేపట్టారు. దీపావళి నేపథ్యంలో మద్యం సేవించి ఇరువర్గాలు ఘర్షణ పడినట్లు తెలుస్తుంది. దాడిలో మృతి చెందిన వారు బత్తుల రమేష్, బత్తుల రాజు, బత్తుల చిన్నిగా పోలీసులు కేసు గుర్తించారు. గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధి శలపాక గ్రామంలో గురువారం రాత్రి 9 గంటల సమయంలో ఒకే సామాజిక వర్గానికి చెందిన ఒక మహిళ విషయమై రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కాకినాడ సర్కిల్ సిబ్బందితో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైన బందోబస్తును ఆయన ఏర్పాట్లు చేశారు. కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రఘువీర్ విష్ణు, కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చైతన్య కృష్ణ, కాకినాడ రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది సంఘటన స్థలం వద్దకు చేరుకుని కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# కేదార గౌరీ వ్రతానికి కదలి వచ్చిన భక్తులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 1 ప్రభాతవార్త** :శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే పవిత్రమైన కేదార గౌరీ వ్రతానికి శుక్రవారం మహిళా భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు.అంతేకాక వ్రతం శుక్రవారం రావటంతో మహిళా భక్తులకు వరంగా మారింది, ఆలయాధికారులు ముందుజాగ్రత్తగా రాయల వారి మండపంలో ఏర్పాట్లు చేసారు.పట్టణంలోని భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. మొదటి పూజలు ఉదయం 7గంటలకే ప్రారంభించారు. ఆలయాధికారి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ దంపతులు హాజరయ్యారు. సమయ పాలనతో వ్రతాన్ని భక్తి శ్రద్దలతో మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించారు. ఈ సామూహిక కార్యక్రమాలకు సుమారు 6వేల మంది మహిళలు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వచ్చారు. వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా ఇఒ చంద్రశేఖర్ ఆజాద్ సూచనలతో అధికారులు చక్కటి ప్రణాళికను రూపకల్పన చేసి ఆచరింపజేసారు. అమ్మవారి అలంకరణ అదరిపోయే విధంగా తీర్చి దిద్దారు. ఆలయ పారోపిాతులు,వేదపండితులు వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.దేవస్థానం ఏర్పాట్లను మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.గురువారం సాయంత్రం నుంచే ఆలయంలో మహిళలు నోములు నోచుకోవటం కనబడింది.అయితే అధికారులు 'మహిళల మనోభావాలను గుర్తించి అమ్మవారి వద్ద ప్రసాదాలు సమర్పించటానికి' అనుమతించి మన్ననలను పొందారు.అంతేకాక శుక్రవారం మహిళలు తట్టలు పట్టుకొని రాగా వారిని ఇఒ చంద్రశేఖర్ ఆజాద్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. ప్రతి ఏడాది వేలాది మంది మహిళలతో నిర్వహించే కేదార గౌరీ వ్రతాన్ని ఆలయంలో సుమారు 20 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నారు. గతంలో పట్టణానికి చెందిన మహిళలు, చట్టుపక్కల వారు నోమునోచుకోవటానికి ఆలయానికి వచ్చే వారు.





## పంచరాత్రి ఉత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్



11లో

ముఖ్య అతిథిలుగా మాజీ ఎంపీ పప్పల, విశాఖ డైరీ చైర్మన్ ఆడారి

## రాష్ట్ర ముఖ్యమంత్రికి విశాఖలో ఘనస్వాగతం






విశాఖపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి విశాఖ పట్నం ఎయిర్ పోర్టులో రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో రెండు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం ఉదయం వాయు మార్గం ద్వారా విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈక్రమంలో స్ధానిక ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గణబాబు, జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హారేంధిర ప్రసాద్, పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ జీవీఎంసీ కమిషనర్ సి సంపత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డీసీపీ డి మేరీ ప్రశాంతి ,ఆర్డీవో పి శ్రీలేఖ ముఖ్యమంత్రికి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా 11.35గంటలకు ఎయిర్‌పోర్టు నుంచి ముఖ్యమంత్రి శ్రీకాకుళం పయనయ్యారు.

### డాటా సేవలరంగ పెట్టుబడులకు
## విశాఖలో అనుకూల వాతావరణం

గ్లోబల్ టెక్ హాబ్‌గా మారబోతున్న ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టండి
-సేల్స్ ఫోర్స్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లలతో మంత్రి నారా లోకేష్ భేటీ


11లో

## దీపం-2 పథకాన్ని ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు


8లో

## జెట్ స్పీడ్‌లో ఆంధ్రా అభివృద్ధి

### తరలిపోయిన పెట్టుబడులు తిరిగి వస్తున్నాయి : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త

అయిదేళ్ల వైసీపీ పాలనలో కుదేలైన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబునాయుడు అయిదు నెలల్లో జెట్ స్పీడ్‌లో అభివృద్ధి దిశగా తీసుకువెళ్తున్నారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. శుక్రవారం ఎం వి పి కాలనీలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ రైల్వే జోన్ కు వచ్చే నెలలో శంకుస్థాపన జరగనుందని, గత ప్రభుత్వ హాయంలో రైల్వే జోన్‌కార్యాలయానికి కనీసం స్థలాన్ని సైతం కేటాయంచలేదని విమర్శించారు. ఎప్పుడూ లేని విధంగా రాష్ట్రంలో రూ.75వేల కోట్లతో రైల్వే పనులు జరుగుతున్నాయని అమరావతి పనుల కోసం మొదటిదశలో రూ.28,250 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. పోలవరాన్ని రెండేళ్లలో పూర్తి చేసేలా చంద్రబాబు ప్రణాళిక రూపొందించారని చెప్పారు. జగన్ వల్ల రాష్టం నుంచి తరలిపోయిన లులు గ్రూప్ ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ వంటి అనేక పెట్టుబడులు తిరిగి వస్తున్నాయన్నారు.

**భోగపురం ఎయిర్‌పోర్టుకు సమాంతర రోడ్లు ఫ్లయ్ ఓవర్లు**

జూన్ నుంచి 2026 అందుబాటులోకి రానున్న భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల ఎయిర్ పోర్టుకు రోడ్లు ఎలివేటెడ్ కారిడార్లు ఫ్లయి ఓవర్ బ్రిడ్జిలు సమాంతరంగా నిర్మించాల్సి ఉందిని గంటా తెలిపారు. ఈ విషయాన్ని శనివారం నగరానికి రానున్న సీఎం చంద్రబాబు నాయుడు, మునిస్పల్ మంత్రి పి నారాయణ దృష్టికి తీసుకువెళతానని చెప్పారు. మెట్రో నిర్మాణ ప్రతిపాదనలు కూడా ఆసమయానికి ఒక కొలిక్కి తేవాల్సిన అవసరం ఉందన్నారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషితో విశాఖలో 10వేల మంది ఉపాధి కలిగించేలా టీసీఎస్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తుందని చెప్పారు. రూ.70వేల కోట్ల తో 73లక్షల మెట్రిక్ టన్నుల సామర్ధ్యంతో నక్కపల్లి సమీపంలోని రాజయ్యపేట లో అర్సెలాల్ మిట్టల్, నిప్పన్ స్టీల్స్ (జపాన్) సంయుక్త మిగతా 11లో

### సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నివాసంలో ఘనంగా దీపావళి వేడుకలు


11లో

## ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దీపం-2పధకం

### ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్


10లో

### విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు క్యాప్టివ్ మైన్స్ కేటాయించి
## ప్రైవేటీకరణ ఆపాలి

### ద్రవిడ యూనివర్సిటీ మాజీ వీసీ కేవిస్ చలం డిమాండ్


11లో

## మహిళ సంక్షేమానికి పెద్ద పీట

### ఉచిత సిలిండర్లకు ఏటా రూ.2,684కోట్లు : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు


11లో

## శివాలయాల్లో కార్తీక మాసంకు ఏర్పాట్లు

### దేవదాయ శాఖ ఉప కమిషనర్ సుజాత



విశాఖపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త

శనివారం నుంచి కార్తీక మాసం ప్రారభం సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లోని శివాలయాల్లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవదాయ ధర్మదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్ సుజాత చెప్పారు. శుక్రవారం కామె మాట్లాడుతూ ఉమ్మడి శ్రీకాళం విశాఖపట్నం విజయ నగరం జిల్లాల్లో దాదాపుగా 210శివాల యాలు ఉన్నాయని వాటిలో 6ఏ, బి, సీ కేటగిరీలు ఉన్నట్లు చెప్పారు. శీకాకుళం జిల్లాలో 159శివాలయం ఉండగా వాటిలో ప్రధానంగా రావివలస ఎండల మల్లికార్జున స్వామి ఆలయం పాలకొండలోని శ్రీరామ లింగేశ్వరస్వామిలయం, శ్రీముఖలింగేశ్వర స్వామి ఆలయం శ్రీకాకుళంలోని శ్రీఉమారుద్రకోటేశ్వర స్వామి మిగతా 11లో

## మరో ఇద్దరు పోలీస్ అధికారులపై చర్యలు

ఒకరు సస్పెండ్..
మరోకరిపై చర్యలు
-విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు
- సీపీ హెచ్చరిక


10లో

## శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పర్యటన వివరాలు

విశాఖపట్నం, నవంబర్ 1 ప్రభాతవార్త

శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఈనెల 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు జరగనున్న పర్యటన వివరాలిలా ఉన్నాయి. ఈనెల 2వ తేదీ 12.25కు తిరపతి నుండి విమానంలో బయల్దేరి 2.10కి విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు.3.15 నుంచి 3.45 వరకు రిజర్వ్‌లో ఉంటారు. 3.45 నుంచి 5.45 వరకు స్థానిక రాజకీయ నాయకులు ఇతర అధికారులతో వుడా పార్క్ సమీపంలో గల హోటల్లో సమావేశం నిర్వహిస్తారు.రాత్రికి విశాఖలో రెస్ట్ తీసుకుంటారు.. మరుసటిరోజు ఉదయం 6 గంటలకు సింహాచలం దేవస్థానంను దర్శిస్తారు.7గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి 9గంటలకు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటకు చేరకుంటారు. 10.30 గంటలకు కోడిరామ్మూర్తి స్టేడియంను పరిశీలిస్తారు.11 గంటలకు శ్రీకాకుళం కోడిరామ్మూర్తి స్టేడియంలో విలేకరుల సమావేశంలో పాల్గొంటారు. 11.30 గంటలకు స్థానిక రాజకీయ నాయకులుతో రాజకీయ నాయకులతో సమావేశంలో పాల్గొంటారు.12 గంటలకు శ్రీకాకుళం డిఎస్‌ఎ స్టాఫ్, కోచ్‌లు, స్థానిక స్పోర్ట్స్ అసోసియేషన్‌ల పిఇటిలతో సమావేశంలో పాల్గొంటారు. అనంతరం అక్కడ నుంచి1.30 గంటలకు విశాఖపట్నంకు చేరకుంటారు. అనంతరం 4 గంటలకు గీతం యూనివర్శిటి విశాఖపట్నంలో జరుగుతున్న వైజాగ్ ప్రీమియర్ లీగ్ సీజన్-03 ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రికి విశాఖలో బసచేస్తారు. మరుసటిరోజు ఉదయం 8 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి9 గంటలకు విజయనగరం విజ్జి స్టేడియంను సందర్శిస్తారు 9.45కు విజయనగరం రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను పరిశీలిస్తారు.



## హోమ్ మంత్రి 'అనిత'కు ఘన స్వాగతం

(నక్కపల్లి, ప్రభాతవార్త)

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు పాయకరావుపేట మండలం పాయకరావుపేట పట్టణంలోని ప్రముఖ వ్యాపార వేత్త ఇందుకూరి రవిరాజు, సుధారాజులు కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ ఆమెను సత్కరించారు.

## తెల్లవారింది ..పింఛన్‌దారుల ఇళ్లకు అధికారులు

నక్కపల్లి, ప్రభాతవార్త



శుక్రవారం తెల్లవారింది అంతే ఒక్కసారిగా అధికారులు పింఛన్దారుల ఇళ్లకు వెళ్లి తలుపులు తట్టారు. ముందు రోజు దీపావళి రెండో రోజు పింఛన్లు పంపిణీ ఈ విధంగా తలుపులు కట్టగానే పింఛన్దారుల కళ్ళలో ఆనందం కనిపించింది. మండలంలోని ఎండిఓ దెందుకూరు సీతారామ రాజు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు సంయుక్తంగా ఉదయం 10 గంటల లోపల ప్రతి ఒక్కరికి పింఛన్లు అందేటట్లు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ఆయా సర్పంచ్లుతోపాటు ప్రగడ వీరబాబు, రెవెన్యూ కార్యదర్శి పిఓపిఆర్డి మజ్జి శ్రీనివాసరావు, కార్యదర్శి పీవీపీ రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## ప్రజల జీవితాల్లో ఈ దీపావళి సరికొత్త వెలుగులు నింపాలి : హోం మంత్రి వంగలపూడి అనిత

(నక్కపల్లి, ప్రభాతవార్త)



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర హోం, విపత్తుల నిర్వాహణ శాఖ మంత్రి వంగలపుడి అనిత దీపావళి పండగను భక్తిశ్రద్ధలతో శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకున్నారు. టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరిసంపదల రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని కోరుకుంటున్నానన్నారు. నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం మంత్రి స్వగృహానికి విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశారు. మంత్రివర్యుల నివాసం వద్ద కోలాహలంగా దీపావళి వేడుకలు జరిగాయి. ముందుగా ఈ పర్వదినాన ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దీపాలు వెలిగించారు. కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాల్చి దీపావళి పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

## నాదెండ్ల మనోహర్‌ను కలిసిన బోడపాటి



నక్కపల్లి, ప్రభాతవార్త

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ బోడపాటి శివదత్తు కలిశారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా విశాఖపట్నం వచ్చిన ఆయనను కలిసి సత్కరించారు.

## గొడ్డిచెర్ల తనిఖీ చేసిన జిల్లా వైద్య శాఖ అధికారి సంతృప్తి

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని గొడిచెర్ల పీహెచ్సీని జిల్లా వైద్య శాఖ అధికారి బాలాజీ ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబ్ వార్డులను పరిశీలించి వైద్యాధికారి సుకన్యకు పలు సూచనలు చేశారు. ఓపిక వచ్చిన ప్రజలతో మాట్లాడారు. ఆసుపత్రి పరిసరాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## రెవెన్యూ సదస్సులో వినతులు స్వీకరణ



నక్కపల్లి, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మక గ్రామాల్లో రీ సర్వే చేసిన సందర్భంగా పలు వినతులను స్వీకరిస్తున్నారు తహశీల్దార్ ఆర్.నరసింహ మూర్తి, ఆధ్వర్యంలో ఉప తాసిల్దార్ అన్నాజీ రావు, సర్వేరు సత్తిబాబులు కలిసి మండలంలోని బోధిగల్లం గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. రీ సర్వేకు సంబంధించిన భూములు వివరాలను వివరించారు. అభ్యంతరాలు ఉంటే తెలియజేయమని సూచించారు. వీఆర్వో గ్రామాల్లో ఉన్న వివరాలను అందుబాటులో ఉంచామని అభ్యంతరాలు ఉంటే తెలియజేయమని గ్రామస్తులకు చెప్పగా వారి భూములకు సంబంధించిన పలు అభ్యంతరాలను రాతపూర్వకంగా తెలియజేశారు.

## ఉపమాక వెంకన్న స్వామిని దర్శించికున్న హోం మంత్రి అనిత

నక్కపల్లి, ప్రభాతవార్త



ఉపమాక వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు ఆలయ మర్యాదలతో స్వాగతం దేవస్థానం అధికారులు,అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఉపమాక గ్రామా నికి వచ్చిన ఆమెకు మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మాజీ జడ్పిటిసిలు కొప్పిశెట్టి కొండబాబు, కురందాసు నూక రాజు, సర్పంచ్ ప్రగడ వీరబాబులతోపాటు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి,అంతరాలయంలో ప్రత్యేక పూజలు అనిత కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించగా గోత్రనామాలతో ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదా చార్యులు గోపాలచార్యులు నిర్వహించారు. వేద పండితులు మంత్రికి ఆశీర్వచనం చేసి,స్వామివారి తీర్థ, ప్రసాదాలు అందజేశారు.

## ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దంపతులను ఘనంగా సన్మానించిన బ్రహ్మ కుమారీస్

నర్సీపట్నం, నవంబర్ 01,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు,ఆయన సతీమణి పద్మావతిని, నర్సీపట్నం బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రహ్మ కుమారీస్ మౌంట్ అబు నుండి వచ్చిన రాజయోగి రాంపులోక్ హజ్రా, స్పీకర్ దంపతులను ఆశీర్వదించారు. అయ్యన్నపాత్రుడు బ్రహ్మ కుమారీస్ సంస్థ, అలాగే మౌంట్ అబు తమ అనుభవాలను పరివారంతో పంచుకున్నారు. శాంతి కావాలంటే పరమాత్మ స్మృతి ద్వారా బ్రహ్మ కుమారీస్ సంస్థలో చేరి మనస్సు ప్రశాంతం చేసుకోవచ్చని తెలిపారు. తాను మౌంట్ అబులో మూడు రోజులు గడిపానని, అక్కడి ఆధ్యాత్మిక శక్తి కూడిన ప్రశాంత వాతావరణం తనను ఆకట్టుకున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ఆధ్యాత్మిక కేంద్రాన్ని ఒకసారి అయినా సందర్శించాలని సూచించారు. కార్తీక మాస ప్రారంభ దినం సందర్భంగా బ్రహ్మ కుమారీస్ వారు తమను ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉందని అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. బ్రహ్మకుమారీస్ ఇంచార్జ్ వేణు, నర్సీపట్నం సెంటర్ బ్రహ్మ కుమారీస్ లక్ష్మి, లలిత, సోమేశ్వరి, శారదానగర్ సెంటర్ నుంచి బ్రహ్మ కుమారీస్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల నిలుపు కార్యక్రమం

అనకాపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త



గవరపాలెం శతకంపట్టు వద్ద శ్రీ గౌరీపరమేశ్వరుల ఉత్సవ విగ్రహాల నిలుపు కార్యక్రమం కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావునాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముందుగా అమ్మవారి గుడిలో పూజారితో పరిచబ్బు పెట్టించి అనంతరం రమేష్ ఆర్ట్ వారు రంగులతో రూపొందించిన గౌరమ్మ విగ్రహాలకు పురోహితులు సుబ్రమణ్య శర్మ, స్థానిక మనోహర ఆర్కెస్ట్ నుండి పురవీధుల గుండా శీన్యార్, డీజే, బాండు మేళంలతో ఊరేగించి తెల్లవారుజామున అమ్మవారి గుడిలో నిలిపారు. కార్యదర్శి కొణతాల శ్రీనివాస రావు, కోశాధికారి కొణతాల నూక మహాలక్ష్మి నాయుడు, ఆలయ ప్రతినిధులు కొణతాల మురళీ కృష్ణ, పి.వి.రమణ, కొణతాల ప్రసాద్, దాడి కృష్ణ, కొణతాల చంద్రశేఖర్, మద్దాల శంకర్రావు, పెంటకోట వెంకట సత్యనారాయణ, కోరుబిల్లి సత్యనారాయణ, పెంటకోట జగదీ, కాండ్రేగుల విశ్వేశ్వరరావు, కొణతాల కృష్ణంరాజు, పాలిమెర రవి, గండేపల్లి మురళి, పొలమ రవెట్టి సూర్య, పిల్లా సత్యనారాయణ, పెంటకోట ఈశ్వర్రావు, దాడి కిరణ్, పెంటకోట లక్ష్మి నారాయణ, మళ్ల రాజు, గౌరీపరమేశ్వరి కమిటీ సభ్యులు, శ్రీ కనక దుర్గ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, ఫేషన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కేరింతల మధ్య నరకాసురుని వధ

అనకాపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త



పట్టణంలోని గవరపాలెం పీలా వారి గౌరీ పరమేశ్వరుల ఆలయం వద్ద దీపావళి అమావాస్య పండగ సందర్భం గా గురువారం రాత్రి ప్రజల కేరింతల మధ్య నరకాసురుని వధ కోలాహలంగా జరిగింది. సుమారు 15 అడు గుల మేరకు తయారు చేసిన నరకాసురుని ప్రతిమకు ఆలయ గౌరవ అధ్యక్షులు కొణతాల రఘునాథ్ నిప్పంటించారు. పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. సుమారు గంటకు పైగా ఈ కార్యక్రమం అలరించింది. ప్రతి యేట మాదిరిగానే నరకాసురుడి వధ కార్యక్రమాన్ని గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ నిర్వహించింది. శాశ్వత చైర్మన్ భీమరశెట్టి వరహా నూకరాజు, అధ్యక్షులు బీమరశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి బుద్ద బల్లమ్మ నాయుడు, కోశాధికారి బీమరశెట్టి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు. మారిశెట్టి జగన్నాథరావు, జాయింట్ సెక్రెటరీ దాడి రామకృష్ణ, బుద్ధ శ్రీనివాసరావు,బీమరశెట్టి మహాలక్ష్మి నాయుడు కొణతాల కృష్ణ, బుద్ధ శివ, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### హిందూ ధర్మ పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో

## అన్నవరం సత్యనారాయణ స్వామి భక్తులకు దీక్షా మాలలు వితరణ

చింతూరు సెప్టెంబరు 1 ప్రభాతవార్త



అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి మాల ధరించే భక్తులకు సుమారు 30 మంది భక్తులకు రెండు జతల వస్త్రాలు, సత్యనారాయణ స్వామి వారి దీక్ష మాలలు, ఫోటోలు, దీక్షా పుస్తకములను శుక్రవారం అందజేశారు. అడ్డతీగల పవనగిరి ట్రస్టుకి చెందిన తణుకు వెంకటరామయ్య ద్వారా చింతూరు గణపతి ఆలయంలో హిందూ ధర్మ పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. హిందూ ధర్మం పరిరక్షణ సేవా సమితి అధ్యక్షులు నాగేశ్వరరావు, బి పోతురాజు, భాస్కర్ స్వామి, బాలాజీ స్వామి, నారెట్ల సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## దీపం 2 పథకాన్ని ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, నవంబర్ 01,ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా దీపం పథకానికి కోటి 55 లక్షల మంది అర్హులకు అందునన్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో దీపం 2 పథకాన్ని ప్రారంభించిన ఆయన, లబ్దిదారులతో మాట్లాడుతూ, ఈ పథకం అమలుకు వచ్చే ఐదేళ్లలో ఒక్కొక్క లబ్దిదారుడికి రూ.11,630 ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. 1999 లోనే మహిళలకు గ్యాస్ పంపిణీ ప్రారంభించి దీపం పథకానికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు నాయుడి కృషిని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల హామీ మేరకు దీపం 2 పథకాన్ని దీపావళి సందర్భంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పథకం కింద ప్రతి ఏడాది మూడు సిలిండర్లను పంపిణీ చేస్తామని, ఇది రాబోయే ఐదేళ్ల పాటు కొనసాగుతుందని ఆయన వివరించారు. దీని కోసం తెల్ల రేషన్ కార్డుతో పాటు బ్యాంక్ లింక్ కలిగిన ఖాతా, వినియోగంలో ఉన్న గ్యాస్ సిలిండర్ ఉండాలని సూచించారు. వాలంటీర్ల సాయం లేకుండానే పింఛన్ల పంపిణీ 98శాతం పూర్తయిందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే నర్సీపట్నం నియోజకవర్గానికి రూ. 41 కోట్లు అభివృద్ధి నిధులుగా కేటాయించినట్లు చెప్పారు. స్థానిక టీడీపీ నాయకులు మండల స్థాయి అధికారులతో కలిసి పనులు చురుకుగా చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే తమను సంప్రదించవచ్చని సూచించారు. ఆర్డీవో వివి రమణ, తాసిల్దార్ రామారావు, జడ్పిటిసి రమణమ్మ, జనసేనా నియోజవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర, టిడిపి నాయకులు నాని బాబు, శ్రీరంగస్వామి, అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీ అని చెప్పి చిన్న చూపు మంచిది కాదు : పిక్కి స్వామి

నక్కపల్లి ,ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీకి విద్యుత్ బల్బులు వేయక చీకట్లో గడుపుతున్నారని వారి పట్ల ఎందుకు చిన్న చూపని జనసేన పార్టీ అధ్యక్షులు పిక్కి స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. రాజయ్యపేట గ్రామం లో 23 వ తేదీన కరెంటు స్తంభాలకు బల్బులు లైన్మెన్ వెయ్యడం చేశారని.అయితే కక్షపూర్తిగా నాయకులు చెప్పిన మాట విని రాజయ్యపేట గ్రామంలో ఎస్సీ కాలనీతో పాటు మెయిన్ సెంటర్ నుంచి స్మశాన వాటికకు వెళ్లే దారికి బలుపులు వేయకుండా పలుమార్లు లైన్మెన్ కి చెప్పినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించి వారికి బల్బులు వేయలేదని దీనిపై ఫిర్యాదు చేస్తానని స్వామి విలేకరులతో అన్నారు. వాళ్లకి చెప్పి వేస్తాను వీళ్ళకి చెప్పి వేయిస్తాను అని చెప్పి గత రెండు నెలల నుంచి బల్బులు వేయకపోవడం దారుణం అన్నారు.



ప్రభుత్వాన్ని కోరుతున్నది ఒకటే ఎస్సీ కాలనీకి అంబేద్కర్ ఆశయాలను బ్రతికించే విధంగా ప్రభుత్వ అధికారులు పనిచేయాలని కోరారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలను నిర్వీర్యం చేస్తూ పంచాయతీకి నిధులకు జమ చేస్తున్న సక్రమంగా పని చేయని అధికారులాగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామంలో ఉన్నటు వంటి అందర్నీ ఒకే విధంగా చూడాలని జనసేన పార్టీ రాజయ్యపేట ప్రెసిడెంట్ పిక్కి స్వామి చేశారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ: ఉద్యోగ మృతి

నక్కపల్లి, ప్రభాతవార్త

నక్కపల్లి జాతీయ రహదారిపై గురువారం రాత్రి గుడికి తెలియని వాహనం ఢీ కొట్టిన ప్రమాదంలో హెటిరో ఉద్యోగి మృతి చెందిన సంఘటన సుమారు రాత్రి 09.40గం.ల సమయంలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన గంగాధర్(48), తన ఏపి 5సిఎ 7032 నెంబర్ గల స్కూటిపై స్థానిక రెల్లి వీధిలో నివాసం ఉంటూ అక్కడ బయలు దేరి నక్కపల్లి జంక్షన్ వైపు వస్తు సమయంలో నక్కపల్లి హైస్కూల్ వద్దకు వచ్చే సరికి గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టింది.! గాయపడిన గంగాధర్ను విశాఖపట్నంలో ఉన్న ఒక ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు కానిస్టేబుల్ శ్రీను తెలిపారు. బంధువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ కే.కుమార్ స్వామి తెలిపారు.

## పీఎం జన్ మన్ గృహాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ చిట్టి పడాల్



గూడెంకొత్తవీధి నవంబర్ 1 ప్రభాతవార్త

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నటువంటి పీఎం జన్‌మన్ గృహాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసు కోవాలని గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ చిట్టి పడాల్ అన్నారు. గూడెంకొత్తవీధి మండలం దామనాపల్లి పంచా యితీ జోడి మామిడి గ్రామంలో పీఎం జన్ మన్ గృహ లబ్ధిదారులతో గ్రౌండింగ్ మేళా నిర్వహించారు. గృహ నిర్మాణాల పునాది కొలతలును చూపించి నిర్మాణ సూచనలిచ్చారు. లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను దుర్వినియోగం చేసుకోకుండా గృహ నిర్మాణాలకు వెచ్చించి గృహాలను నిర్మించు కోవాలన్నారు. నిర్మాణాలను ఎప్పటికప్పుడు పరిశీలించి అప్డేట్ చేసి త్వరత్వరగా బిల్లులు మంజూరు అయ్యేలా కృషి చేయడం జరుగుతుందని దీన్ని లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పీఎం జన్ మన్ గృహ లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో దీపావళి- విద్యుత్ కాంతులతో కళకళలాడిన రెసిడెన్షియల్ పాఠశాల

నక్కపల్లి,ప్రభాతవార్త



దీపావళి పర్వదినాన్ని ప్రజలు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించుకున్నారు. పోలీసులు ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయడంతో ప్రజలు నిబంధనలకు లోబడి పండగను జరుపుకున్నారు. ఇదిలా ఉండగా మండలం లోని ఏపీ రెసిడెన్షియల్, పాఠశాల కస్తూరిబా గాంధీ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులు దీపావళి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. దీపారాధనతో కళాశాలలు కళకళలాడే విద్యార్థులు సంతోషంగా పండుగను జరుపుకున్నారు.

## ఇబ్బందులు పడుతున్నాం..రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టండి

### ముఖ్యమంత్రికి వినతి పత్రం పంపించిన రహదారి బాధిత ప్రాంత వాసులు

గూడెంకొత్తవీధి నవంబర్ 1 ప్రభాతవార్త



మండలంలో ఆర్వి నగర్ నుంచి పాలగడ్డ వరకు ఉన్న అంతర్రాష్ట్ర ప్రధాన రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, దీని పునర్నార్మాణానికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రికి రహదారి బాధిత ప్రాంత ప్రజలు ప్రజాప్రతినిధులు,టిడిపి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శిథిలమైన రహదారిలో ఉన్న గ్రామాలలో పర్యటించి గ్రామస్తుల నుంచి వినతిపత్రంపై సంతకాలు సేకరించారు. వీటిని ముఖ్యమంత్రి, రోడ్లు భవనాల శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, రంపచోడవరం ఎమ్మెల్యే,పాడేరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కరక వెంకటరమణ మాట్లాడుతూ ఆర్వి నగర్ నుంచి పాలగడ్డ వరకు ఉన్న 73 కిలోమీటర్ల రహదారి మొత్తం పెద్ద పెద్ద గోతులు ఏర్పడడంతో ఈ ప్రాంతంలో ప్రయాణం ప్రమాదకరం గా మారిందని తెలిపారు. ఈ గోతుల్లో వర్షపు నీరు ఉండటంతో గోతులను అంచనా వేయలేక నిత్యం ద్విచక్ర వాహనదారులు బోల్తా పడుతున్నారని, ప్వాహనచోదకులు భయం గుప్పెట్లో రాకపోకలు కొనసాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సమయాల్లో గర్భిణీలు, బాలింతలు మైదాన ప్రాంతానికి వైద్య సేవలు పొందడానికి వెళ్లలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆర్ వి నగర్ నుంచి పాలగెడ్డ వరకు ఉన్న ఈ ప్రధాన రహదారి విస్తరణకు రూ.84 కోట్లు మంజూరు చేసి టెండర్లు కూడా నిర్వహించడం జరిగిందనీ,అటవీశాఖ అభ్యంతరాలతో అనుమతులు రాకపోవడంతో నిలిచిపోయిందని,ఆ నిధులు దారి మళ్లిపోయాయని చెప్పారు. తరువాత అల్లూరి జిల్లా కలెక్టర్గా పని చేసిన సుమిత్ కుమార్ చొరవతో సప్పర్ల రెయిన్ గేట్ నుంచి లంకపాకల వరకు సీలేరు బీటీ రోడ్డు నిర్మించారని పేర్కొన్నారు. దశలవారీగా ఈ రహదారిని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించినప్పటికీ ఆచరణ సాధ్యం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 8న సంభవించిన తుఫానుకు ఆర్వి నగర్ నుంచి పాలగడ్డ వరకు ఉన్న రహదారి అస్తవ్యస్తంగా మారిందని, చాలాచోట్ల కల్వర్టులు వంతెనలు కొట్టుకుపోయవని, ఏ క్షణంలో వర్షం పడిన రహదారిపై రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉందని ముఖ్యమంత్రి ఈ రహదారిపై స్పందించి రహదారి బాగుకు నిధులు విడుదల చేయాలని కరక వెంకటరమణ కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్డగండి సర్పంచ్ సంధ్యారాణి, సీలేరు సర్పంచ్ పాంగి దుర్గో, మాజీ ఉపసర్పంచ్ కారె శ్రీనివాస్, నక్క జ్ఞానేశ్వర్రావు, టిడిపి సీనియర్ నాయకులు గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆనందంగా ఉన్నారు : హోం మంత్రి వంగలపూడి అనిత

నక్కపల్లి, ప్రభాతవార్త



సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలు గౌరవిస్తూ ఉచితంగా పంపిణీ చేసే గ్యాస్ కనెక్షన్లు సకాలంలో అందజేయడం పట్ల రాష్ట్ర మహిళలు ఆనందంగా ఉన్నారని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ అన్నారు. పాయకరావు పేట పట్టణంలో పంచాయితీ రాజ్ ప్రభుత్వ గృహం వద్ద ఏడాది మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీని శుక్రవారం హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రారంభించారు. సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముందుగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం-మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం ప్రధాని మోదీ, సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు గత ఐదు సంవత్సరాలగా గ్యాస్ పొయ్య వెలిగించాలి అంటే మహిళలు భయపడేవారు గతం లో గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి-ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని అన్నారు. అప్పటిలో మహిళల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు దీపం పథకం ప్రవేశ పెట్టారు అన్నారు. ఇప్పుడు మరల దీపం-2 పథకం ప్రవేశపేట్టి,మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజనాలో ప్రస్తుతం డబ్బులు జీరో త్వరలో పాయకరావుపేటలో అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గం లో మేము వేసిన రోడ్లు తప్ప-ఒక్క రోడ్డు వేయలేదు త్వరలో పాయక రావుపేటలో డబుల్ రోడ్డు వేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. పాయకరావుపేటకు ఒక గుర్తింపు తీసుకువస్తాం వైసిపి పాలనలో గ్రామ సర్పంచ్ లకు చేతులకు సంకెళ్ళు ఏసరే తప్ప వారి అధికారాలు వారు చేసుకోవడానికి అవకాశం లేకుండా చేశారని ఎద్దేవా చేశారు. ఎన్డీయే ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తోపాటు సర్పంచ్ గార ఉషారాణి ప్రసాద్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, పెద్దిరెడ్డి చిట్టిబాబు ,లాలం కాసి నాయుడు, జానకి శ్రీను, తోట నగేష్, గెడ్డం బుజ్జి ,గొర్ల రాజబాబు, రమా కుమారి ,అమల కంటి అబద్ధం, మద్దూరి నారాయణరావు తో పాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన హోం మంత్రి వంగలపూడి అనిత

అధికారుల్లో ఇంకా పాత వాసన బాగా ఉంది అధికారులు నిర్లిప్తత వీడండి నేను ఎక్కడ ఉన్నా-ఏ అధికారి ఎలా పని చేస్తున్నారో డేటా ఉంటుంది నేను ఎప్పుడు అధికారులను సస్పెండ్ చేసే విధంగా చర్యలు తీసుకోలేదు అలాంటి పరిస్థితిని తీసుకు రాకండి అధికారులు తప్పు చెస్తే ఉపేక్షించేంది లేదు ఎవ్వరైనా అధి కారులు అవినీతి చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మా కాలనీ సమస్యలు పరిష్కరించండి-పరిశీలనకు హోం మంత్రి ఆదేశాలు

నక్కపల్లి, ప్రభాతవార్త



నక్కపల్లి గ్రామంలో ఉన్న రాజీవ్ నగర్ కాలనీ సమస్యలను హోం మంత్రి అనిత దృష్టికి ఆ కాలనీ వాసులు శుక్రవారం తీసుకువచ్చారు. సుమారు 20 సంవత్సరాలు కావస్తున్న ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నదని, ఇప్పుడైనా తమరు ప్రత్యేక దృష్టి పెట్టి మా కాలనీ అభివృద్ధి సహకరించాలని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కోసూరి శ్రీనివాసరావు, దేవరపు నూకరాజు తోపాటు పలువురు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. గతంలో వేసి నటువంటి రోడ్లు, బోర్లు గత కూటమి ప్రభుత్వంలోనే వేసినవి మళ్లీ ప్రభుత్వ ఏర్పడిన తర్వాత మొదటిసారిగా హోంమంత్రి అనిత రాజీవ్ నగర్ కాలనీ వాసులు అందరూ కలిసి రోడ్లు డ్రైన్లు వేయమని కోరారు. వెంటనే స్పందించి ఆమె ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు కు సమస్య పరిష్కారానికి నివేదిక తయారు చేసి అందజేయాలని ఆదేశించారు. హోం మంత్రిని కలిసినవారిలో కాలనీవాసులు, నాయకులు తిరునగిరి సత్య, కోనేటి సురేంద్ర, కర్రీ నాథు, నడిగట్ల అప్పన్న, యర్రం సెట్టీ శ్రీనివాసు, ప్రగడ బెన్నారావు, దవరసింగి ధర్మయ్య, అచ్చన్న, కానూరి రాజేష్ పాల్గొన్నారు.

## ఏబి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

అనకాపల్లి, నవంబర్ 01, ప్రభాతవార్త



మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో నిత్యం సమాజంలో నలుగురు మంచి కోరుకునే ఏ బి చారిటబుల్ ట్రస్ట్ శుక్రవారం ఎలమంచిలి పట్టణం లోని పాత సినిమా హాలు ప్రదేశంలో విశాఖ డైరీ చైర్మన్ ఆనంద్ కార్యాలయం పక్కన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఏబి చారిటబుల్ ట్రస్ట్, మరిడి మహాలక్ష్మి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ ఎంవిపి, అనిల్ నీరుకొండ హాస్పిటల్ సంగివలస, వందే భారత్ బ్లడ్ సెంటర్ గాజువాక సహకారంతో ఉచిత వైద్య శిబిరం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఫౌండర్ ఏబి చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ ఎంఎస్ శాంతి స్వరూప్, మున్సిపల్ చైర్ పర్సన్ విశాఖ డైరీ బోర్డు డైరెక్టర్ పిల్లా రమాకుమారి, ఏ ఎస్పి పార్టీ భీమ్ ఆర్మీ రాష్ట్ర ప్రెసిడెంట్ వి ఇంద్ర శేఖర్, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏబి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ ఎంఎస్ శాంతి స్వరూప్ మాట్లాడుతూ వైద్యం అందరికీ అందించడమే మా సంకల్పమని, రక్తదానంతో మరొక ప్రాణాన్ని కాపాడవచ్చని ఇటువంటి కార్యక్రమాలు పట్టణాల నుండి పల్లెలకు అవసరమని దీనికి అన్ని విధాలుగా సహకరించిన మరిడి మహాలక్ష్మి ఉత్సవ కమిటీ వారికి వైద్య బృందానికి మాకు వెన్నంటే ఉండే స్వచ్ఛంద సంస్థలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో అనేకమంది యువకులు రక్తదానం చేశారు. చుట్టు పక్క గ్రామాల నుండి అత్యధిక సంఖ్యలో ప్రజల పాల్గొని ఉచిత మెగా మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకున్నారు. వైద్య వృత్తుల విశిష్టమైన పలువురు వైద్యాధికారులు ఈ మెగా వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వైద్య బృందం మరిడీ మహాలక్ష్మి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్ప జయప్రదం చేసిన వాలందరికి మరిడి మహాలక్ష్మి ఉస్తవ కమిటీ అధ్యక్షులు తొట్టా నాగ శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

## సబ్ జైలు సందర్శించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వెంకట శేషమ్మ

అనకాపల్లి, నవంబర్ 01, ప్రభాతవార్త



ఎలమంచిలి సబ్ జైలును శుక్రవారం జిల్లా సీనియర్ సివిల్ జర్జ్ (సీనియర్ డివిజన్ కమ్ జిల్లాన్యాయ సేవాదికారిసంస్థ కార్యదర్శి విశాఖ) ఎలమంచి సబ్ జైలును సందర్శించి రిమాండ్‌లో ఉన్న 9 మంది ముద్దాయిలు వివరాలును జైలర్ ప్రసాద్ ను అడిగి తెలుసుకునారు. ముద్దాయిలని వారి నేరాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న మౌలిక వసతులను పరిశీలించారు. 18 నుండి 22 సంవత్సరాలు మధ్య గల యువకుల వయసు నిర్ధారణ ఆధార్ కార్డు రాకుండా వారి విద్య సర్టిఫికెట్లు, డేట్ అఫ్ బర్త్ ఆధారంగా వయసు నిర్ధారణ చేసుకోవాలని జైలు అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆర్థికంగా స్తోమత ముద్దాయిలు షూరిటీ లేక ల్యాండ్ లోనే ఉండిపోతే 40,000 లోపు షూరిటీ అయితే జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ వారిని సంప్రదించి వినతిపత్రం ఇస్తే వారికి తగు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ శ్యాం ప్రసాద్, ప్యానల్ అడ్వకేట్స్ కే దుర్గాప్రసాద్, పివి రమణ, బి హరి శంకర్, జైలరు ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రగడ

అనకాపల్లి, నవంబర్ 01, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డు (ఎర్రవరం) ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి నెల ఒకటో తారీకు తెల్లవారుజామునే గడప వద్దకు వచ్చి పెన్షన్ అందజేస్తున్నట్లు తెలిపారు, అర్హులైన పెన్షన్ అందని ప్రతి ఒక్కరికి పెన్షన్ త్వరలోనే అందజేస్తామని, సోమవారం నుండి దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేస్తున్నారని, ఇది ప్రజల ప్రభుత్వాన్ని, సూపర్ సిక్స్ పథకాలను తప్పకుండా అందజేస్తామని, ప్రజలకు మరింత చేరువుగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, కొట్టారు సాంబ,క్లస్టర్ ఇంచార్జి ఆడారి ఆదిమూర్తి, పట్టణ కార్యదర్శి ఆడారి రమణబాబు, యూనిటీ ఇంచార్జ్ కరణం రవికుమార్, ముప్పిన కృపారావు, నానేపల్లి సుబ్బయ్య నాయుడు, సురకాసుల రమణ, దేవా నాగేంద్ర, గులివెందల తిరుమలరావు,కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

## ప్రజలకు సమన్యాయం చేయటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

వి.ఆర్.పురం,నవంబర్ 1,ప్రభాతవార్త



అన్ని వర్గాల ప్రజలకు రాజకీయ పార్టీలకు అతీతంగా, సమన్యాయం చేయటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, వి.ఆర్.పురం జడ్.పి.టి.సి సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాళ్ళ.రంగారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం జడ్.పి.టి.సి సభ్యులు రంగారెడ్డి, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యాదర్శి బొర్రా.నరేష్ కుమార్‌లు వడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో, జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వి.ఆర్. పురంలో కాపారపు చిన్న రమణయ్య అనే కిడ్నీ బాధితుడికి రూ.10.వేల పెన్షన్ ను అందించారు. ఈ సంధర్భంగా బాధితుడు రమణయ్య మాట్లాడారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవిల సహకారంతోనే,తనకు పెన్షన్ పెరిగిందని అన్నారు. తన పెన్షన్ పెంపుకు కారణమైన వారందరికి కృతజ్ఞతలు తెలిపాడు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల.రామారావు, బొర్రా. నరసింహారావు పాల్గొన్నారు.

## సచివాలయ కార్యదర్శికి సత్కారం

అనకాపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త



మూలపేట గ్రామంలో సచివాలయం కార్యదర్శి వి. అప్పలరాజును కూటమి నాయకులు సత్కరించారు. బీజేపీ మండల అధ్యక్షుడు యల్లపు రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ సమస్యలను గుర్తించి కూటమి నాయకుల సహకారంతో గ్రామ అభివృద్ధికి పాటు పడాలని కోరారు. తెలుగు దేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆడారి జనార్ధనరావు, పాలు కేంద్రం అధ్యక్షుడు శరగడం నాగేశ్వరరావు, శరగడం భాస్కరరావు, భీశెట్టి సూరిబాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మహిళా సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే సుందరపు

రాంబిల్లి (అనకాపల్లి), నవంబర్ 1, ప్రభాతవార్త



మహిళల సమస్యలపై చిత్తశుద్ధితో పని చేస్తున్నది కూటమి ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. మండలంలో రాంబిల్లి తుఫాన్ సెంటర్ వద్ద ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకా రం-మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. ప్రధాని మోదీ, సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌కు ఈ సందర్భంగా నియోజకవర్గం తరపున ధన్యవాదాలు తెలుపు తున్నామని అన్నారు. గత ఐదు సంవత్సరాలగా గ్యాస్ పొయ్య వెలిగించాలి అంటే మహిళలు భయపడే వారని, గతంలో గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి-ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని అన్నారు. అప్పటిలో మహిళల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు దీపం పథకం ప్రవేశపెట్టారని, ఇప్పుడు మరల దీపం-2 పథకం ప్రవేశపెట్టి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారని అన్నారు. అచ్యుతాపురం సెజ్‌లో ఈఎస్ఐ హాస్పిటల్ భూమి పూజ కార్యక్రమం కూడా చేయడం జరిగిందని అన్నారు. ఇప్పుడు ఎలమంచిలి నియోజకవర్గంలో రోడ్ల డ్రైనేజీలు సిసి రోడ్లు అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. వైసిపి పాలనలో గ్రామ సర్పంచ్‌లకు చేతులకు సంకేళ్ళు వేసారని, ఎన్డీయే ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్షన్లు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో "బోడపాటి"

నక్కపల్లి, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురం గ్రామంలో ప్రారంభించిన సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ల ఉచిత పంపిణీ "దీపం-2" పథకం కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు పాల్గొన్నారు. శివదత్తు ఈ సందర్భంగా కేంద్ర విమానయ శాఖ మాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యవసాయశాఖ మంత్రిలను కలిశారు. నాదెండ్ల మనోహర్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవకాశం ఋగ్గినందుకు సంతోషంగా ఉందని పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి స్థానిక విలేకరులకు తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన మారేడుమిల్లి మండలం మారేడిమిల్లి

రంపచోడవరం నవంబర్ 1 ప్రభాతావార్త



మండలంలో ఉన్న 76 క్లస్టర్లలో సిబ్బంది ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణి మారేడుమిల్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ పంపిణి కార్యక్రమం మండలంలో విజయవంతం అయ్యింది. మండలంలో ఉన్న ఎనిమిది గ్రామ పంచాయతీ పరిధిలో 76 క్లస్టర్లు ఉండగా సచివాలయం సిబ్బంది ఉదయం నుంచే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణి చేసారు. సందర్భంగా ఎంపీడీఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ మండలంలో పారదర్శకంగా పింఛన్ పంపిణి చేపడుతున్నామని అన్నారు. మండలంలో 1984 పింఛన్ లబ్ధిదారులు ఉండగా ప్రభుత్వం నవంబర్ నెలకు గాను రూ.82,20500 నగదు జమా చేసిందన్నారు. జమా చేసిన సదరు నగదును సిబ్బంది ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందజేశామన్నారు.

## భీమవరం చెక్ పోస్ట్ వద్ద డ్రగ్స్ పై డాగ్ స్క్వాడ్ తనిఖీలు

గొలుగొండ నవంబర్ 1, ప్రభాతవార్త



మత్తు పదార్థాల అక్రమ రవాణాలో స్మగ్లర్లు వివిధ రకాల పక్కదారులను అవలంబిస్తున్నా రని నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ అన్నారు. మండలంలో కృష్ణాదేవిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో భీమవరం చెక్ పోస్ట్ వద్ద నార్కోటిక్ డ్రగ్స్ పై డాగ్ స్క్వేడ్‌తో వాహనాలను తనిఖీ చేశారు. మత్తు పదార్థాల రవాణాపై పూర్తిస్థాయిలో నిఘా ఉంచామని రవాణాకు అక్రమదారులను ఎన్ని వివిధ రూపాల్లో మత్తు పదార్థాలను తరలిస్తున్నారని అన్నారు. వీటిని పూర్తిస్థాయిలో అరికట్టేందుకే ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని చెక్ పోస్టుల ఏర్పాటు చేసి వాహనాలను అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. మన్యం నుండి మైదానానికి వస్తున్న వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను నమోదు చేసుకుని తనిఖీలు నిర్వహించారు. ఆమె వెంట కృష్ణదేవిపేట ఎస్ఐ తారకేశ్వరరావు, డాగ్ స్క్వాడ్ బృందం, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ అందిస్తున్న ఎంపీడీవో

రంపచోడవరం నవంబర్ 1, ప్రభాతవార్త



మండలంలో సున్నంపాడు గ్రామ పంచాయతీని ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఆరాతీశారు. పక్షవాతంతో మంచానికే పరిమితమైన కురసం పొట్టిదొర ఇంటికి వెళ్లి పింఛన్ నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎ. దేవిశ్రీ సభరి, ఇంజనీరింగ్ సహాయకుడు మరం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## "సాధనాల"ను సత్కరించిన పలువురు ప్రముఖులు

నక్కపల్లి, ప్రభాతవార్త



మహర్షి వాల్మీకి సేవా సంస్థ వాల్మీకి జయంతి సందర్భంగా నిర్వహించిన పుస్తకావిష్కరణ, కవి సమ్మేళన కార్యక్రమంలో సాధనాల వెంకటస్వామినాయుడుని పలువురు ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనానికి ప్రముఖ కవి, సినీ గేయ రచయిత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణ నంది బహుమతి గ్రహీత, తెలుగు విశ్వవిద్యాలయ బంగారు పతక విజేత సాధనాల వేంకట స్వామి నాయుడుని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ, వెంకటేశ్వర విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి ఆచార్య కొలకలూరి ఇనాక్, భూగర్భ గనుల శాఖ మాజీ డైరెక్టర్ విడి రాజగోపాల్, సాధనాలను ఘనంగా సత్కరించారు.

## 10 కేజీల గంజాయితో ఇద్దరు వ్యక్తుల అరెస్టు

గొలుగొండ నవంబర్ 1, ప్రభాతవార్త



గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు కృష్ణాదేవిపేట ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు. ద్విచక్ర వాహనంపై అక్రమంగా రవాణా గంజాయి రవాణా జరుగుతుందని అందిన సమాచారం మేరకు సిబ్బందితో తనిఖీలు నిర్వహించి ఏ ఎల్ పురం చెరుకు కాటా దగ్గర అదుపులోకి తీసుకున్నామన్నారు. పట్టుబడిన వారిలో కొండపల్లి లక్ష్మణరావు, కొండపల్లి చంద్రశేఖర్ జి మాడుగుల మండలం సంగులోయ గ్రామం చెందిన వారుగా గుర్తించామన్నారు. వీరితో పాటు రెండు ద్విచక్ర వాహనాలు, 10 కేజీల గంజాయి, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరు పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్ ఐ తెలిపారు.

## ఐకెపి కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన డిఆర్ డిఏ పిడి డా.శశిదేవి

గొలుగొండ నవంబర్ 1, ప్రభాతవార్త



గొలుగొండ ఐకెపి కార్యాలయాన్ని డిఆర్ డిఏ పిడి డా.శశిదేవి ఆకస్మికంగా సందర్శించారు. ఒకటవ తారీఖు పెన్షన్ పంపిణీలో సిబ్బంది పనితీరుపై ఆర తీశారు. అలాగే క్షేత్రస్థాయిలో పంపిణీ విధానాన్ని పరీక్షించ పరిశీలించేందుకు వచ్చారని సిబ్బంది తెలిపారు. అయితే పిడి వచ్చిన కొత్తసేపటికే ఆన్లైన్ విధానంలో సాంకేతిక లోపం తలెత్తి పింఛన్లు పంపిణీ నిలిచిపోవడంతో వెంటనే వేరే మండలానికి వెళ్లారన్నారు. మండలంలో 20 గ్రామ సచివాలయాలు పరిధిలో 156 క్లస్టర్ 8560 పెన్షన్లు పంపిణీ జరుగుతుందని ఇందుకుగాను మూడు కోట్ల 52 లక్షల 11, 500 నగదు పింఛన్లు దారులకు చెల్లించేందుకు మంజూరు అయింది అన్నారు. ఎంపీడీవో మేరీ రోజ్, ఏరియా కోఆర్డినేటర్ కే సత్యనారాయణ, ఏపీఎం కరుణానిధి పాల్గొన్నారు.

## జిఓ నెంబరు 3.పట్ల రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషదేవి స్పందించాలి

వి.ఆర్.పురం,నవంబర్ 1, ప్రభాతవార్త



గిరిజన నిరుద్యోగ యువతి,యువకులకు జీవన్మరణ సమస్యగా మారిన జిఓ నెంబర్ 3. పునరుద్ధరణ విషయం పై,స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి స్పందించాలని, ఆదివాసీ జెఏసి నిరుద్యోగ యువత డిమాండ్ చేశారు. శుక్రవారం రేఖపల్లిలో జెఏసి నిరుద్యోగ యువత సమావేశం అయ్యారు. 6.వ తేదీన విడుదలయ్యే మెగా డి.ఎస్.సిలో ఏజన్సి పోస్టుల పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో 3.జిఓ పునరుద్ధరించాకే మెగా డి.ఎస్.సి ప్రకటిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకావాలన్నారు. ఈ విషయాల పై ఎమ్మెల్యే శిరీషదేవిని ఇప్పటి వరకు తాము రెండు సార్లు కలిసి వినతి పత్రాలు అందించామన్నారు. ఆరోజు సానుకూలంగా స్పందించి, విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ల దృష్టికి తీసుకువెళ్తానని ఆదివాసీ నిరుద్యోగులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. తమ సమస్యల విషయంలో ఎమ్మెల్యే మాటలతో సరిపెడుతున్నారే తప్ప, వాటిని ఆచరణలో పెట్టడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 5వ షెడ్యూల్ ఏరియా రిజర్వేషనలో గిరిజనుల తరపున ఎమ్మెల్యేగా నెగ్గి, గిరిజన నిరుద్యోగ యువత సమస్యల పట్ల స్పందించక పోవటం ఏమిటని వారు ప్రశ్నించారు. కార్యక్రమంలో ఆదివాసీ నిరుద్యోగులు పాయం.రతన్ కుమార్, సోడే.చందు, పులి.అశోక్, రాంబాబు, దుర్గాప్రసాద్, విశ్వంత్ కుమార్, చంటి, ప్రసాద్, మోజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చెయకుండా.. స్టీల్‌ప్లాంట్ ఎలా ఏర్పాటు చేస్తారు : సిపిఎం

నక్కపల్లి, ప్రభాతవార్త




నక్కపల్లిలో ఏర్పాటు చేయబోతున్న వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ కొరకు సేకరించిన భూములలో ప్రభుత్వం ఆర్సెలాల్ మిట్టల్, విప్పన్ స్టీల్స్ సంయుక్తంగా స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయకుండా స్టీల్ ప్లాంట్ ఎలా ఏర్పాటు చేస్తారని సిపిఎం ప్రశ్నించింది. ఈ మేరకు జిల్లా కార్యదర్శులకు సభ్యులు ఎం. అప్పలరాజు మాట్లాడుతూ ఇల్లులు కోల్పోతున్నటువంటి వారికి నేటికీ ఎక్కడ పునరావసం కల్పిస్తారో ప్రభుత్వం స్పష్టం చేయలేదని, ఏ సంవత్సరానికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తారు ఆ ప్యాకేజీ కూడా ఎంత ఇస్తారు నేటికీ తెలపలేదని, అంతేకాకుండా అనేకమంది పేద సాగుదారులు సాగు చేసుకుంటున్న భూములకి పరిహారం చెల్లించలేదని, చట్ట ప్రకారం చెట్లకు, నిర్మాణాలకు, బోరుబావులకు చెల్లించవలసిన పరిహారం పూర్తిస్థాయిలో చెల్లించలేదని, ఇన్ని సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నప్పటికీ ఇవి పరిష్కారం చేయాల్సినటువంటి ప్రభుత్వం అవి పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు కోసం భూములు ఇచ్చినటువంటి రైతులను, ఉపాధి కోల్పోతున్నటువంటి కూలీలను, వృత్తుదారులను ఇక్కడ ఏర్పాటు చేసిన చేసిన పరిశ్రమలు వదిలే విష రసాయన జలాలు, వ్యర్థాలు సముద్రంలో కలిసి చేపలు చనిపోయి వృత్తి కోల్పోయే మత్స్యకారులను ఏ విధంగా ఆదుకుంటారో తెలియచేయకుండా ఏ విధంగా కంపెనీలు ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. నిర్వాసితులను మోసం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. పరిశ్రమలు, అభివృద్ధి ఎంత ముఖ్యమో ఆ పరిశ్రమలు ఏర్పాటు కోసం త్యాగం చేస్తున్నటువంటి రైతులను, కూలీలను ఆదుకోవడం కూడా అంతే ముఖ్యం.నిర్వాసితుల సమస్యలు పూర్తిగా పరిష్కారం అయిన తర్వాత మాత్రమే ఇక్కడ ఏ విధమైన పరిశ్రమలైనా ఏర్పాటు చేయాలని అప్పటివరకూ ఎటువంటి పరిశ్రమలు ఏర్పాటు చేసిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం రాజేష్, నాయకులు కె.బుజ్జి, ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ముద్దాయికి 15 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

అనకాపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త



గంజాయి కేసులో ముద్దాయికి 15 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.2,00,000 జరిమానాను అనకాపల్లి 10వ అదనపు జిల్లా కోర్టు విధించింది. ఇందుకు సంబంధించి పోలీసులు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తేది.28.08.2020న అనకాపల్లి టౌన్ పోలీసులకు రాబడిన సమాచారం మేరకు అప్పటి ఎస్సై వి.చక్రధర్ తన సిబ్బందితో మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో తుంపాల గ్రామం, చినబాబు కాలనీ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా చోడవరం వైపు నుండి అనకాపల్లి వస్తున్న అనుమానస్పద ఆటోను ఆపుతుండగా అందులో ఉన్న ముగ్గురు నిందితులు పారిపోతుండగా గోలారి మహేశ్వర్ పోలీసులకు పట్టు బడగా మిగతా ఇద్దరు నిందితులు పరారయ్యారు. అనంతరం ఆటోను తనిఖీ చేయగా అందులో 44 కేజీల గంజాయి అక్రమ రవాణా చేస్తూ ఉండగా, అనకాపల్లి టౌన్ పోలీసులు మధ్యవర్తులు సమక్షంలో నిందితుడిని అరెస్టు చేసి, గంజాయిని, వాహనాన్ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు. విచారణ పూర్తయిన తర్వాత 10వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి నందనవనం శ్రీవిద్య ముద్దాయి అయిన గోలారి మహేశ్వర్‌కు 15 సం.లు కఠిన కారాగార శిక్ష, రూ.2,00,000 జరిమానా, జరిమానా కట్టన పక్షంలో మరో 6 నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి, నిందుతుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను ఎస్పీ అభినందించారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది : మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా

ఎలమంచిలి నవంబర్ 01 ప్రభాతవార్త



పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుప్తా మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని ఆయన త్యాగం వల్లనే ఈరోజు మొట్టమొదటి భాషా ప్రాతిపదిమీద మన తెలుగు రాష్ట్రం ఏర్పడిందని అన్నారు.

## మిషన్ల లోపం- పెన్షన్ పంపిణీలో ఆలస్యం

### గంటల తరబడి ఎదురుచూసిన వృద్ధులు.. సచివాలయ సిబ్బందికి తప్పని తిప్పలు

గూడెంకొత్తవీధి, నవంబరు 1, ప్రభాతవార్త



మండలంలో పెన్షన్ పంపిణీ మిషన్లు మోరాయిం చడంతో వృద్ధులకు సచివాలయ సిబ్బందికి ఇబ్బందులు ఎదురయ్యాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో బయోమెట్రిక్ రూపంలో నగదు అందించే పరికరాలు పని చేయకపోవడంతో పెన్షన్ లబ్ధిదారు లకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో సచివాలయ సిబ్బందికి చేదు అనుభవం ఎదురైందనే చెప్పవచ్చు. కాలం చెల్లిన పరికరాలు వినియోగిం చడంతోనే ఈ దుస్థితి నెలకొందని లబ్ధిదారుల వేలిముద్రలు సేకరించుటకు పరికారాలు సహకరించడం లేదని సచివాలయ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే స్పందించి నూతన మిషన్ల పంపిణీకి చర్యలు చేపట్టాలని కోరారు. మిషన్ల లోపం కారణంగానే పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ ఆలస్యం అవుతుందని లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని సచివాలయ ఉద్యోగులు అన్నారు.

## ప్రతీ శుక్రవారం డ్రై డే పాటించాలి

మాధవధార, నవంబర్ 01, ప్రభాతవార్త



ప్రతీ శుక్రవారం డ్రై డే పాటించాలని జోన్-5 హెల్త్ ఆఫీసర్ సునీల్ కిషోర్ అన్నారు.జీవీఎంసీ 50వార్డు జీవీఎంసీ హై స్కూల్‌లో ఫ్రై డే -డ్రై డే కార్యక్రమం నిర్వహించారు.సానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో జోన్-5 హెల్త్ ఆఫీసర్ సునీల్ కిషోర్ పాల్గొని విద్యార్థులకు అవగాహనా కల్పించారు. సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే అన్ని రంగాలలో అవగాహనా ఉండాలని అన్నారు.ప్రతీ శుక్రవారం అందరూ డ్రై డే పాటించాలని కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ జనార్దన్, చిరంజీవి, పాఠశాల సిబ్బంది, హెల్త్ డిపార్ట్మెంట్ ,మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

## వాకర్స్ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ఆళ్వార్ దాస్!

### ఆళ్వార్ దాస్ విద్యాసంస్థల అధినేత డా.ఎస్.పి.రవీంద్ర

మాధవధార, నవంబర్ 01, ప్రభాతవార్త



వాకర్స్ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత స్వర్గీయ సుంకరి ఆళ్వార్ దాస్ అని పూర్వపు వాకర్స్ ఇంటర్నే షనల్ అధ్యక్షులు, ఆళ్వార్ దాస్ విద్యా సంస్థల అధినేత డా.ఎస్ పి.రవీంద్ర పేర్కొన్నారు. ఎంవీపి కాలనీలోని ఐఐఎం క్యాంపస్ ఆడిటోరియంలో గురువారం స్వర్గీయ సుంకరి ఆళ్వార్ దాస్ 94వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా జరిగాయి.నడవండి - నడిపించండి" అనే నినాదంతో 1986 సం.లో ఆళ్వార్ దాస్ స్థాపించిన వాకర్స్ ఇంటర్నేషనల్ నేడు దేశ విదేశాలలో 1650 పైగా శాఖలుగా,రెండున్నర లక్షలకు పైగా వాకర్ సభ్యులతో విస్తరించిందని, నడకనే నిత్య వ్యాయమంగా మలచుకొని, వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలను వాకర్స్ నిర్వహించడం అభినంద దనీయమని డా.ఎస్ పి.రవీంద్ర పేర్కొన్నారు. తదనంతరం ఎంవీపీ సర్కిల్‌లో ఆల్వారా దాస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంవీపికాలనీలోని ఎఎస్ రాజాగ్రౌండ్స్‌లో జిల్లాలోని వాకర్ సభ్యులకు నడక పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులందజేసారు. ఈ వేడుకలలో ఆళ్వార్ దాస్ విద్యాసంస్థల అధినేతలు డా.సుంకరి రాజేంద్ర ,డా.విజయరవీంద్ర, వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వపు అధ్యక్షులు ఎ ఎస్ ఎన్ ప్రసాద్, ఎ హెచ్ఎన్. వెంకటరావు, డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ కె. రంగారావు, ఎలక్ట్ గవర్నర్ కె.ద్వారకానాథ్, పూర్వపు గవర్నర్స్ చెక్కా అప్పారావు, నండూరి రామకృష్ణ, జిల్లావ్యాప్తంగానున్న వాకర్స్ క్లబ్స్ అధ్యక్షు, కార్యదర్శులు, ప్రిన్సిపాల్స్ జగదీశ్, లారెన్స్, వాకర్స్ క్లబ్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు బీసీ సంక్షేమ సంఘం రూ.10 లక్షల విరాళం

ఆనందపురం నవంబర్1, ప్రభాతవార్త



విజయవాడలో సంభవించిన వరదలలో నష్టపోయిన బాధితుల సహాయార్థం రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం విరాళం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రూ.10 లక్షల విరాళం చెక్కును ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు ప్రధాన కార్యదర్శి ఎన్ని శ్రీనివాసరావు లు తమ సంఘం ప్రతినిధులతో కలిసి విశాఖలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులను అభినందించారు.

## బీసీల సమస్యలపై మంత్రికి వినతి

బీసీల సమస్యలపై బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితను కలుసుకొని వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో చట్టబద్ధంగా జనగణనలో సమగ్ర కుల గణన జరపాలని కోరారు. ఎన్నికల హామీ మేరకు చట్ట సభల్లో 33శాతం, స్థానిక సంస్థల్లో 34శాతం బీసీ రిజర్వేషన్ ను పునరుద్ధరించాలని కోరారు. ఔత్సాహిక బీసీ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేలా శిక్షణ ఇప్పించడంతోపాటు వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడేలా విధాన నిర్ణయం చేయాలన్నారు. 26 జిల్లాలో స్థలం కేటాయించి ప్రభుత్వ నిధులతో బీసీ భవనాల నిర్మించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో బీసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ని శ్రీనివాసరావు, యువజన విభాగం అధ్యక్షుడు క్రాంతి కుమార్ తోపాటు ఆ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## జివిఎంసి 3వ జోన్‌లో వేలంపాట నిర్వహణ

(విశాఖపట్నం ప్రభాత వార్త)



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 3వ జోన్ పరిధిలో వివిధ వాణిజ్య సముదాయములలో ఖాళీగా ఉన్న షాపు రూములు 3 సంవత్సరములు కాలమునకు గుత్తకి ఇచ్చుటకుగాను తేదీ 20న ఉదయం 11 గంటలకు విశాఖపట్నం ఆశీల్ మెట్ట జోన్-3 కార్యాలయం వద్ద బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ శివప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా శుక్రవారం తెలిపారు.కావున ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు నిబంధనకు లోబడి ఈ వేలంపాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనదని, పూర్తి వివరాలకు జీవీఎంసీ జోన్-3 కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## విష్ణుకుమార్ రాజుకి వినతిపత్రం అందజేసిన సనపల వరప్రసాద్

మాధవధార, నవంబర్ 01, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు విష్ణుకుమార్ రాజును 50వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,వైశాకి స్పోర్ట్స్ పార్క్ అధ్యక్షులు,మురళి నగర్ రెసిడెన్షి యల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సనపల వరప్రసాద్, వైశాకి స్పోర్ట్స్ పార్క్ సెక్రెటరీ పీ.వీ.ఎస్.ఎన్ రాజు శుక్రవారం ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మురళి నగర్‌లో ఉన్నటువంటి పోస్ట్ ఆఫీస్ ను తరలించడం జరిగిందని, ఈ పోస్ట్ ఆఫీస్‌లో సుమారు 4000 మంది వరకు ఖాతాలు తెరిచి ఉన్నారని,కోట్ల రూపాయల వరకు డిపాజిట్లు కలిగి ఉన్నారని, పోస్ట్ ఆఫీస్ తరలింపుతో 50 వార్డ్ చుట్టుపక్కల ఉన్నటువంటి వృద్ధులు, వికలాంగులు జాతీయ రహదారి దాటి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ విషయమై పోస్ట్ ఆఫీస్ అధికారులతో సంప్రదించాలని పోస్ట్ ఆఫీస్ తరలింపు నిలిపివేయాలని కోరారు. మురళి నగర్ గ్రామంలో పోస్ట్ ఆఫీస్ ను మళ్ళీ పున ప్రారంభించాలని, మురళినగర్ బృందావన్ పార్క్ సచివాలయం మేడమీద పోస్ట్ ఆఫీస్ నిర్మాణం జీవీఎంసీ నిధులతో చేపట్టాలని,మురళి నగర్ పరిసర ప్రాంతాల్లో 350 చదరపు గజాలలో పోస్ట్ ఆఫీస్ నకు బిల్డింగ్ నిర్మాణం చేపటేందుకు దాతలు సిద్ధంగా ఉన్నారని ఈ విషయమై జీవీఎంసీ వారితో సంప్రదించాలని కోరారు.అంతేకాకుండా 50 వార్డు వైశాకి స్పోర్ట్స్ పార్కును అభివృద్ధి పరచాలని,50వ వార్డులో రూ.60 లక్షలతో రైతుబజారు మంజూరు అయిందని కానీ రైతు బజార్ ఏర్పాటుకు ప్రదేశం లేక రైతు బజార్ ఏర్పాటు చేయలేకపోతున్నారని సింహాచలం దేవస్థానం అధికారులతో మాట్లాడి మాధవధార ప్రాంతంలో స్థలపరిశీలనకు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమే విష్ణుకుమార్ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామన్నట్లు తెలిపారు.

## తిరుమల పాలకమండలిలో రాష్ట్రేతరులు అవసరమా?

### పిసిసి ప్రదాన కార్యదర్శి మూల వెంకటరావు

మాధవధార, నవంబర్ 01, ప్రభాతవార్త



టిటిడి పాలకమండలిలో రాష్ట్రేతరుల అవసరం ఏమున్నది? కోట్లాది మంది ఆంధ్రా భక్తులకు, ప్రత్యేకించి సంప్రదాయవాదులకు ఈ పాలక మండలి కూర్పు నచ్చలేదు అని పిసిసి ప్రదాన కార్యదర్శి, రాష్ట్ర ఓబిసి డిపార్టు మెట్ ఇన్చార్జ్ మూల వెంకటరావు ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన 24 మందిలో డజను మంది రాష్ట్రేతురులేనని ఆవేదన వెలిబుచ్చారు. గత ప్రభుత్వ హయాంలో గల పాలక మండలిలో ఉన్న వారికి మరల ఇపుడు అవకాశం ఇచ్చారని, ఇతర రాష్ట్రాల వారికి మించిన సమర్దులు ఆంద్రాలో లేరా? అని ప్రశ్నించారు. సాంప్రదాయ పరిరక్షనకు పాటు పడతామని విపరీతంగా ప్రచారం చేసుకున్న ఈ ప్రభు త్వానికి మన రాష్ట్రంలోని సాంప్రదాయవాదులు కనిపించలేదా అని నిలదీసారు. దేశంలో ఉన్న ప్రసిద్ధ ఆలయాల పాలక మండలిలో ఏనాడైనా ఆంధ్రప్ర దేశ్ కు చెందిన వారిని ఏ రాష్ట్రమైనా నియమించి గౌరవించిందా? అని అడిగారు. మనము మాత్రం దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. అసలు పొరుగు రాష్ట్రాల వారిని టీటీడీలో నియమించవలసిన అవసరం ఏముంది? అని ప్రశ్నించారు. మన రాష్ట్రంలో జిల్లాకు ఒక్కరిని తీసుకుని 26 మందితో కమిటీని ఏర్పాటు చేసుకోవచ్చునని సూచించారు. మన రాష్ట్రంలో సనాతనదర్మం, సాంప్రదాయాలు తెలిసినట్లు ఎవరికీ తెలియదన్నారు. బ్రిటిష్ వారు హిందూ మనోభావాలను ఎంతగానో గౌరవించారని, నిజం చెప్పాలంటే ఆ సమయంలో హిందూ దేవాలయలు కళకళలాడాయని వెల్లడించారు. ఇపుడు కేవలం తీర్థం, శటారి మర్యాదలకు పొంగిపోయే స్థానాచార్యులు ఎందరో ఉన్నారని, వారిలో ఒక్కరిని సభ్యులుగా నియమించినా సాంప్రదాయ పరిరక్షణ అంటూ ప్రభుత్వం చెప్పుకునే మాటలను శ్రీవారి భక్తులు విశ్వసించేవారు కావున ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పునరాలోసించాలని మూల వెంకటరావు కోరారు.

## యారాడ దుర్గాలమ్మ ఆలయ ప్రాంగణంలో సోలార్ లైట్లు

గాజువాక,నవంబర్01 ప్రభాతవార్త



గాజువాక మండలం యారాడ గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయానికి సోలార్ లైట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు గంగవరం అదాని పోర్టు సౌజన్యంతో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. శుక్రవారం 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి సోలార్ లైట్లు ఏర్పాటుకు అవసరమైన మెటీరియల్ను ఆలయ కమిటీకి, గ్రామ పెద్దలకు అందజేశారు. గ్రామస్థులు కార్పొరేటర్కు గంగవరం అదాని పోర్టుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం

### అర్హులందరికీ సూపర్ సిక్స్ పథకాలు -స్వర్ణాంధ్రప్రదేశ్‌గా ఏపీ : ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక,నవంబర్ 01,ప్రభాతవార్త



జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దగా పడిన పేద ప్రజల్ని అభివృద్ధి,సంక్షేమం వైపు నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆసరా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా 67వ వార్డు పెంటయ్య నగర్ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవీఎంసీ 67 వ వార్డ్ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ సూపర్ సిక్స్ ఎన్నికల హామీల్లో భాగంగాపింఛన్లు పెంపు, అన్నా క్యాంటీన్ ఏర్పాటు,డీఎస్సీ దీపావళి నుంచి ఉచిత సిలిండర్ పంపిణీ కార్యక్రమం చేపట్టామని. నవ్యాంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గాజువాక జోన్ 6,జోనల్ కమిషనర్ డి శేషాద్రి, గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్, 67వ వార్డు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొమనపల్లి సింహాచలం, జీవీఎంసీ పిడి గంగాధర్,టిడిపి నాయకులు జీవీఎంసీ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

గాజువాక,నవంబర్ 01,ప్రభాతవార్త



అర్హులందరికీ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని టెక్కలి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ జీవీఎంసీ 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి తెలిపారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలంలో ఫించను పంపిణీ కార్యక్రమంలో కాకి గోవిందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వం అని,సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సి ఎం చంద్రబాబు నాయుడు ముందుకు వెళుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్ , కోటబొమ్మాళి పంచాయితి ఈఓ శ్రీనివాస్ రావు,పి. ప్రమీల రాణి, మహిళా పోలీసు , టిడిపి నాయకులు మజ్జి కృష్ణ రావు, కోరాడ గోవింద రావు, అనపాన శ్రీను, పాత్రుని గోపి, బొమ్మల ప్రసాద్ రావు, తమ్ముడు చక్రదర రావు తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయ ఆయుర్వేద కషాయం

విశాఖపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త

దీపావళి సీజన్‌లో ఉపయోగించే ప్రముఖ ఆయుర్వేద కషాయం దీపావళి లేహ్యమని, ఇది దీపావళి సందర్భంగా వివిధ రకాల స్వీట్‌లు, సావరీస్‌తో మనం సంతోషంగా పండుగను జరుపుకుంటున్నప్పుడు, మనం తరచుగా జీర్ణక్రియ సంబంధిత సమస్యలతో బాధపడుతూ ఉంటామని దీనికి అద్భుతమైన నివారణ అని శ్రీవర్మ ఆయుర్వేద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ గౌతమ్ కృష్ణమూర్తి తెలిపారు. ఈ లేహ్యం సహజంగా జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. శరీరంలోని టాక్సిన్‌లను బయటకు పంపడంలో సహాయపడుతుందన్నారు.

## కూటమి ప్రభుత్వంలో పల్లెలకు మంచి రోజులు

ఆనందపురం నవంబర్ 1 ప్రభాతవార్త



గత ప్రభుత్వం హయామంలో అభివృద్ధిలో అట్టడుగున ఉండిపోయిన పల్లెలను నేటి కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆనందపురం మండలం లోని బిపి కల్లాలులో రూ.30 లక్షలుతోను, ఆనందపురం పంచాయితీ దొంతలవారి కల్లాలులో రూ.10 లక్షలు తోనూ నిర్మించనున్న తారు రోడ్లు నిర్మాణ పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభి వృద్ధి చెందాలంటే రోడ్లు వంటి మౌలిక సౌకర్యాలు ఉండాలన్నారు. కానీ గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని చెప్పారు. సిఎం చంద్రబాబు నాయుడు గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అందుకు ప్రస్తుత పనులే నిదర్శనం అన్నారు. రాబోయే అయిదేళ్లలో అన్ని గ్రామాలలో పాడైన రోడ్లను బాగు చేయడంతో పాటు కొత్త రోడ్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. కూటమి నాయకులు కోరాడ రాజబాబు, పంచకర్ల సందీప్ కంటుబుక్త రామానాయుడు, బంటుబిల్లి శ్రీనివాసరావు, శినగం రామా రావు, కర్రోతు సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు కొట్యాడ రమాదేవి, బంటుబిల్లి అప్పలస్వామి, ఎంపీడీవో డా.వి.జానకి, తహసిల్దార్ శ్యామ్ ప్రసాద్, ఈవోపిఆర్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం నేడు

ఆనందపురం నవంబర్1, ప్రభాతవార్త

ఆనందపురం 33/11 కెవి సబ్ స్టేషన్ లైన్లో మెయింటెనెన్స్ చేయనున్న దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని జోన్-3 ఈ ఈ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ కారణంగా బీపీ కల్లాలు, ఆకుల మెట్ట, గొట్టిపల్లి కల్లాలు, పెద్దిపేట, మచ్చవాని పాలెం తదితర ప్రాంతాలలో గల గృహ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

## విశాఖ నగరాన్ని గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

### ప్రభుత్వ విధానాల ఫలితంగా జిల్లాకు నూతన పరిశ్రమలు -జిల్లా అభివృద్ధికి అవిరళ కృషి - స్టీల్ ప్లాంట్ విషయంలో సానుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం -ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం -అర్హులందరికీ దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ సిలిండర్లు -ప్రభుత్వ పథకాలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

గాజువాక,నవంబర్,01,ప్రభాతవార్త

ప్రజలు,ప్రజా ప్రతినిధులు,అధికారులు సహకారం తో విశాఖ మహా నగరాన్ని గ్రోత్ హబ్‌గా తీర్చి దిద్దుతామని, ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు అద్దం పడుతూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతా మని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. నీతి ఆయోగ్ సహాయంతో ఇప్పటికే సమగ్ర ప్రణాళికలు రూపొందించామని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర డబుల్ ఇంజన్ సర్కారులో ప్రజలకు సత్వర సేవలను అందించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని,ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన దీపం-2 పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ జిల్లా స్థాయి కార్యక్రమం గాజువాక పరిధిలోని కణితి మార్కెట్ రోడ్లో శుక్రవారం అట్టహాసంగా జరిగింది. ఎమ్మెల్యే దువ్వారపు రామారావు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్,జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ దీపం పథకం ద్వారా ప్రజలకు ఇళ్లల్లో కొత్త వెలుగులు వస్తాయని, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు దూరమవుతాయని, మహిళలకు సాంత్వన చేకూరుతుందని అన్నారు. జిల్లాలో టీబీ కారణంగా ఎంతో మంది చనిపోయారని, దానికి ప్రధాన కారణం కట్టెల పొయ్యిల వినియోగమే అని గుర్తు చేశారు. డబుల్ ఇంజన్ సర్కారులో ప్రజలకు సత్వర సేవలు అందుతున్నాయని, సంక్షేమం,అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. దానిలో భాగంగా టీసీఎస్ విశాఖపట్టణానికి వస్తోందని,మెగా డీఎస్సీ కూడా వస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాల ఫలితంగా జిల్లాకు పరిశ్రమలు కూడా వస్తున్నాయని గుర్తు చేశారు.స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రస్తావించిన ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ, స్టీల్ ప్లాంటు విషయంలో అనుసరించే విధానాలపై కలెక్టర్ ఈ సందర్భంగా స్పందించారు. జీవో నెం.301 విషయంలో సానుకూల నిర్ణయం తీసుకుంటామని,దీనిపై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించామని చెప్పారు. అలాగే స్టీల్ ప్లాంట్ విషయంలో సానుకూలంగా ఉన్నామని దానిలో భాగంగానే రెండో బ్లాస్ట్ ఫర్నేస్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అందరి సహకారంతో అందరికీ న్యాయం చేస్తామని, మంచి సేవలు అందిస్తామని,జిల్లా అభివృద్ధికి అవిరళ కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రస్తుతం 3,76,924 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని వాటిలో అర్హులైన అందరికీ దీపం పథకంలో ఉచిత సిలిండర్ల పంపిణీ చేస్తామని జిల్లా సివిల్ సప్లై అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే,ఎమ్మెల్యే, కలెక్టర్,జాయింట్ కలెక్టర్,డీఎస్ఓ తదితరుల చేతుల మీదుగా ఉచిత సిలిండర్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి భాస్కరరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు,ఇతర అధికారులు,అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో దీపావళి వేడుకలు

పాడేరు,నవంబర్1,ప్రభాతవార్త



దీపావళి సందర్భంగా పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో దీపావళి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే,ఆలయ కమిటీ చైర్మన్ ఎం.విశ్వేశ్వరరాజు హాజరై మందుగుండు సామగ్రి కాల్చారు. అలా ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యలో వెనుకబడి విద్యార్థులు కోసం శిక్షణలు : ఎం.ఇ.ఓ కె.వి.వి.సత్యనారాయణదొర

రాజవొమ్మంగి, నవంబరు 01, ప్రభాతవార్త



విద్యలో వెనుకబడిన విద్యార్థుల కోసం నిర్వహించే ఈ శిక్షణలో అంశాలతో విద్యాప్రగతి సాధించాలని రాజ వొమ్మంగి మండల విద్యాధికారి కె.వి.వి సత్య నారాయణ దొర ఉపాధ్యాయులకు సూచించారు. మం డల విద్యా శాఖ కార్యాలయంలో శుక్రవారం టీచింగ్ ఎట్ ద రైట్ లెవెల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సులభతర బోధనపై మూడు కాంప్లెక్స్ కు చెందిన ఉపాధ్యాయులకు మూడు రోజులు పాటు రెండో దశ శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈసందర్భంగా యం.ఇ.ఓ మాట్లాడుతూ విద్యలో వెనుకబడిన సి, డి, గ్రేడుల విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ఒక్కో గంట వంతున అదనపు బోధనను చేసి వారు కూడా ప్రథమ స్థానానికి చేరువకావడానికి కృషి చేయాలన్నారు. తదుపరి మూడో తరగతి నుండి పదోతరగతి వరకూ లెక్కలు, గణితం బోధనపై కె.ఆర్. పి.లు మరం చంద్ర శేఖర్ బాబు, బీరబోయిన మురళీకృష్ణ, గుమ్మడి రమేష్, ఈకా గోపిలు శిక్షణలో వివరించారు. ఈకార్యక్రమంలో టి.సూరయ్యరెడ్డి, కె.ఆర్.పిలు మరం చంద్రశేఖర్ బాబు, బీరబోయిన మురళీకృష్ణ, గుమ్మడి రమేష్, ఈకా గోపి, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, సతీష్, మంగరాజు, ఆదినారాయణ రెడ్డి, మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాతంగి గ్రామ దుకాణంలో అగ్నిప్రమాదం.. పోలీసులు విచారణ

రాజవొమ్మంగి, అక్టోబరు 01, ప్రభాతవార్త



దీపావళి రోజున రాత్రి వాతంగి గ్రామంలో గల గుర్రపల్లి ఈశ్వరరావుకు చెందిన ఫాన్సీ, కిరాణాషాపులో ఆకస్మిక అగ్ని ప్రమాదం జరిగి అతని భార్య సరస్వతి 55 సం. లకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆమెను అత్యవసర వైద్యసేవలకు కాకి నాడ తరలించారు. శుక్రవారం వాతంగి గ్రామంలో ప్రమాద స్థలాన్ని రాజవొమ్మంగి సి.ఐ సన్యాసినాయుడు, జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబులు పరిశీలించారు. ప్రమాద వివరాలను స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. షాపు ప్రాంతంలో దీపావళి దీపాలను వెలిగించడంలో.అదీపాలు చీరకు అంటుకోవడంతో ప్రక్కనే ఉన్న పెట్రోలుతో మంటలు చెలరేగి సరస్వతి తీవ్రగాయాలు అయ్యాయని స్థానికులు అంటున్నారు. అగ్నిప్రమాదం వల్ల రెండు లక్షలకు పైగా ఆస్థి నష్టం జరిగినట్లు విఆర్వో చదల వెంకట రెడ్డి అన్నారు. జడ్డంగి ఎస్.ఐ చిన్న బాబు ఆధ్వర్యంలో ప్రమాద దర్యాప్తు చేస్తున్నారు. సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, ఉపసర్పంచ్ రాళ్లగడ్డ అర్జున్, మాజీ ఎంపిపి రెడ్డి రమణ, సి.ఐ సన్యాసినాయుడు, ఎస్.ఐ చిన్నబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై గ్రావెల్ రవాణాతో ఛిద్రమైన రహదారి

### రెండు పంచాయితీల మధ్య గోతులు మయం

రాజవొమ్మంగి, నవంబరు 01, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలంలో జరుగుతున్న 516 ఈ జాతీయ రహదారి నిర్మాణ పనులకు గ్రావెల్ రవాణాకు బారీస్థాయి వాహనాలలో అధికలోడుతో రాకపోకలు సాగించడం వలన రాజవొమ్మంగి.. బడదనాంపల్లి పంచాయితీల్లో గల గ్రామాలకు వెళ్లే రహదారి పూర్తి పాడయి గోతులు మయంగా మారిందని గిరిజనులు జిల్లా కలెక్టర్‌కు మొర పెట్టుకొంటున్నారు. రాజవొమ్మంగి నుండి వెళ్లే రహదారిలో పిహెచ్‌సి, బి.సి హాస్టల్, ఏకలవ్య పాఠశాలలు, శ్రీరామ్ నగర్, విద్యానగర్, రవీంద్ర నగర్, చినరెల్లంగిపాడు, బడదనాంపల్లి, లక్కవరప్పాడు, రాజుపేట గ్రామాలకు వెళ్ళడానికి ఇదే రహదారిని నిత్యం వినియోగిస్తుంటా రు. చాలా సంవత్సరాలు క్రితం ఏర్పాటు చేసిన ఈరహదారికి నేడు గోతులు మయంగా మారింది. నూతన రహదారిని మంజూరు చేయాలని గిరిజనులు జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని గిరిజనులు కోరుతున్నారు.

## ఘనంగా పాడేరులో దీపావళి సంబరాలు.. ప్రతి ఇంటా వెలుగులు

పాడేరు,నవంబర్1, ప్రభాతవార్త



దీపావళి వేడుకలను అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు లో ఘనంగా జరుపుకున్నారు.ముందుగా కుటుంబ సభ్యులంతా ఇళ్ళల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి దివ్వెలు కొట్టారు.ఆనంతరం ఇళ్ల ముందు మందు గుండు సామాగ్రి కాల్చుతూ సంబరాలు జరుపు కున్నారు. పాడేరు పట్టణంలో ప్రతి ఇంటా మందు గుండు కాల్చుతూ రంగు రంగుల వెలుతుర్లో ప్రజలు ఎంజాయ్ చేసారు. దీపావళి సందర్భంగా పాడేరు పట్టణం అంతా మందుగుండు బాంబుల మోతతో ఆకాశంలో తారాజివ్వలు సందడితో ప్రజలుకుటుంబ సమేతంగా దీపావళి వేడుకలను అనందిగా జరుపుకున్నారు. పాడేరు రోడ్లపై మందు గుండు కాల్చుతూ సందడి చేసారు.

## నేటి నుండి కార్తీక మాసం...పూజలకు సిద్ధమయిన శివాలయాలు

రాజవొమ్మంగి, నవంబరు 01, ప్రభాతవార్త



నేటి నుండి ప్రారంభమయ్యే కార్తీక మాస ప్రత్యేక పూజలకు శివాలయాలు సిద్ధమయ్యాయి. అత్యంత పవిత్రమైన మాసం గా పండితులు చెబుతారు. చంద్రుడు కృత్తిక నక్షత్రంలో ఉండటం వల్ల ఈమాసానికి కార్తీక మాసమని పేరు రావడం జరిగింది. శివునికి అభిషేకాలు, బిల్వార్చన పూజలను చేస్తారు. అయ్యప్ప, శివమాలధారణ కూడా ఈనెలలో చేపట్టి మండల దీక్ష కొనసాగిస్తారు. కార్తీక పురాణ పఠనం చేస్తారు. కార్తీక మాస ముగింపు వరకూ మాంసాహారాన్ని తీసుకోరు. వన బోజనాల్లో భాగంగా ఉసిరిచెట్టుకు పూజలను చేసి వనబోజనాలను చెట్టు క్రింద చేస్తారు. లక్ష్మీదేవి కి ఉసిరి చెట్టు ఎంతో ఇష్టమైన వృక్షముగా పూర్వీకులు చెబుతున్నారు.

## పర్యాటకం...ఆధ్యాత్మిక కేంద్రాలుగా శివాలయాలు

రాజవొమ్మంగి, నవంబరు 01, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో శివాలయాలు ఒక వైపు పర్యాటకం మరో వైపు ఆధ్యాత్మిక కేంద్రాలుగా కొనసాగుతున్నాయి. జడ్డంగి గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ బ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయం ఏకరాతి గృహాల్లో ఉంది. 1994 సం.లో ఐటీడీఏ గుర్తించిన పర్యాటక ప్రాంతాల్లో జడ్డంగి శివాలయం.గుర్తింపు పొందింది. ఈ ఆలయానికి శతాబ్ద చరిత్ర ఉంది.ఆలయం చుట్టూ ప్రవహిస్తున్న మదేరు వాగుకు మాండవ్యముని ఈప్రాంతములో సంచరించడం వల్ల వాగుకు మదేరు అని నామకరణం జరిగినట్లు సర్ ఆర్డర్ కాటన్ జీవిత చరిత్ర లో ఈప్రస్తానం ఉంది. రాష్ట్ర స్థాయి దేవాలయాల్లో ఈఆలయం ప్రాధాన్యత పొందినట్లు తెలుస్తుంది. ఆలయ ప్రాంతానికి చేరడానికి బి.టి.రహదారి, అక్కడ జలపాతాలకు వెళ్ళడానికి వంతెన కూడా ఉంది. కోరిన కోర్కెలు తీర్చే దేవుడుగా మల్లిఖర్జునస్వామికి భక్తులు ప్రగాఢ విశ్వాసం. విశాలమైన వాతావరణంలో జలపాతాలు, ప్రక్కనే శైవ క్షేత్రాన్ని చూడటానికి కార్తీకమాసం లో సుదూర ప్రాంతాలనుండి పర్యాటకులు వస్తారు. మండలంలో అన్ని శివాలయాలు గంగమ్మ చెంతనే ఉన్నాయి.. వాతంగి, లబ్బర్తి, గొబ్బిలమడుగు, రాజవొమ్మంగి, కిర్రాబు, అమ్మిరేకుల ప్రాంతాల్లో ఉన్నాయి. నవంబరు 4 తేదీన మొదటి కార్తీక మాస మొదటి సోమవారం, 11న రెండో సోమవారం, 18 తేదీన మూడో సోమవారం, 25 తేదీన నాలుగో సోమవారం, డిసెంబరు నెల రెండో తేదీన ఆఖరు సోమవారంతో పోలీస్వర్గం పూజలను చేసే రోజుతో కార్తీక మాసం ముగుస్తుంది.

## చెత్త నివారణకు తొట్టెలు పంపిణీ

రాజవొమ్మంగి, నవంబరు 01, ప్రభాతవార్త



చెత్త నివారణలో భాగంగా జడ్డంగిలో శుక్రవారం సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న వ్యాపారులకు తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా వేయడానికి ఒక్కో వ్యాపారికి రెండు తొట్టెలను జడ్పీటీసీ వడుగుల జ్యోతి, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, టిడిపి పార్టీ నేతలు 50 మంది దుకాణదారులకు పంపిణీ చేశారు. పంచాయితీలో 860 కుటుంబాలకు కూడా తొట్టెలను ఇస్తామని ఇన్ చార్జ్ పంచాయితీ కార్యదర్శి రొంగల కిషోర్ అన్నారు. ప్రతీ రోజూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా చెత్త సంపద కేంద్రాలకు తరలిస్తామని కిషోర్ తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జడ్పిటిసి వడుగుల జ్యోతి, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, టిడిపి నేతలు బారంగి అనుదీప్, చెక్కా పండుబాబు, వాసంశెట్టి గంగాధర్, పులిమెట్ల వెంకటరమణ, కంఠపురెడ్డి వీరబాబు, జడ్పీ హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ అడపా మల్లేశ్వరరావు, ఇన్ ఛార్జ్ పంచాయితీ కార్యదర్శి రొంగల కిషోర్ , వ్యాపారులు ఊర నానాజీ, పాపారావు, అవురుపల్లి బుజ్జి, నాగమణి, కురుముళ్ల చిట్టిబాబు, కొప్పిశెట్టి దుర్గబాబు పలువురు పాల్గొన్నారు.

## రెండేళ్లుగా భవిత విద్యార్థులకు అందని ఫిజియోథెరిపీ సేవలు

రాజవొమ్మంగి, నవంబరు 01, ప్రభాతవార్త



రంపచోడవరం డివిజన్ పరిదిలో గల ఏడు మండలాల్లో ఉన్న భవిత పాఠశాలలో చదువుతున్న దివ్యాంగులకు ప్రతీ నెలా నాలుగుసార్లు నిర్వహించాల్సిన ఫిజియోథెరిపీ సేవలు రెండేళ్లుగా నిలిచిపోయాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 22 మండలాల్లో 22 భవిత పాఠశాలతో బాటు ఇతర పాఠశాలల్లో చదివే వారితో కలిపియుడైస్ ప్రకారం 1,257 మంది విద్యాభ్యాసం చేస్తున్నట్లు ఏ.యం.ఓ తెలిపారు. మూడు మండలాలకు ఒక ఫిజియోథెరిపీ నిపుణులు ఉన్నారన్నారు. అరకువెలి, పాడేరు, చింతపల్లి, చింతూరుల్లో మాత్రమే ఫిజియోదేరిపిస్టులు ఉన్నారన్నారు. చింతూరు కూడా ఇటీవల జరిపిన ఇంటర్వ్యూలో ఎంపిక కావడం జరిగిందని వెల్లడించారు. రంపచోడవరం, అడ్డతీగల, పెదబయలు పోస్టులు భర్తీ కావాలని అన్నారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లల్లో 85 మంది భవిత విద్యార్థులకు పరికరాలు అవసరమని ఢిల్లీ టీమ్ తనిఖీల్లో గుర్తించారన్నారు. పాడేరు డివిజన్లకు టీమ్ రావాల్సి ఉందని తెలిపారు. ఒక్కో విద్యార్థికి నెలకు రూ.300లు ప్రోత్సాహాన్ని ఏడాదికి పదినెలలుపాటు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

### మెగా డీఎస్‌సి -2024 ప్రకటనకు ముందే షెడ్యూల్డ్ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులన్ని స్థానిక గిరిజన అభ్యర్థులచే భర్తీకి

## కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి

### ఆదివాసీ సంఘాల విజ్ఞప్తి

పాడేరు,నవంబర్1,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు గిరిజన భవన్ నందు అఖిల భారత గిరిజన ఉద్యోగం సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ సంఘాల సమావేశం జరిగింది. ఈ మావేశంలో ముఖ్యమైన తీర్మాణాలు చేసారు. మెగా డీఎస్‌సి ప్రకటన కు ముందే షెడ్యూల్ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులన్ని స్థానిక గిరిజన అభ్యర్థులచే భర్తీ చేయడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆదివాసీ సంఘాలు విజ్ఞప్తి చేసింది. ఆదివాసీ ప్రజాప్రతి నిధులు కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగనియామకాల్లో ఆదివాసీలకు జరుగుచున్న అన్యాయం గూర్చి వివరించి స్థానిక ఆదివాసీలకు 100శాతం రిజర్వేషన్ వర్తించే విధంగా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగానియామకాల చట్టం ఏర్పాటు కోసం కృషిచేయాలనీ కోరడం జరిగింది. అరకు లోయ ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసీ ప్రాంత అన్నీ ఉద్యోగాలు ఆదివాసీలకే ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని విజ్ఞప్తి చేసారు.. రాజ్యాంగం కల్పించిన ఆదివాసీ హక్కుల అమలుకు వాటి పరిరక్షణకు ఆదివాసీ సంఘాలు, నిరుద్యోగులు, యువత సంఘటీతంగా ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశం గిరిజన ఉద్యోగులసంఘం అధ్యక్షులు ముఖి శేషాద్రి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, మాజీ అధ్యక్షులు పాలసీ కృష్ణ రావు, ముఖ్యసలహాదారు సొమెలి చెల్లయ్య, ఎపీటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహన్ రావు,డి టి ఎఫ్ జిల్లా నాయకులు మినుముల ప్రసాద్ రావుగా. వికాస్, జిటిఎ జిల్లా నాయకులు పీ.కర్రన్న,,యూటీఎఫ్ జిల్లా నాయకులు విహెచ్ నాగేశ్వరావు, జీఎస్ యు సీనియర్ నాయకులు కే.సురేష్, కే.మన్మధరావు, హెచ్ ఎఎస్ఎస్ మాజీ అధ్యక్షులు పూర్ణ చందర్రావు, ఎం.శోభన్ టి.డబ్లు.టీ యు జిల్లా నాయకులు, సి ఆర్ఎఫ్ నాయకులు కే.ప్రసన్న, ఎబివిపీ నాయకులు సూర్యం, గిరిజన ఉద్యగుల సంగం జిల్లా ఉపాధ్యక్షులు అర్.అనిల్ కుమార్, అశోషి ఎట్ అధ్యక్షులు ఎం.ఈశ్వరరావు, జిల్లా కోశాధికారి వి.రామా రావు, ఉపాకోశాధికారులువి.కొండలరావు,ఎం.వెంకట రమణ, మండల శాఖ అధ్యక్షులు ఎం.మలం నాయుడు, ఆదివాసీ సేన నాయకులు విహెచ్ రాజన్ మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలతో దీపావళి జరుపుకున్న పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు

పాడేరు,నవంబర్1,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో ఉన్న నవజీవన్ అనాథ ఆశ్రమంలో ఉన్న 80 మంది పిల్లల సమక్షంలో దీపావళి ఉత్సవాలు పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు ఘనంగా జరుపుకున్నారు. ఆశ్రమం పిల్లలకు బాణాసంచా ఇస్తూ వారితో కాల్పిస్తూ సంతోషంగా ఆనందంగా దీపావళి పండగ జరుపుకున్నారు. దీపావళి ఉత్సవాలు అలాడ ఆశ్రమం పిల్లల మధ్య జరుపుకోవడం ఎంతో సంతృప్తి ఇచ్చిందని ఉషారాణి, సుబ్బారావులు పేర్కొన్నారు. పాడేరు మాజీ సర్పంచ్ పిన్నయ్య దొర, బీసీ సెల్ నాయకులు కొణతాల ప్రశాంత్, వెటర్నరీ డా. సురేష్, సోషల్ మాస్టర్ భీమ్ నాయుడు, నవజీవన్ హాస్టల్ వార్డెన్ సద్దు, తెలుగుయువత పాల్గొన్నారు.

## హౌసింగ్ ఏఈపై చర్యలు తీసుకోవాలి

### ప్రజలనుండి వసూలు చేసే డబ్బు ప్రజలకు తిరిగి ఇప్పించాలి : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌కి వినతి

పాడేరు,నవంబర్1,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పెదబయలు మండల వ్యాప్తంగా హౌసింగ్‌లో మండల హౌసింగ్ ఏఈ అక్రమాలకు పాల్పడుతున్నారని టీడీపీ వైస్ ఎంపీపీ సొనే పాడేరు జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ నీ కలిసి వినతి పత్రం అందజేస్తూ ఫిర్యాదు చేశారు.హౌసింగ్ ఏఈ అక్రమాలకు పాల్పడుతున్నారని లబ్ధిదారుల నుండి ఐదు వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆదివాసీ నిరుపేద కుటుంబానికి చెందిన లబ్ధిదారులు మానసిక క్షోభకు గురి అవుతున్నార మాజీ మంత్రి కి ఫిర్యాదు చేశారు. అక్రమాలకు పాల్పడిన హౌసింగ్ ఏఈ పై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ నీ కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ విచారణ జరిపించి చర్యలు తీసుకుంటాం అని పివిటీజి కులానికి చెందిన రూ.2,39,000 ఇస్తున్నాం అని నాన్ పివిటీజి చెందిన వారికి రూ.1,80,000 ఇస్తున్నాం అని గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎవరికి ఇల్లు ఇవ్వలేని దుస్థితి అని ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తున్నాం అని 2014-19సం. టీడీపీ అధికారం లో ఉన్నపుడు గృహానికి పి వి టి జి లకు అదనంగా లక్షా రూపాయలు ఇచ్చారు అని నాన్ పి వి టి జి లకు 75 వేల రూపాయల ఇచ్చే వారు అని మళ్ళీ 2014-19 మాదిరిగా పెంచాలని ప్రజలు కోరుతున్నారు అని ఇది ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతాను అని అన్నారు మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు వైస్ ఎంపీపీ సొనే, పాంగి దన్ను, కొర్ర సుబ్బారావు వంతల పండన్న, కొర్ర మోష్య పాంగి శేఖర్ ఉన్నారు.

## సంగోడి శ్రీ శ్రీ సిద్ధి సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద దీపావళి సంబరాలు

పాడేరు,నవంబర్1,ప్రభాతవార్త



పాడేరు మండలం సంగోడి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ సిద్ధి సంగమేశ్వర స్వామి వారి ఆలయం వద్ద గ్రామస్తులు, భక్తులందరితో దీపావళి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ దీపావళి సంబరాల్లో బ్రహ్మకుమారి విజయ అక్కయ్య,శారదా, శాంతి జయ, సుమిత్రలతో పాటు గ్రామస్తులు, భక్తులం దరూ దీపావళి సంబరాల్లో పాల్గొని అంతరంగంలో జ్ఞాన జ్యోతులు వెలిగించుకుని చెడు పై మంచి గెలిచిన రీతిగా జీవిస్తూ దీపం వలే అందరూ పరస్పరంలో శాంతి, సంతోషం, ప్రేమ, ఆనందాల వెలుగులను నింపుకోవాలనే సందేశం తో దీపాలు వెలిగించి మతాబులు కాల్చి ఘనంగా దీపావళి సంబరాలు జరుపుకున్నారు.

## ఆకాశవాణిలో క్యాజువల్ న్యూస్ రీడర్ కమ్ ట్రాన్స్ లేటర్ దరఖాస్తు ఆహ్వానం

పాడేరు,నవంబర్1, ప్రభాతవార్త

ఆకాశవాణి విశాఖపట్నం ప్రాంతీయ వార్తా విభాగంలో క్యాజువల్ న్యూస్ రీడర్ కమ్ ట్రాన్స్ లేటర్ గా పనిచేసేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఆకాశవాణి విశాఖపట్నం ప్రాంతీయ వార్తా విభాగాధిపతి శ్రీసాయి వెంపాటి ఒక ప్రకటనలో తెలిపారు. క్యాజువల్ నియామకాలు శాశ్వత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు కావని, పీఎఫ్, ఆరోగ్య పథకం, క్వార్టర్స్, పెన్షన్ వంటి ప్రయోజనాలు ఉండవని స్పష్టం చేశారు. క్యాజువల్ న్యూస్ రీడర్ కమ్ ట్రాన్స్ లేటర్ (తెలుగు) నియామకానికి అభ్యర్థులకు గుర్తింపుపొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీతో పాటు, తెలుగు, ఆంగ్ల భాషల్లో ప్రావీణ్యం, ఆంగ్లం నుంచితెలుగులో తర్జుమా చేయగల నైపుణ్యం, మంచి స్వరం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అలాగే రేడియో, టీవీ జర్నలిజంలో అనుభవం ఉండాలని, తెలుగు టైపింగ్ తో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలని అయన తెలిపారు. అదేవిధంగా క్యాజువల్ బ్రాడ్ కాస్ట్ అసిస్టెంట్ నియామకానికి అభ్యర్థులకు రెడియో ప్రొడక్షన్లో ఏదైనా డిగ్రీ లేదా డిప్లొమా అర్హత కలిగి ఉండాలని, తెలుగు, ఆంగ్ల భాషల్లో ప్రావీణ్యం, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలని తెలిపారు. అలాగే ఆడియో రికార్డింగ్, ఎడిటింగ్లో అనుభవం ఉండాలని అయన సూచించారు. 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసు కలిగి, విశాఖపట్నం ప్రాంతంలో నివసించే వారు అర్హులని అన్నారు. క్యాజువల్ విధానంలో నియమింపబడిన వారికి అసైన్మెంట్ ప్రాతిపదికన విధుల కేటాయింపు ఉంటుందని, వారికి వార్తా విభాగం అవసరాలకు అనుగుణంగా నెలలో 1 నుంచి 6 వరకూ అసైన్మెంట్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

## పింఛన్లు పంపిణీని ఎంపీడీఓ తనిఖీ

రాజవొమ్మంగి, నవంబరు 01, ప్రభాతవార్త



శుక్రవారం ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు తనిఖీలను నిర్వహించారు. ఉదయాన్నే శరభవరం, కొండపల్లి గ్రామాల్లో పింఛన్లను పరిశీలించి లబ్ధిదారులకు ఎంపీడీఓ సొమ్ములను అందించారు. సాయంత్రం 5 గంటలకు మండలంలో 6353 మంది లబ్ధిదారులకు 5506 మందికి రూ.2,59 లక్షల 88 వేలు నగదును అందించడం జరిగిందన్నారు. నూరుశాతం ఇదే రోజు పంపిణీ చేయడానికి 106 మంది పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు విధులకు నిర్వహిస్తున్నారని ఎంపీడీఓ వెల్లడించారు.

## రోగులకు రొట్టెలు పంపిణీ చేసిన పూర్ణానంద అన్నదానం చారిటబుల్ ట్రస్టు




విశాఖపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త

పూర్ణానంద అన్నదానం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోగులకు రొట్టెలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దరి ప్రభుత్వ ఘోషా ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. వాసుదేవరావు, కార్యదర్శి సభ్యులు పాల్గొన్నారు.

## పంచరాత్రి ఉత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

అనకాపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త

పట్టణంలో తులసి నగర్ శ్రీభోగేశ్వరస్వామి పాత వీధిలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవాలు మొదటి రోజైన దీపావళి నాడు స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఉత్సవ కమిటీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ , మాజీ ఎంపీ పప్పల చలపతిరావు లు దేవి దేవతలకు ప్రత్యేక పూజలు ఆచరించి ఉత్సవాలను ప్రారంభించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలోనే ఈ పంచరాత్రి ఉత్సవాలకు మంచి గుర్తింపు వచ్చిందని ప్రతి ఏటా ప్రజలు ఆకర్షణతో కూడిన విద్యుత్ దీపాలంకరణ ఈ ఉత్సవాల్లో ప్రత్యేకంగా సంతరించుకుంటుందని ప్రజలకు ధార్మికంగా నూ వినోదాత్మకంగాను ఈ ఉత్సవాలు ఎంతగానో ఉపయోగపడతాయని కుటుంబ సమేతంగా ప్రజలు జాతరకు రావడం విశేషమని అన్నారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఇటు భోగేశ్వరాలను, అటు సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవాలు ఘనంగా జరపాలని ఆనాడు ఉత్సవ కమిటీ చైర్మన్ ఆడారి తులసీరావు నిర్ణయించుకున్న ప్రకారం ప్రతి ఏడాది ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈఉత్సవాలు తిలకించడానికి ప్రజలు మన జిల్లా కాకుండా మన్యం జిల్లా నుంచి కూడా అధిక సంఖ్యలో రావడం ఉత్సవాలు తిలకించడంతో వారు మరికొంత వైభవంగా నిర్వహించడానికి ప్రజలు కూడా కమిటీ వారు నిర్వహించడం గొప్పతనం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టీటీడీ చైర్మన్ టీడీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆయుధ ధర్మకర్త పిల్లా రమకుమారి ఆడారి శ్రీధర్, కూటమి నాయకులు బొడ్డు శ్రీను, గొర్లె నానాజీ, ఆడారి రమణబాబు, అంగం బాబ్జీ ఆడారి ఆదిమూర్తి కొటారు సాంబ గుర్రాల శేఖర్, కరణం శేఖర్ ఉత్సవ కమిటీ వారు మళ్ల కొండబాబు అతిలీన శెట్టి పైడికొండ జానికిరామ్, రాజు వెంకట అప్పారావు, సూరిశెట్టి ఆశోక్, బొట్టి నాగు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో కార్తీక మాసంకు ఏర్పాట్లు

7వ పేజీ తరువాయి..

ఆలయాల్లో విస్తృతమై ఏర్పాట్లు చేసామన్నారు. విజయనగరం జిల్లాలో 15శివాలయాలు ఉండగా వాటిలో రామతీర్థాలలోని శ్రీరామస్వామి వారి దేవస్థానం పుణ్యగిరి లోని శ్రీ ఉమాకోటిలింగేశ్వర స్వామి ఆలయం, శివాలయం ఎస్ కోట సమీపం ధర్మవరంలోని సన్యాశేశ్వరస్వామి ఆలయం విజయనగరం కంటోన్మెంట్ లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం శివాలయం వీధిలోని శ్రీఉమామహేశ్వర స్వామి ఆలయం బీఎస్‌వ్యాలీలోని శ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆలయం గజపతి నగరంలోని శ్రీ సీతారామ ఈటీసీ ఆలయం ల్లో స్నానాలు ఏర్పాట్లు చేసామని అన్నారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని శివాలయాల్లో భక్తులకు సకల ఏర్పాట్లు జరిగాయని ముఖ్యంగా అప్పికొండలోని సోమేశ్వర స్వామి ఆలయం పరిసరాల్లో ఆలయం శివాలయం శ్రీ భీమేశ్వరరామలింగేశ్వర స్వామి ఆలయం ఉపమాక , నక్కపల్లిలో శ్రీకామేశ్వర ఆలయం జగదాంబ జంక్షన్ సమీపంలోని శ్రీ విశ్వేశ్వరస్వామి దేవస్థానం అనకాపల్లిలోని సిద్ధ లింగేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని కార్తీక సోమవారాలు సందర్భంగా అన్ని శివాలయాల్లోను ఉచిత ప్రసాద వితరణ, త్రాగునీరు మజ్జిగ సదుపాయం వంటివి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకుని గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్తీక మాసం నెల రోజులు శివాలయాల్లో ఉచిత ప్రసాద వితరణ, త్రాగునీరు మజ్జిగ సదుపాయం వంటివి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకుని గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్తీక మాసం నెల రోజులు శివాలయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, రుద్రాభిషేకాలు, మహా రుద్రాభిషేకాలు కార్తీకపురాణ పఠనం వంటివి జరుగుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా సాయంత్రం వేళలో ఆకాశ దీపాలు వెలిగిస్తారని భక్తులు నెలరోజుల పాటు శివాలయాలను సందర్శించి పరమశివుని కృపకు ప్రతి పాత్రులు కావాలని కోరారు. అనంతరం ఆయన ఈ ఒట మేనేజర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏర్పాట్లపై తగు సూచనలు చేశామని ఎన్ సుజాత పేర్కొన్నారు.

## సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నివాసంలో ఘనంగా దీపావళి వేడుకలు

విశాఖపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కుటుంబ సమేతంగా దీపావళి వేడుకలో పాల్గొన్నారు. టపాసులు కాల్చి బాణసంచా వెలిగించి ఉత్సాహంగా దీపావళి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి పండుగ అని అన్నారు. చీకట్లను పారద్రోలి వెలుగులు నింపే గొప్ప ఉత్సవం దీపావళి అని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందని అన్నారు ప్రజలంతా సంతోషంగా ఉండాలని నిరంతరం శ్రమిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## జెట్ స్పీడ్‌లో ఆంధ్రా అభివృద్ధి

7వ పేజీ తరువాయి..

భాగస్వామ్యంలో నిర్మించనున్న స్టీల్ ప్లాంట్ మొదటిదశ 2029 కి పూర్తవుతుందని ఈ ప్లాంట్ 20 వేల మందికి ఉపాధి కలిగించనుందని తెలిపారు. ఇవన్నీ అందుబాటులోకివస్తే విశాఖపట్నం, ముఖచిత్రం మారిపోతుందని తెలిపారు.

**కేసుల్లో పూలన్ దేవి లాంటి వారితో పోటీ పడుతున్న జగన్**

47కేసులతో పూలన్‌దేవి లాంటి వారితో జగన్మోహన్‌రెడ్డి పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎం కాకముందు 2004లో కేవలం రూ.10లక్షల ఐటీ రిటర్న్ లు వేసిన జగన్ 2009 నాటికి రూ.379కోట్ల రిటర్న్ దాఖలు చేసే స్థాయికి ఏ విధంగా వెళ్లారని నిలదీశారు. రూ.500కోట్లు ఖర్చు చేసి తన సొంత అవసరాలను తీర్చుకునేందుకు రుషికొండ ప్యాలెస్ ను డిజైన్ చేసుకున్నారని ధ్వజమెత్తారు రుషికొండ ప్యాలెస్ దేనికి వాడాలనేది ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు.

**జగన్‌కు రాజకీయ పార్టీ నడిపే అర్హత లేదు..**

ఆస్తుల కోసం తల్లి, చెల్లిపై కోర్టులో కేసులు వేసిన జగన్మోహన్‌రెడ్డి నైజం తల్లి వైఎస్ విజయమ్మ లేఖతో బహిర్గతమైందని తెలిపారు. రాజకీయంగా విభేదించినవారిని అక్కసుతో అంతకు ముందు రాసిచ్చిన గిఫ్ట్ డీడ్ రద్దు చేసేందుకు చెల్లెలి విడిపోయిన అనంతరం ఆస్తులు ఇవ్వకుండా సరస్వతి పవర్ కంపెనీ షేర్లను బలవంతంగా దక్కించుకునేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. తల్లి, చెల్లెలికి దక్కాల్సిన ఆస్తిని దక్కనివ్వని జగన్‌కు రాజకీయ పార్టీ నడిపే అర్హత లేదని విమర్శించారు. వైఎస్సీపీ పుట్టిగా మునిగిపోయిన పడవ లాంటిదని ఆ పార్టీ నుంచి నేతలు బయటకు వచ్చేస్తున్నారని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌ను లాభాల బాటలో నడిపించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, టీడీపీ నాయకులు కోరాడ రాజబాబు కార్పొరేటర్లు పి వి నరసింహం నొడగల అప్పారావు, రామవరం సర్పంచ్ రాజు, జనసేననాయకులు శాఖారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి పెద్ద పీట

భీమిలి, నవంబర్ 1, ప్రభాతవార్త

మహిళా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అందులో భాగంగానే దీపం -2 పథకాన్ని రూపకల్పన చేసిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి మండలం చిట్టివలస కాలనీలో శుక్రవారం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వర్తిస్తుందని అన్నారు, దీని కోసం ప్రభుత్వం ఏటా రూ. 2,684కోట్లు వెచ్చిస్తుందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచెత్తినప్పటికి కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తోందని తెలిపారు. ఎన్నికల్లో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను నెరవేర్చడంలో భాగంగానే ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులున్నా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు పెన్షనర్లకు పెన్షన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. చెప్పినట్లు గానే 16,347పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనుందని తెలిపారు. అన్నక్యాంటీన్లు ఉన్న రోజుల్లో గుంతలుపూడ్చడానికి రూ.868కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. విశాఖను ఐటీ హబ్‌గా చేయడానికి మంత్రి లోకేష్ చేసిన కృషి వల్ల 10వేల ఉద్యోగావకాశాలు కల్పించే డెవలప్మెంట్ సెంటర్ ను టీసీఎస్ ప్రారంభించనుందని అన్నారు. ఈసందర్భంగా పలువురికి ఆయన పెన్షన్లు అందించారు ఈకార్యక్రమంలో జెడ్ సి ప్రేమ ప్రసన్నవాణి, కూటమి నాయకులు కోరాడ రాజబాబు పంచకర్ల సందీప్, కె రామానాయుడు గాదు చిన్ని కుమారి లక్ష్మి, గంటా నూకరాజు, శాఖారి శ్రీనివాస్, మెల్లి లక్ష్మణరావు తాట్రాజు అప్పారావు, అక్కరమాని వెంకటరావు వి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగులో 'ఉమ్మడి కుటుంబం'

ఆరిలోవ, నవంబర్ 1, ప్రభాతవార్త

ఆకట్టుకునే కథలతో సాగే సీరియల్స్ అందిస్తున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్‌ను తన అభిమాన వీక్షకులకు అందించేందుకు సిద్ధమైందని మీడియా ప్రతినిధి తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్య అనుబంధం, అనురాగాలు నేపథ్యంలో సాగే ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఉమ్మడి కుటుంబం ఈ సీరియల్లో ఉమ్మడి కుటుంబం విశిష్టత, ఉమ్మడి కుటుంబం సభ్యుల మధ్య అనుబంధం, ప్రేమ, బాధ్యతలు, అనురాగాలను కొత్తకోణంలో ఈ నెల 4వ తేదీ సోమవారం నుంచి ప్రసారమవుతుందని తెలిపారు.

## జనసేన కార్యాలయం దగ్ధం

గోపాలపట్నం, నవంబరు 1, ప్రభాతవార్త



సా నిక ఇందిరానగర్‌లో వున్న జనసేన కార్యాలయం శుక్రవారం దగ్ధమయ్యింది. మూసి వున్న కార్యాలయం నుంచి పొగలు రావడాన్ని గమనించిన స్థానికులు పట్టర్‌ను తొలగించి మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే పి.గణబాబు సంఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ సిబ్బందికి సమాచారమందించారు. దీంతో అక్కడికి చేరుకున్న మల్కాపురం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా దుర్ఘటన చోటుచేసుకుని వుండొచ్చన్న భావనలు వెలువడుతున్నాయి.

## జీర్ణక్రియను మెరుగుపర్చే సాంప్రదాయ ఆయుర్వేద కషాయం

జగదాంబ,నవంబర్ 1,ప్రభాతవార్త

దీపావళి సీజన్‌లో ఉపయోగించే ప్రముఖ ఆయుర్వేద కషాయం దీపావళి లేహ్యం దీపావళి సందర్భంగా విభిన్న రకాల స్వీట్లు, ఫలహారాలతో సంతోషంగా పండుగను జరుపుకుంటున్న మనం తరచుగా జీర్ణక్రియ సంబంధిత సమస్యలతో బాధపడుతుంటామని దీనికి అద్భుతమైన నివారణ అని శ్రీవర్ష ఆయుర్వేద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ గౌతమ్ కృష్ణమూర్తి తెలిపారు.ఈ లేహ్యం ఒక దెంచా ఉదయాన్నే ఖాళీ కడుపుతో తీసుకుంటే మంచిదన్నారు. ఈ లేహ్యం సహజంగా జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు.

# జిల్లాలో 1,46,508 మంది దీపం పథకం-2కు అర్హులు

## 2025మార్చ్ 31 వరకు దరఖాస్తులకు అనుమతి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు,నవంబర్1, ప్రభాతవార్త

: దీపావళి సందర్భంగా దీపం -2 పథకంను ముఖ్య మంత్రి శ్రీకాకుళం జిల్లానుండి ప్రారంభిం చారని, మన జిల్లాలో ఈ పథకం కింద 1,46, 508 మందిని అర్హులుగా గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. శుక్రవారం స్థానిక కాఫీ హౌస్ లో దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ పంపిణీని ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే లబ్దిదారులు ఇ-కేవైసి చేయించుకున్నారని మిగిలినవారందరూ ఇ-కేవైసి చేయించుకోవాలని సూచించారు. ఈ పథకం కింద ప్రతి ఏడాది నాలుగు నెలలకు ఒకసారి చొప్పున మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అంటే సుమారు అర్థ సంవత్సరం వంటకు ఆర్థిక సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపాలని కోరారు. వచ్చే ఏడాది మార్చి 31 వరకు ఉచిత గ్యాస్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హతలు ఉంది మంజూరు కాకపోతే మీ కోసం కార్యక్రమంలో కూడా ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ వివరించారు. గిరిజనులపై ముఖ్యమంత్రికి ప్రత్యేక అభిమానం ఉందని, వారి భవిత కోసం పలు ప్రణాలికలు, పథకాలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ మీకోసం లో రహదారి, తాగు నీటి సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపిన కలెక్టర్ పిఎం జన్ మన్ పథకం కింద రూ 239 కోట్లు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం తరుపున వెంటనే అందుకు తగ్గ మాచింగ్ గ్రాంట్ కు ముఖ్యమంత్రి చొరవతో ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇచ్చిందని కలెక్టర్ ఎలిపారు. అదేవిధంగా ఎన్ఆర్ఇజిఎస్ కింద సుమారు రూ .400 కోట్ల వరకు మూడు ఐటిడిఎల పరిధిలో ఖర్చు చేయవచ్చని, అందులో 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్ కింద వస్తుందని తెలిపారు. ఇప్పటికే రూ.250 కోట్ల విలువైన పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 1200 నివాస ప్రాంతాలలో అన్ని ప్రాంతాలను వాహనాలు తిరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నాలుగు చక్రాల వాహనం, పది ఎకరాల పంట పొలం, భవనం, తదితర ఆరు కేటగిరీల వారికి పథకాలు మంజూరు కావని తెలిపిన కలెక్టర్ దీనదయాళ్ పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంట్ ను 24 వేలమంది నష్ట పోయారని ఉదాహరిస్తూ జేసి అధ్యక్షతన కమిటీ వేసి వాటిపై విచారించి తగు న్యాయం చేస్తామని తెలిపారు. అదేవిధంగా సుమారు 14 వేల మంది ఆదార్ లేని వారిని గుర్తించడం జరిగిందని, వారు ఆధార్ చేయించుకోవాలని తెలిపారు. ఆదార్ ఉన్నప్పటికీ బ్యాంకు ఖాతా, మొబైల్ నంబర్లు అనుసంధానం చేయించుకోక పోవటం వల్ల పథకాలకు దూరం అవుతున్నారని, వారందరూ అనుసంధానం చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో టూరిజం సర్క్యూట్ ఏర్పాటుకు ప్రత్యేక ప్రాజెక్ట్ చేపట్టడానికి ముఖ్యమంత్రి ఆసక్తిగా ఉన్నారని ఆ దిశలో చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. గిరిజన ప్రాంతాలలో పండే ప్రతి పంటకూ కనీస మద్దతు ధరకు అమ్మేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని అందుకు అనుగుణంగా వాటి విలువ పెంచటం, మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం, కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేయడం లాంటి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజనుల చీకటి బతుకులు పారద్రోలి వారి కుటుంబాలలో వెలుగులు నింపే దిశగా ముఖ్యమంత్రి దీపం-2 పథకాన్ని ప్రారంభిం చారని గిరిజనుల కష్టాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఫించన్లను సకాలంలో పంపిణీ చేస్తున్నారని, గృహాలు మంజూరు చేస్తున్నారని, గిరిజనులకు అవసరమైన అన్ని సమకూరుస్తూ సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మనందరమూ తోడ్పాటును అందివ్వాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం ఆర్థిక భారమైనప్పటికీ ఉచిత గ్యాస్ పథకాన్ని ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టారని గుర్తు చేసారు. జిల్లాలో రహదారుల మరమ్మత్తుల కార్యక్రామానికి శనివారం ముఖ్యమంత్రి విజయనగరంలో శంకుస్థాపన చేస్తారని, ఇక నుండి రహదారులు మరమ్మత్తులకు గురైతే వెంటనే మరమ్మత్తు చేయించే అవకాశం ఉంటుందని మాజీ శాసన సభ్యురాలు వివరించారు.

### దూరు శ్యామల కుమారి, లబ్దిదారు

దీపం-2 పథకం చాలా బాగుంది. ఈ పథకం కింద ఉచిత గ్యాస్ పొందడం సంతోషకరం. ముఖ్య మంత్రి మాపై దయతో ఆరు నెలల వరకు ఎటువంటి ఇంధన ఖర్చు లేకుండా వంట చేసుకునే సౌకర్యం కల్పించడం గొప్ప విషయం. ఐతే ఈ పథకం గురించి మారు మూల ప్రాంతాలలో అనేక మందికి తెలియడం లేదు. ఆయా మారుమూల ప్రాంతాలలో కూడా లబ్దిదారులకు పథకం కింద ఉచిత గ్యాస్ అందించాలి. ఎంపిపి రత్నకుమారి, వైస్ ఎంపిపి జి. శివకుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, సర్పంచ్ ఉషారాణి, పౌర సరఫరాల డిఎం గణేష్ కుమార్, జిసిసి డిఎం సింహాచలం, బిఎం వెంకటేష్, గ్యాస్ ఏజన్సీ మేనేజర్ శ్రీనివాస కుమార్, డిటిలు ప్రశాంత్, అప్పలస్వామి పాల్గొన్నారు.

# 1,24,354 పింఛన్ లబ్దిదారులకు రూ.51.80 కోట్ల లబ్ది

## ఫించన్ సద్వినియోగం చేసుకోండి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,నవంబర్1, ప్రభాతవార్త



జిల్లాలో వృద్ధాప్య, వితంతు, ఒంటరి, విభిన్న ప్రతిభావంతులు, సికిల్సెల్ ఎనీమియా భాదితులు తదితర వివిధ రకాల సామాజిక పింఛన్లను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒకటవ తారీఖున లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పంపిణీ చేయడం జరుగు తోందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పాడేరు మండలం లగిసిపల్లి గ్రామంలో సామాజిక పింఛన్ల పంపిణీని ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,24,354 మంది వివిధ రకాల ఫించన్ లబ్దిదారులు ఉన్నారని, వారికి రూ.51,79,56,000లు విడుదలైందని లబ్దిదారులందరికీ వారి ఇంటి వద్దకే ఒకటవ తేదీనే ఫించన్ చెల్లించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసామని, లబ్దిదారులు ఫించన్లను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. శుక్రవారం సాయంత్రం ఏడు గంటల సమయానికి 1,15,680 మంది లబ్దిదారులకు రూ.48,16,88,500లు పంపిణీ చేయడం జరిగిందని అంటే 93.02 శాతం మంది లబ్దిదారులకు నేరుగా వారి వారి ఇంటి వద్దనే ఫించన్లు పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ శఎమ్మెల్యే ఈశ్వరి, డిఆర్డిఎ పిడి వి. మురళి,బొర్రా విజయరాణి,సర్పంచ్ పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు



పాడేరు,నవంబర్1,ప్రభాతవార్త

సామాజిక ఫించన్లు పంపిణీలో వృద్దులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు,విభిన్న ప్రతిభా వంతులకు, సికిల్స్ ల్ ఎనీమియా భాదితుల ఇళ్ళకు స్వయంగా వెళ్లి ఫించన్లు అందించే కార్యక్రమం దేశంలో ఎక్కడా జరగటం లేదని ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాధ్యం అయిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు అన్నారు.శుక్రవారం ఉదయాన్నే వర్తనాపల్లి, కిండంగి, కాడేలి గ్రామాలకు వెళ్లి సామాజిక పింఛన్లను బొర్రా నాగరాజు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సూపర్ సిక్స్ పథకాలు అమలు ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను నాగరాజు వివరించారు.అలాగే ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పై ప్రజల్లో అవగాహన తీసుకు వచ్చారు.ప్రభుత్వ పథకాలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు పిలుపు నిచ్చారు.

# ఉపాధ్యాయుల పదోన్నతికి కమిటీ ఏర్పాటు :

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్



పాడేరు,నవంబర్1, ప్రభాతవార్త

అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడానికి కమిటీ ఏర్పాటు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ ఆదేశించారు. అర్హతలు ఉండే ఎస్జీటీలకు పదోన్నతులకు ఇవ్వడం లేదని పలువురు ఉపాధ్యాయులు ఫిర్యాదు చేయడంతో ప్రాజెక్ట్ అధికారి సానుకూలంగా స్పందించారు. శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలో సంక్షేమ శాఖ, పలువురు సీనియర్ ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులతో కమిటీ వేసి విచారణ చేసి నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. కమిటీ పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించారు. కమిటీ సమర్పించిన నివేదికను పరిశీలించి అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జిత సంచాలకులు ఎల్ రజిని, పలువురు సీనియర్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## దీపం పథకంతో వంటింట్లో వెలుగులు :పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

గోపాలపట్నం, నవంబరు 1, ప్రభాతవార్త



ఎన్నికల వేళ కూటమి ప్రభుత్వం హామి ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా నేడు ప్రారంభించిన దీపం పథకం ప్రతి ఇంటి వంటింటిలో వెలుగులు నింపుతుందని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు పి.గణబాబు అన్నారు. స్థానిక వుడాకాలనీలోని హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన దీపం పథకం కార్యక్రమంలో ఆయన మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేసారు. గణబాబు మాట్లాడుతూ చంద్రబాబు ఏదైతే హామీలనిచ్చారో వాటిని శతశాతం పూర్తి చేస్తారన్నారు. మాట మీద కట్టుబడి వుండి అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తామని తెలిపారు.

### త్వరలోనే పంచగ్రామాల సమస్య పరిష్కారం

సింహాచల దేవస్థానంతో ముడిపడి వున్న పంచగ్రామాలలో ఇప్పటికే భవనాలు నిర్మించుకుని నివాసముంటున్న యాజమానులందరికి త్వరలోనే పరిష్కారం లభిస్తుందని గణబాబు చెప్పారు. ఆయా భూములకు ప్రత్యామ్నాయంగా దేవస్థానంకు ప్రభుత్వ భూములనందిస్తామని, ఈ మేరకు గుర్తింపు కూడా చేపట్టడం జరిగిందన్నారు. ఎవరికైతే ఎస్‌డి నంబర్లు కేటాయించడం జరిగిందో వారందరికి త్వరలోనే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు డి.వెంకటరమేష్, బి.రమణ తదితరులు పాల్గొన్నారు.

# మరో ఇద్దరు పోలీస్ అధికారులపై సీపీ చర్యలు

( విశాఖ క్రైమ్- ప్రభాతవార్త):

మరో ఇద్దరు ఖాకీలపై విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి చర్యలు చేపట్టారు. ఒకరి సస్పెండ్ చేయగా మరొకరిపై శాఖపరమైన చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. ఎం.వి.పి క్రైం పోలీస్ స్టేషన్ లో ఇటీవల ఒక పని మనిషి పట్ల క్రైమ్ పోలీసులు దూకుడుగా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఈ విషయం వెలుగులోకి రావడంతో నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి క్రైం ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ చేపట్టగా ఆరోపణలు వాస్తవమేనని తేలింది. దీంతో ఎం.వి.పి క్రైం పోలీసు స్టేషన్ డి.ఎస్.ఐ ఎన్. జగదీష్‌ని తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేసి, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మేజర్ పి.ఆర్‌కు ఆదేశాలు సీపీ జారీ చేశారు. అదే విధముగా సదరు సంఘటనకు ద్వారకా క్రైమ్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ డి.బంగారు పాపపై కూడా శాఖాపరమైన చర్యల నిమిత్తం మేజర్ పి.ఆర్ కు ఆదేశాలను జారీ చేశారు. కొద్దిరోజుల క్రితం మహారాణి పేట ట్రాఫిక్ పోలీసు స్టేషనుకు చెందిన ఒక ఎస్.ఐ, హెూం గార్డు, రెండవ పట్టణ ట్రాఫిక్ పోలీసు స్టేషనుకు చెందిన ఒక ఎస్.ఐ హెూం గార్డుని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆటోడ్రైవర్ సహాయంతో అక్రమ వసూళ్లకు పాల్పడడంతో ఎం.ఆర్ పేట ట్రాఫిక్ ఎస్.ఐ ఎం.ప్రసాద్, రెండవ పట్టణ ట్రాఫిక్ ఎస్.ఐ షేక్ నజరుద్దీన్ లను, హెూం గార్డులు ఆర్.వెంకట త్రినాథ్, సి.హెచ్ శివ గణేష్ లను విధుల నుండి సీపీ ఆనాడు వారిని సస్పెండ్ చేశారు. శుక్రవారం మరో ఇద్దరిపై కమిషనర్ చర్యలు తీసుకోవడంతో పోలీసు వర్గాల్లో కలకలం సృష్టించింది. ఈ సందర్భంగా సీపీ సిబ్బందినుద్దేశించి మాట్లాడుతూ నగర పోలీసు శాఖలో పని చేసే అధికారులు, సిబ్బంది పూర్తి పారదర్శకంగా తమ విధులు నిర్వర్తించాలని సూచించారు. విధులలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, అధికార దుర్వినియోగానికి పాల్పడిన అవినీతి చేసిన తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగర పోలీసు శాఖలో ఎవరైనా లంచం అడిగినా, తీసుకున్నా వెంటనే 7995095799నంబరుకు తెలియజేయమని, వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందనీ సిపి భాగ్చీ తెలియజేశారు. ఇదిలా ఉండగా పోలీస్ శాఖలో సీపీ తీసుకుంటున్న సంస్కరణలకు ప్రజల నుండి హర్షం వ్యక్తం అవుతుంది.

# విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు క్యాప్టివ్ మైన్స్ కేటాయించి..

విశాఖపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు క్యాప్టిన్ మైన్‌స కేటాయించి ప్రైవేటీకరణ ఆపాలని ద్రవిడ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ కె ఎస్ చలం డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకై కడప స్టీల్ ప్లాంట్ సాధనకై డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ఉదయం విద్యార్థి సంఘాలచే రాష్ట్ర విద్యార్థి కన్వెన్షన్ సభ జరిగింది. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ప్రసంగిస్తూ 27లక్ష కోట్లు దేశం జాతీయ ఆదాయమని షేర్ మార్కెట్లో ఆదాని ఎంత మోసం చేస్తున్నారో ఎడెన్ బర్గ్ చెప్పినంత వరకు తెలియక పోవడం దారుణం అన్నారు. స్విగ్గీ ఓలా షేర్ మార్కెట్‌కి వెళ్ళొచ్చట గాని స్టీల్‌ప్లాంట్ షేర్ మార్కెట్లో పెట్టకూడదని నష్టాల్లో ఉందని కేంద్రం ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. స్టీల్ ఆథారిటీ ఇండియాల్లోకి స్టీల్ ప్లాంట్ నుచేర్చాలని స్పష్టం చేశారు. 15లక్షల కోట్ల రూపాయలు ఆంధ్ర ఆదాయం అని, ఉత్తరాంధ్ర నుంచి రూ.5 లక్షల కోట్లకు పైగా ఆదాయం వస్తుందని ఇందులో స్టీల్ ప్లాంట్ ఆదాయం ప్రధానమని వివరించారు. తెలుగు ప్రజల హక్కు స్టీల్ ప్లాంట్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలు స్టీల్ ప్లాంట్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలు స్టీల్‌ప్లాంట్ విషయంలో పోరాటాన్ని జాతీయ ప్రైవేటీకరణ ఆగుతొందని స్పష్టం చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీలే ఎక్కువమంది పనిచేస్తున్నారని వారి ఉపాధి కోసం అయినా స్టీల్ ప్లాంట్ దేశంలోనే ప్రథమ స్దానంలో ఉంటుందని స్పష్టం చేవారు అనంతరం ముఖ్య అతిథి కొల్లా రాఘవులు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ రక్షణకై విద్యార్థులందరూ సమావేశం కావడం అభినందించదగ్గ విషయం అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ని ఎందుకు కాపాడుకోవాలో సోషల్ మీడియాలో అందరికీ షేర్ చేయండి అని ఆయన కోరారు. దేశంలోనే ప్రజలతో సంబంధం ఉన్న స్టీల్‌ప్లాంట్ విశాఖ స్టీల్ ప్లాంట్ అన్నారు స్టీల్ ప్లాంట్ కోసం ప్రజలు పోరాటం చేశారన్నారు. 1983నుంచి స్టీల్ ప్లాంట్ కోసం పోరాటం చేశారని 1971లో పార్లమెంట్ చట్టం చేశారన్నారు. తమిళనాడుకు చందన్ సుబ్రహ్మన్యం విశాఖలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని మొదటి ప్రపోజల్ చేశారని గుర్తు చేశారు. ఆనాడు బాల బహదూర్ శాస్త్రి కూడా మద్దతు పలికారన్నారు. సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్ నర్సింగరావు అయోధ్యరామ్ ఎస్ఎఫ్ఐ సిఐఎస్ఎఫ్ పిడిఎస్యు పిడిఎస్ఓ, ఏబిఎస్ఎ , ఏఐడీఎస్ ఓ డివైఎఫ్ఐ, అనేక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# డాటా సేవలరంగ పెట్టుబడులకు..

విశాఖపట్నం,(అల్లిపురం) నవంబర్ 1, ప్రభాతవార్త

సేల్స్ ఫోర్స్ ప్రెసిడెంట్ శ్రీని తల్లాప్రగడ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ రాగినేనితో రాష్ట్ర విద్య, ఐటి ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలను మంత్రి వారికి వివరించారు. సేల్స్ ఫోర్స్ కార్యకలాపాల గురించి వారు వివరిస్తూ సేల్స్ ఫోర్స్ కంపెనీ కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ క్లౌడ్ ఆధారిత సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్‌గా ఉంది. కస్టమర్ ఇంటరాక్షన్ లు సేల్స్ అండ్ సర్వీస్ ఆపరేషన్లను నిర్వహించడానికి సాధికారిత కల్పించే సాధనాలను సరఫరా చేస్తుంది. సేల్స్ ఫోర్స్ కస్టమర్ 360, ఐన్‌స్టీన్ ఎఐ వంటి ఆవిష్కరణలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యాన్ని పొందాయి. క్లౌడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, క్లౌడ్ కంప్యూటింగ్ ఆఫ్ డేటెడ్ అప్లికేషన్స్‌లో సేల్స్ పోర్స్ పురోభివృద్ధి సాధిస్తోంది ఈ ఏడాది అక్టోబర్‌నాటికి సేల్స్ ఫోర్స్ మార్కెట్ క్యాప్ 224.14బిలియన్ డాలర్లు ఉండగా ఆదాయం 36.46 బిలియన్ డాలర్లుగా నమోదైందని సేల్స్, ఫోర్‌స ప్రెసిడెంట్ శ్రీని తల్లాప్రగడ, వైస్ ప్రెసిడెంట్ రమేష్ రాగినేని తెలిపారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఇ-గవర్నెన్స్ పబ్లిక్ సెక్టార్ లలో ఎఐ, క్లౌడ్ టెక్నాలజీలను సమర్ధవంతంగా వినియోగించాలన్నది మా లక్ష్యం రాష్ట్ర వ్యాప్తంగా సిఆర్ఎం సొల్యూషన్‌లు, ఎఐ డ్రైవెన్‌పబ్లిక్ సర్వీసెస్ స్మార్ట్ సిటీ కార్యక్రమాలను అమలు చేయడానికి ఒక సేల్స్ ఫోర్స్ సహకారాన్ని కోరుతున్నాం డాటా సేవల రంగానికి అనువైన వాతావరణ కలిగిన విశాఖపట్నంలో ఆర్ అండ్ డి సెంటర్ ను ఏర్పాటుచేయండి గ్లోబల్ టెక్ హబ్‌గా మారబోతున్న ఎపీలో సేల్స్‌ఫోర్స్ క్లౌడ్ ఫ్లాట్‌ఫారమ్ లు ఎఐ సొల్యూషన్లను సమగ్రపరచడం వంటి సేవలు మాకు ఉపకరిస్తాయి.ఎపిలో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాధనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సేల్స్ ఫోర్స్ ఉన్నతాధికారులు తెలిపారు.

## ఘనంగా సుంకర ఆళ్వార్‌దాస్ జయంతి

మధురవాడ, నవంబర్ 1, ప్రభాతవార్త



స్వర్గీయ సుంకర అళ్వార్ దాస్ జయంతి సందర్భంగా శుక్రవారం అధ్యక్షురాలు జ్యోతి కమల ట్రెజరీ విజయలక్ష్మీ పాల్గొని ఆయన చేసిన సేవాలు కొనియాడారు. అనంతరం వాకింగ్ కాంపిటీషన్లో గెలిచిన వారికి బహుమతి ఇవ్వడం జరిగింది. జయహో అల్వార్‌దాస్ అనే నినాదంతో సభ ముగిసింది. అధ్యక్షురాలు జ్యోతి క్లబ్ కమల పీఎం పాలెం వనిత వాకర్స్ క్లబ్ ఆరోగ్యమే మహాభాగ్యం పై అవగాహన కలి ్పంచిన దివంగత మహానేతకు జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెల్లాలని పిలుపునిచ్చారు.



## ఎస్‌బిఐ బ్రాంచ్‌లో అగ్నిప్రమాదం

విశాఖపట్నం, నవంబర్ 1 ప్రభాతవార్త

ఎస్‌బిఐ బ్రాంచ్ కార్యాయలంలో గురువారం అగ్నిప్రమాదం జరిగింది. పాత జైల్‌రోడ్డు లో గల ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ లో నుండి పొగలు రావడంతో అగ్ని ప్రమాదం జరిగిందని స్థానికులు గుర్తించి పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీపావళి పండుగ కావడంతో కార్యాలయం సెలవు కావడంతో ఎవరూసిబ్బంది విధులకు హాజరు కాలేదు పోలీసులు కార్యాలయం షెటర్ తాళ్ళాలు విరగొట్టి అద్దాలు పగల గొట్టారు అనంతరం లోపల మంటలు అగ్నిమాపక సిబ్బంది అదుపులో తీసుకున్నారు. దీంతో బారీ ఆస్తి నష్టం జరగకుండా కాపాడగలిగారు. మంటలు చలరేగటానికి కారణాలు తెలియాల్సి తెలియాల్సి ఉంది. ఎంవిపి కాలనీలో గల లిటిల్ ఎంజెల్ పాఠశాల వద్ద గల ఒక ప్రైవేట్ బిల్డింగ్‌లో కూడా మంటలు వ్యాపించాయి. స్థానికులు సమాచారం అందించడంతో అగ్నిమాపకసిబ్బంది సకాలంలో చేరకొని మంటలు అదుపుచేసారు.

## 10వ వార్డులో జోరుగా సభ్యత్వ నమోదు

ఆరిలోవ, నవంబర్ 1, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం పరిధిలోగల 10వ వార్డు బిఎన్‌ఆర్ నగర్ 1, 2 లో స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాలు మేరకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు బలగ సుధాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సభ్యత్వం పొందటం వలన ప్రమాదవశాత్తు ఎక్సిడెంట్ జరిగినా యెడల మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 10వేల ఇస్తారని, భీమా క్రింద 5 లక్షలు ఇన్సూరెన్స్‌తో పాటు విద్య, వైద్యం ఖర్చులు సభ్యత్వం ఉన్నవారికి వర్తిస్తుందన్నారు. అర్హులందరూ సభ్యత్వం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కేతా సత్యనారాయణ, సామంతుల కొండమ్మ, మాణిక్యాలరావు, రామచంద్రరావు, తవిటి నాయుడు, కళావతి తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాములకు మండలకాలం అన్నదానం

ఆరిలోవ, నవంబర్ 1, ప్రభాతవార్త

ఆరిలోవ శ్రీకాంత్‌నగర్ లే-అవుట్‌లో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో విగ్నేశ్వర అయ్యప్ప సేవ పీఠం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాలధారణ ధరించిన స్వాములకు మండలకాలం అన్నదానం కార్యక్రమాన్ని శుక్రవారం నుండి ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అన్నదానం కార్యక్రమానికి ఆర్థికంగా విగ్నేశ్వర అయ్యప్ప సేవ పీఠం మరియు ఆంధ్ర యూనివర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ నరసింహా దేవర రామకృష్ణతో పాటు పలువురు దాతలు సహాయంతో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి రోజు సుమారు 200 మంది అయ్యప్ప స్వాములకు, భవానిలకు ప్రసాదం అందించనున్నట్లు తెలిపారు.

# చంద్రబాబుకు సాదర స్వాగతం

గోపాలపట్నం, నవంబరు 1, ప్రభాతవార్త

శ్రీకాకుళంలో చేపట్టే కార్యక్రమాలకు హాజరయ్యేందుకు శుక్రవారం విశాఖ విమానాశ్రయంలో ట్రాన్సిట్ హాల్ట్ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును స్థానిక ఎమ్మెల్యే పి.గణబాబు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా స్థానిక రాజకీయాలతో పాటు నియోజకవర్గ పరిదిలో చేపడుతున్న కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టబోయే పథకాలను వివరించారు.



# ఆటో మొబైల్ షాప్‌లో అగ్ని ప్రమాదం .. 60 లక్షల ఆస్థినష్టం

**చీపురుపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త**



పట్టణ ప్రధాన కేంద్రంలోని ఆంజనేయపురం ప్రాంతంలో ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న మాధురి ఆటోమొబైల్స్ షాపులో దీపావళి రోజున రాత్రి పది గంటల సమయంలో బారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిందని అగ్నిమాపక అధికారులు నిర్ధారించారు. మారుతి ఆటోమొబైల్స్‌షాపులో బారీ అగ్ని ప్రమాదం సంభవించి సుమారు 60 లక్షల రూపాయల మేరకు ఆస్తి నష్టం వాటిల్లింది. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే చీపురుపల్లి అగ్కి ప్రమాద అధికారి హేమసుందర్ సారథ్యంలో అగ్నిమాపక సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే జరిగిపోవాలిసన నష్టం జరిగిపోయిందని షాపు యజమాని గెంబలి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల బ్యాంకు రుణాలు తీసుకుని ఆటో మొబైల్ షాపులో పూర్తిస్థాయిలో సామాగ్రిని నిల్వ చేశానని బాధితుడు శ్రీనివాసరావు వివరించారు. పుట్టుకతో అంగవైకల ం అయినప్పటికీ రెండు కాళ్లు లేకపోయినా స్వశక్తితో స్వయం ఉపాధి సంపాదించుకుంటున్న తనకు ఈ అగ్ని ప్రమాదం వల్ల జీవనోపాధి కోల్పోయామంటూ బాధితుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు చీపురుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశానని బాదితుడు వివరించారు. వైఎస్సార్‌సిపి జిల్లా పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు శుక్రవారం నాడు సంఘటన స్థలానికి చేరుకుని బాధితునికి పరామర్శించారు. అంగవైకల్యంతో పాటు ఉన్న ఉపాధిని కూడా కోల్పోయిన తనను ఆదుకోవాలని ఈ సందర్భంగా శ్రీనివాసరావు కోరారు.

# పరిశ్రమలు ఎప్పుడు స్థాపిస్తారు : ఎమ్మెల్సీ రఘురాజు

**శృంగవరపుకోట, నవంబర్ 1 ప్రభాతవార్త**



బొడ్డవర ప్రాంతంలో పరిశ్రమలు ఎప్పుడు స్థాపిస్తారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు జిందాల్ యాజమన్యాన్ని ప్రశ్నించారు. శుక్రవారం మండలంలోని బొడ్డవర ఎమ్మెల్సీ రఘురాజు నివాసంలో జిందాల్ పరిశ్రమ ఏర్పాటుకు భూములు ఇచ్చిన భూ నిర్వాసిత రైతలతో ఎమ్మెల్సీ రఘురాజు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ 2007లో బొడ్డవర ప్రాంతంలో జిందాల్ సంస్థకు అల్యూమినిం పరిశ్రమ ఏర్పాటు కోసం ఇటు డీపట్టా అటు జిరాయితీ రైతులు కలిసి సుమారు 1200 ఎకరాలు ఇచ్చామని అయితే నేటికీ 16 సంవత్సరాలు అవుతున్నా పరిశ్రమ ఏర్పాటు చేయలేదన్నారు. భూములు కోల్పోఇన రైతులకు ఉద్యోగాలు లేవని, పేర్లు కూడా గతంలో ఆనుకున్న విధంగా చెల్లిచంలేదన్నారు. రైతుల పట్ల జిందాల్ యాజమాన్యం నిరంకుశ వైఖరి అవలభించడం సరికాదన్నారు. ప్రతిసారి జిందాల్ యాజమాన్యం పరిశ్రమలు త్వరలో ఏర్పాటు చేస్తామని రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెబుతున్నారనే తప్పా ఇంతవరకు ఒక్క పరిశ్రమ కూడా నిర్మించలేదన్నారు. అంతేకాకుండా పరిశ్రమ నిర్మాణానికి తీసుకున్న భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా జరుగుతుందని ఇది ఎంత వరకు సమంజసమన్నారు. ఈ విషయాన్ని ఐటి మంత్రి లోకేష్ జిల్లా మంత్రి శ్రీనివాస్, ఎమ్మెల్యే లలితకుమారి దృష్టికి తీసుకెళ్ళామన్నారు. ఈ కార్యక్రమంలో భూములు కోల్పోయిన బొడ్డవర, ముషిడిపల్లి, కిల్తంపాలెం, పెదఖండేపల్లి పంచాయతీలకు సంబందించిన రైతులు పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమ్మ సంబరాలు

**రామభద్రపురం, నవంబర్ 1 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో కూరాకుల వీధిలో ఘనంగా నందమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ నందమ్మ సంబరాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం గౌరి పౌర్ణమి రోజున కూరకాల కులస్తులు నందమ్మను తీసుకొచ్చి 13 రోజుల పూజలు అతి వైభవంగా నిర్వహిస్తారు. నందమ్మను ఆనుపోసత్సం రోజున సాంస్కృతిక కార్యక్రమాలు జరిపి తప్పెడు గుళ్ళు, కోలాటాలు, బిందెల డ్యాన్స్ మందుగుండు సామాగ్రి అతి వైభవంగా ఊరేగిస్తారు. మామిడి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సముద్రంలో గల్లంతైన యువకుడు

**భోగాపురం, నవంబర్ 1 ప్రభాతవార్త :**

మండలంలోని కంద్రాజుపాలెంకు చెందిన మత్స్యకార యువకుడైన జి.దానయ్య దీపావళి శెలవు రోజు కావడంతో సముద్రంలోకి స్నానానికి వెళ్లి గల్లంతయ్యాడు. ఈ సమాచారం అందగానే నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాచారం అందించి గాలింపు చర్యలు చేపట్టారు. అలాగే మెరైన్ సహాయం నిమిత్తం కలెక్టర్‌తో కూడా మాట్లాడారు. గల్లంతైన యువకుడు 24 గంటలు గడుస్తున్నా కూడా ఆచూకీ దొరకకపోవడంతో శుక్రవారం ఎమార్వో, ఎంపిడిఓ మిగతా యంత్రాంగంతో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి వాళ్లని ఓదార్చి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని వాళ్లకు ధైర్యం చెప్పారు.

# పాచలవలసలో పూడికతీత పనులు

**దత్తిరాజేరు, నవంబర్ 1 ప్రభాతవార్త**



మండల పరిధిలోని పాచలవలస గ్రామంలో పూడికతీత పనులు చేపట్టడం జరిగిందని మాజీ సర్పంచ్ సుమళ వెంకటప్పలనాయుడు తెలిపారు. శుక్రవారం కాలువలలో ఉన్న చెత్తను తీయించి ట్రాక్టర్ ద్వారా చెత్త సంపద కేంద్రానికి తరలించామన్నారు. కాలువల్లో దోమలు చేరకుండా దోమల మందులు ట్యాంకుతో కొట్టించి బ్లీచింగ్ చల్లి క్లోరినేషన్ చేసి గ్రామంలో ఎక్కడ చెత్త లేకుండా శుభ్రం చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భర్త పాలూరి అప్పారావు పాల్గొన్నారు.

# జానపద పాటలకు కేరాఫ్ 'చందు'

## గాయకుడిగా, ఈవెంట్ మేనేజర్‌గా గుర్తింపు -జానపదాలను పల్లెలకు తీసుకువెళ్లేందుకు కృషి -కళాకారులకు ఉపాధి కల్పనే లక్ష్యం

**నెల్లిమర్ల,నవంబరు 1 ప్రభాతవార్త**



విజయనగరం జిల్లా సరిహద్దు గ్రామం అది. జిల్లాకు తూర్పు ముఖద్వారం ఆ గ్రామం. అదే నెల్లిమర్ల మండలం వల్లూరు గ్రామం.ఆ గ్రామానికి చెందిన జానపద కళాకారుడు,గాయకుడు మల్లపురెడ్డి చంద్రశేఖర్ అలియాస్ చందు ఇటీవల కాలంలో జానపద పాటలకు చిరునామాగా మారాడు. ప్రత్యేక కార్యక్రమాల్లోనూ, వేడుకలు,ఉత ్సవాల సమయంలోనూ ఆయన తన జానపద గాయకుడి కళతో ఆహుతులను, ప్రధానంగా గ్రామీణ ప్రజలను మానసికంగా ఆహ్లాదపరచడమే కాకుండా తాను ఏర్పాటు చేసిన 'చందు ఎ టు జెడ్ ఈవెంట్స్' బ్యానర్‌పై నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ఎంతో మంది వర్ధమాన కళాకారులకు, గాయకులకు ఉపాధి కూడా కల్పిస్తున్నాడు. విద్యార్థి దశ నుంచే గాయక కళపై మక్కువ పెంచుకున్న చంద్రశేఖర్ ఒక పక్క కుటుంబ బాధ్యతను మోసేందుకు అరబిందో ఫార్మాలో గత 13 సంవత్సరాల నుంచి కెమిస్ట్ గా పనిచేస్తూనే పండుగలు, పబ్బాలు జరుగుతున్నప్పుడు తన స్వంత బ్యానర్ 'చందు ఎ టు జెడ్ ఈవెంట్స్'పై జానపద గేయాల కచేరీ (ఆర్కెస్ట్రా)లు నిర్వహించడం ప్రవృత్తిగా పెట్టుకున్నాడు.జానపద గేయాల గీతాలాపనలో తన దంటూ మార్క్ చూపించి జానపద గేయాల అభిమానుల మనసు దోచుకోవడంతో ఇటీవల కాలంలో చంద్రశేఖర్ అలియాస్ చందు ఈ ప్రాంతంలో పాపులర్ అయ్యాడు. అంతే కాకుండా విజయనగరం జిల్లాతో పాటు శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో కూడా తరచూ జానపద కచేరీలు నిర్వహిస్తూ ఎంతో మంది నుంచి ప్రశంసలు అందుకున్నాడు.సత్కారాలు కూడా పొందాడు. కొన్ని సార్లు ప్రఖ్యాత జబ్బర్దస్థ్ కళాకారులతో కూడా కలిసి ప్రోగ్రామ్‌లు నిర్వహించడంతో చందు ఖ్యాతి మరింత పెరిగింది.అలాగే తను ఉద్యోగం చేస్తున్న ఫార్మ కంపెనీలో కార్మికులకు, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి పలు పాటలు పాడి వారికి అవగాహన కలిస్తూ కంపెనీ ఉన్నత స్థాయి యాజమాన్య ప్రతినిధులు, ఉన్నతాధికారులతో కూడా ప్రశంసలు అందుకున్నాడు. వల్లూరుకు చెందిన సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన చందు కు తల్లిదండ్రులు సీతారామయ్య , కుమారి మొదటి నుంచి ప్రోత్సాహం ఇస్తూనే ఉన్నారు. వారితో పాటు సతీమణి తులసి, సోదరులు హరిప్రసాద్ , అశోక్ బాబు కూడా వెన్నుతట్టి ముందుకు నడిపించడంతో జానపద కళ పూర్వ వైభవానికి చందు తన స్థాయికి తగిన విధంగా కృషిచేస్తున్నాడు. చందు కళా నైపుణ్యంతో వల్లూరు గ్రామ ఖ్యాతి దశ దిశలా వ్యాప్తిచెందుతుండడంతో ఆ గ్రామ పెద్దలు టిడిపి సీనియర్ నాయకుడు, ఆ పార్టీ విశాఖ జిల్లా ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు మాజీ ఎంపిపి సువ్వాడ వనజాక్షి, పార్టీ నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, గ్రామ పెద్దలు పంచాది జగన్నాధం, లెంక సన్యాసిరావు, పంచాది సూరినాయుడు మాస్టారు తదితరులు చందును అనునిత్యం వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ అలియాస్ చందు 'ప్రభాతవార్త' విలేఖరితో మాట్లాడుతూ జానపదాలను పల్లె ప్రజలకు చేరవేయడమే తన లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. అలాగే ఎంతో మంది వర్ధమాన కళాకారులు ఉన్నారని, వారికందరికి ఈ కార్యక్రమాల ద్వారా ఉపాధి కల్పించడమే తన ధ్యేయమని స్పష్టం చేశారు. బెస్టాఫ్ లక్ చందు.

# నరవ గ్రామంలో పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి కొండపల్లి

**విజయనగరం (గంట్యాడ), నవంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి**



గంట్యాడ మండలం నరవ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం ఉదయం ప్రారంభించారు. దివ్యాంగులు, వృద్దులు, వితంతువులకు ఆయన స్వయంగా పింఛన్లను పంపిణీ చేశారు. మంత్రి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ప్రజలతో మమేకమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గత ఐదేళ్ళలో అప్పటి ప్రభుత్వం ప్రజా సమస్యలను ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. గత ప్రభుత్వం గ్రామంలో ఒక్క రహదారిని గాని, కాలువను గాని నిర్మించలేదన్నారు. పారిశుద్యాన్ని సైతం విస్మరించారని, గ్రామాలు పూర్తిగా భద్రతో నిండిపోయాయని చెప్పారు. ప్రజలు తమ దృష్టికి తెచ్చి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తాగునీటి సమస్యను పరష్కరిస్తామన్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు గ్రామంలో రహదారులు, కాలువలు నిర్మాణానికి ప్రతిపాదన పంపించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పి.డి ఎ.కల్యాణ చక్రవర్తి, ఇతర మండల స్థాయి అధికారులు, టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్

**బలిజిపేట, నవంబర్ 1 ప్రభాతవార్త :**



మండలంలోని పలగర గ్రామంలో ఈశ్వర్ హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ వద్ద దీపావళికి ప్రకటించి దీపం పథకాన్ని శుక్రవారం కూటమి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు నాయుడు పింకు వేణునాయుడు, తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, జనసేన పారీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ అధ్యక్షుడు పింకు వేణునాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 140 రోజులు కావస్తున్నా ఇచ్చిన హామీల్లో భాగంగా మొదటిగా ప్రభుత్వం ఏర్పాటు చేసి మొదటి సంతకం డిఎస్సీపై చేసిందన్నారు. రెండో సంతకం పింఛన్‌పై సంతకం చేసిందన్నారు. ఇచ్చిన హామీల్లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు అమలు చేసినందుకు ఆనందంగా ఉందని తెలిపారు. టీడీపీ పార్టీ కార్యకర్తలు, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దీపం-2 పథకంతో పేదల ఇళ్లలో వెలుగు మంత్రి

**సాలూరు, నవంబర్ 1 ప్రభాతవార్త**



సీఎం చంద్రబాబు నాడు మహిళలకు కట్టెల పొయ్యి నుంచి కష్టాలు తొలగించడాన్ని ఉచిత గ్యాస్ పథకం పెడితే నేడు పెరిగిన గ్యాస్ ధరల నుంచి ఊరట కలిగించడానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఉచిత దీపం పథకం 2 కార్యక్రమాలు నిర్వమించగా మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ఉచిత గ్యాస్ పంపిణీ లాంచణంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ప్రభుత్వం ఈ పథకం ద్వారా నాలుగు నెలలకు ఒకసారి ఉచితంగా గ్యాస్‌ను లబ్దిదారులకు అందిస్తుందని అలాగే రెండు రోజులలో వారి ఖాతాలో సొమ్ము జమ అవుతుందన్నారు. ఎన్నికల్లో మహిళలకు ఉచితంగా గ్యాస్ ఇస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందరం కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. అనంతరం 24వ వార్డులో ఇంటింటికి వెళ్ళి మహిళలకు ఉచిత దీపం 2 సిలిండర్లును మంత్రి చేతుల మీదుగా అందించారు. ఎమ్మార్వో ఎన్వి రమణ, కమిషనర్ సత్యనారాయణ, శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ వెంకట్రావు, ప్రకాష్, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం

**కురుపాం, నవంబర్ 1 ప్రభాతవార్త**



కురుపాం నియోజకవర్గం కురుపాం మండల కేంద్రంలో మండల కన్వీనర్ కలిశెట్టి కొండయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ చిత్రపటాలకు శుక్రవారం పాలాభిశేఖం చేశారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ నాడు దీపం 1 0, నేడు దీపం 2 0 నాడు, తన తల్లి కట్టెల పొయ్యితో పడుతున్న కష్టం చూసి రాష్ట్రంలో ఏ తల్లి కూడా ఇబ్బంది పడకూడదని దీపం పథకం ద్వారా ఇంటింటి గ్యాస్ ఉండేలా పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. నేడు 25 ఏళ్ల తరువాత అయిన సంకల్పం నెరవేరి ప్రతి ఇంట్లో గ్యాస్ ఉంది గ్యాస్ ధరలు అధికంగా ఉంటంతో పేద ప్రజలకు ఊరటనిచ్చేలా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తూ దీపం 2 పథకాన్ని నేటి నుంచి ప్రారంభించారన్నారు. చంద్రబాబు ఏన్నాళ్లయినా ఆయన సంకల్పం కాలానికి తగ్గటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని, పేదలకు అండగా నిలవాలనే కూటమి ప్రభుత్వం ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలా రంజిత్‌కుమార్, మాజీ ఎంపిపి రమణమూర్తి, చందక రామకృష్ణ, జనసేన మండల అధ్యక్షుడు వంశీ, సి.ఎస్.సి కమిటీ సభ్యుడు ఆకుల రమేష్, బోటు గౌరి, టిడీపీ నాయకులు సుకేష్‌పండా, చంటి, సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోషకాహారంపై మరింత అవగాహన కల్పించాలి

**గరుగుబిల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త :**



గర్భిణీలు బాలింతల్లో రక్తహీనత నివారణే ప్రభుత్వ ధ్యేయమని ఈ మేరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారం విధిగా తీసుకునేలా అంగన్వాడీ కార్యకర్లఉ కృషిచ ఏయాల్సిన ఉందని మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాకరరావు అన్నారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం 2 శుక్రవారం మండల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలచే పలు పాటలను పాడించారు. అనంతరం ప్రత్యేక అధికారి ప్రభాకరరావు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యాబోదన చేయాల్సి ఉందని పేర్కొన్నారు. పౌష్టికాహారంపై గర్భిణీలు, బాలింతలకు, ఇటు అంగన్వాడీ సిబ్బంది పశువైద్య సిబ్బంది పూర్తిస్థాయి అవగాహన కల్పించిందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరషత్ అభివృద్ధి అదికారిణి జి.పైడితల్లి, ఈవోపిఆర్‌డి ఎల .గోపాలరావు, ఎంపిడివో కార్యాలయం ఏవో నాలి అర్జునరావు, గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పూడి మన్మధరావు, తదితరులు పాల్గొన్నారు.

# కెజిహెచ్‌లో చికిత్స పొదుతున్న రోగికి పెన్షన్ అందజేసిన డిఎ

**లక్కవరపుకోట, నవంబర్ 1 ప్రభాతవార్త :**



మండలంలోని రంగరాయపురం గ్రామ పంచాయతీకి చెందిన సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ కొట్యాడ శ్రీనివాసరావు విశాఖపట్నంలో ఉనన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గ్రామానికి చెందిన బొబ్బిలి చిన దేముడు వారం రోజులు నుంచి చికిత్స పొందుతున్నారు. ఇది తెలుసుకున్న డిజిటల్ అసిస్టెంట్ విశాఖపట్నం ఆసుపత్రికి వెళ్ళి పింఛను అందించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు శ్రీనివాస్ చేసిన పనిని అభినందించారు.

# అభివృద్ధికి చిరునామా కూటమి ప్రభుత్వం

**పాచిపెంట, నవంబర్ 1 ప్రభాతవార్త :**



సంక్షేమానికి అభివృద్ధికి చిరునామా కూటమి ప్రభుత్వమని రాష్ట్ర శిశు,సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. గురువునాయుడు పేట గ్రామాల నుంచి పూడి, పాంచాలి నుంచి కొత్తవలస గ్రామాలకు రహదారి నిర్మాణానికి సర్పంచ్ జి.యుగంధర్ ఆధ్వర్యంలో మంత్రి భూమి పూజ చేశారు. పాంచాల్లో భూమి పూజ నిర్వహించిన అనంతరం గురువునాయుడుపేట పల్లె పండుగ సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం గురువునాయుడుపేట దేశం పార్టీ సీనియర్ నాయకులు కోరిపిల్లి సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రజా దర్బార్ ద్వారా తక్షణ చర్యలు చేపట్టి వాటి పరిష్కారానమే ధ్యేయంగా సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పని చేస్తున్నారని వారి అడుగు జాబల్లో మేము నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో మంత్రులు అందరూ పని చేస్తున్నారని ఆమె అన్నారు. మండలంలో పాంచాలి నుంచి కొత్తవలసకు, పాంచాలి నుంచి కూనబందవలస రెండు కోట్లు చొప్పున రహదారి నిర్మాణం, గురువునాయుడుపేట నుంచి పూడి రోడ్డుకి మరమ్మతులకు 60 లక్షలు రూపాయలు మంజూరచేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పి.ప్రసాద్‌బాబు, రాష్ట్ర టడీపీ కార్యదర్శి ఎం.సూర్యనారాయణ, పాంచాలి సర్పంచ్ డి.యుగందర్, పాచిపెంట ఎంపిటిసి ఉమామహేశ్వరరావు, మండల సీనియర్ టీడీపీ నాయకులు పూసర్ల నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# ఉపాధ్యాయుడు శివాజీ మృతికి పలువురు సంతాపం

**గరివిడి, నవంబర్ 1 ప్రభాతవార్త :**



ఉపాధ్యాయుడు పెద్దింటి శివాజీ ఆకస్మిక మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేసి ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతి తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధత, అంకితభావంతో పని చేసి ఆకస్మికంగా మృతి చెందడం పట్ల గరివిడి మండలం జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఎస్.ఎస్.ఎస్ డైరెక్టర్ వాకాడ గోపి, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గొర్లె పద్మావతి తదితరులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఉపాధ్యాయులు శివాజీతో తమ అనుబందాన్ని పంచుకుని తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆకస్మికంగా శివజాఈ మృతి చెందడం బాధాకరమని వారన్నారు.

# ఫించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేబినాయన

**బొబ్బిలి, నవంబర్ 1 ప్రభాతవార్త :**



ఫింఛన్లు పంపిణీ ఎమ్మెల్యే బేబినాయన చేతులు మీదుగా పంపిణీ చేశారు. నవంబర్ 1వతేదీన బొబ్బిలి పట్టణంలో దావాలవీధిలో ఎమ్మెల్యే చేతులు మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం మండలంలో గొర్లె సీతారాంపురంలో సర్పంచ్ గొర్లె ఈశ్వర ప్రసాద్, ఎమ్మెల్యే బేబినాయన చేతులుమీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. సర్వవర్ కొంతసేపు మొరాయించడంతో పింఛన్లు పంపణీ నిలిచి పోయందని అందరకు అందుతాయని ఎవరు అదౌర్యపడవద్దని భరోషా ఇచ్చిరు. వీరితోపాటు ఎంపిడిఓరవికుమార్, ఇఓఆర్‌డి అల్లు భాస్కరరావు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దీపం 2 దీపావళి కానుక అందజేసిన బేబినాయన

**బొబ్బిలి, నవంబర్ 1 ప్రభాతవార్త**



ప్రభుత్వ సూపర్ సిక్స్‌లో బాగగంగా మహిళలకు దీపం 2 పదకం అందజేసిన స్థానిక ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు ఆద్వర్యం స్థానిక తాహశీల్దార్ కార్యాయలంలో ధీపం 2లో సిలెండర్లు అందజేసారు. ఈకార్యక్రమం నియోజకవర్గం స్థాయిలో నిర్వహించారు. ప్రభుత్వం తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతీ ఒక్కరకు ఈపధకం వర్తిస్థాదని అన్నారు. నియోజక వర్గంలో బొబ్బిలిలో 35954 తెల్లరేషన్‌కార్డులు, బాడంగి 14813,రామబంద్రపురం 15328, తెర్లాం18742 కార్డులు ఉన్నాయనిఅన్నారు.మొత్తం 84837 తెల్లరేషన్‌కార్డులు ఉన్నాయని అన్నారు. అర్హులందరకు సంక్షేమ పదకాలు అందజేయడం ప్రభుత్వలక్ష్యమని అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అల్లాడ బాస్కరరావు,చింతల రామకృష్ణ, తాహశీల్దార్ ఎం శ్రీను,డిటి ఎంపిడిఓ రవికుమార్, బాడంగి డిటి స్వర్ణలత అన్నిమండాలకు చెందిన అధికార్లు పాల్గొన్నారు. గ్యాస్ ఏజెసీడీలర్ జలగం ప్రసాదురావు మాట్లాడుతూ మీకు అవసరమున్నపుడు ఆన్‌లైన్ చేసుకొండి అందరకు వస్తుంది ఈపథకం అనిఅన్నారు.

# పొత్తు ధర్మం మరిచిన ఎంఎల్‌ఎ లోకం

## భగ్గుమన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు - నియోజక వర్గ స్థాయి సమావేశంలో శ్రేణుల ఆగ్రహం- తాడో పేడో తేల్చాలని డిమాండ్

**నెల్లిమర్ల,నవంబర్ 1 ప్రభాతవార్త**

నెల్లిమర్ల ఎంఎల్‌ఎ లోకం నాగమాధవి పాలనా తీరు,రాజకీయ వ్యవహార శైలి పై తెలుగు తమ్ముళ్లు భగ్గు మన్నారు. గత నాలుగు నెలల నుంచి ఆమె వ్యవహార శైలిపై అసంతృప్తి, అసహనంతో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం బహిర్గత మయ్యారు.కూటమి పార్టీల తరపున గెలిచిన ఎంఎల్‌ఎ లోకం నాగమాధవి ఎన్నికల తర్వాత కూటమి ప్రాథమిక సూత్రాలను సైతం తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్,ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో నెల్లిమర్లలో శుక్రవారం నియోజక వర్గ స్థాయి సమావేశం జరిగింది. పార్టీ సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సభలో పలువురు మండల స్థాయి నాయకులు, సర్పంచ్‌లు, కార్యకర్తలు మాట్లాడారు. ఎంఎల్‌ఎ లోకం నాగమాధవి రాజకీయ వ్యవహార శైలి పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.కూటమి సూ త్రం ప్రకారం ఎంఎల్‌ఎ సీటును సైతం వదులుకుని కష్టపడినాగమాధవిని అత్యధిక మెజార్టీతో గెలిపించామని అన్నారు. అయితే ఎంఎల్‌ఎ గా గెలిచిన తర్వాత ఆమెలో ఊహించనంత మార్పు వచ్చిందని అన్నారు. తమ టిడిపి నాయకులతో గాని, కార్యకర్తలతో గాని పొత్తు ధర్మాన్ని పాటించడంలేదని, కనీస మర్యాద , గౌరవం ఇవ్వడం లేదని వారంతా పార్టీ పెద్దల ముందు ధ్వజమెత్తారు. ఇటీవల మంజూరైన కోట్లాది రూపాయిల ఉపాధి హామీ పదకం నిధులు పంపిణలో ఏకపక్షంగా వ్యవహరించడంతో పాటు టిడిపి నాయకులకు తీరని అన్యాయం చేశారని అన్నారు. బద్దశుత్రువులుగా ఉన్న వైసిపి నాయకులతో చేతులు కలిపి వారికి లక్షలాది రూపాయిల నిధులు మంజూరు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇదేనా పొత్తు ధర్మమని వారంతా ప్రశి ్నంచారు. ఆమెతో తాడో పేడో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమయిందని, ఈ విషయంపై నాయకులు సరైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. బదిలీల విషయంలో కూడా తాము కోరుకున్నది ఒక్కటి కూడా అమలు కాలేదని, తాము కోరిన వారినే తప్పనిసరిగా మార్పుచేసి ఆమె మార్క్ పాలన చూపించారని టిడిపి నాయకులు గగ్గోలు పెట్టారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు మాట్టాడుతూ సమస్యను చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెల్తామని అన్నారు. ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ ఇప్పటికే పరిస్థితులను పార్టీ అదిష్టానం దృష్టికి తీసుకువెల్లడం జరిగిందని అన్నారు. త్వరలో పరిస్థితులు చక్కబడే అవకాశాలు ఉన్నాయని అన్నారు. పార్టీ నాయకులు , కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని, అందరికీ తాను భరోసాగా నిలుస్తానని ప్రకటించారు. ఈకార్యక్రమంలో సువ్వాడ రవిశేఖర్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు మహంతి చిన్నంనాయుడు, పతివాడ తమ్మినాయుడు, కంది చంద్రశేఖర్,పతివాడ అప్పలనారాయణ, కడగల ఆనంద్‌కుమార్,కర్రోతు సత్యనారాయణ, పల్లె భాస్కరరావు, మహంతి శంకరరావు, ఆకిరి ప్రసాదరావు, పతివాడ అప్పలనారాయణ, విద్యాసాగర్ నాయుడు, గేదెల రాజారావు, పసుపులేటి గోపి, లెంక అప్పలనాయుడు, విక్రమ్ జగన్నాధం,చీకటి సరోజిని, కింతాడ కళావతి, పద్మావతి, బొంతు ఉమ, అవనాపు సత్యనారాయణ,గురాన చక్రధర్, కాళ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# మంత్రి మనోహర్‌ను కలిసిన జనసేన నేత చనమల్లు

**నెల్లిమర్ల, నవంబరు 1 ప్రభాతవార్త**

శ్రీకాకుళం జిల్లా ఈదుపురం పర్యటనకు వచ్చిన రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను జనసేన నెల్లిమర్ల నియోజక వర్గ నాయకుడు చనమల్లు వెంకటరమణ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీకాకుళం పర్యటనకు ఒక రోజు ముందుగా వచ్చిన మంత్రి మనోహర్ భోగాపురం మండలంలోని ఓ ప్రైవేట్ రిసార్ట్‌లో బస చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ లోకం నాగమాధవితో కలిసి చనమల్లు మంత్రి ని కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. పలు విషయాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ లోకంనాగమాధవితో పాటు జనసేన రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటి సబ్యురాలు ,మాజీ మంత్రి పడాల అరుణ, పార్ీ ్ట నాయకుడు పతివాడ గోవిందరావు, సంచాన శ్రీనివాసరావు, జమ్ము నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి దృష్టికి నియోజకవర్గ సమస్యలు

**సీతంపేట, నవంబర్ 1 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి దృష్టికి పాలకొండ నియోజకవర్గ సమస్యలు తీసుకెళ్లడం జరిగిందని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తెలిపారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విజయనగరం జిల్లా పర్యటన రద్దు

**విజయనగరం, నవంబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విజయనగరం జిల్లా పర్యటన రద్దయింది. ఎం. ఎల్. సి. ఎన్నికల కోడ్ నేపథ్యంలో చంద్రబాబు పర్యటన ప్రస్తుతానికి రద్దయింది. ఈ విషయాన్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ధ్రువీకరించారు.

## జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీతకు మరో అరుదైన దీపావళి పురస్కారం



కొత్తూరు, నవంబర్ 1 ప్రభాతవార్త

జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ కుదమ తిరుమలరావుకు మరో అరుదైన పురస్కారం లభించింది. విశాఖపట్నంకు చెందిన శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలుగా డాక్టర్ కుప్పిలి కీర్తి పట్నాయక్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ఆదర్శవంతమైన సేవలు అందిస్తున్న వారిని గుర్తించి దీపావళి పురస్కారాలను ప్రకటించిన నేపథ్యంలో ఉపాధ్యాయ రంగానికి సంబంధించి కుదమ తిరుమలరావుకు ఈ అరుదైన పురస్కారాన్ని ప్రకటించడం జరిగింది. విశాఖపట్నంలో నిర్వహించనున్న కార్తీక సమారాధన వేదికపై త్వరలో ఈ పురస్కార ప్రధానం గావించనున్నట్లు పురస్కార పత్రంతో పాటు తిరుమలరావుకు సమాచారాన్ని పంపారు. విశాఖపట్నం శ్రీదేవి విజ్ఞాన జ్యోతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ కుప్పిలి కీర్తి పట్నాయక్, తదితర ప్రముఖులచే ఈ ప్రత్యేక పురస్కార సత్కారాన్ని తిరుమలరావు స్వీకరించనున్నారు. 1989లో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా నియామకం పొందిన తిరుమలరావు 1999లో జిల్లాస్థాయి, 2004లో రాష్ట్రస్థాయి, 2009లో జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను పొందారు. విద్యాశాఖకు పాఠశాలకు నిరంతరం తనదైన శైలిలో కొత్త సృజనాత్మకతతో ఎనలేని సేవలతో విద్యార్థుల విద్యాస్థాయి మెరుగుదలకు ఎంతగానో కృషి చేస్తున్న తిరుమలరావు, అదనపు సమయాల్లో చిత్రకారునిగా, రచయితగా, స్వరకల్పికునిగా, దర్శకునిగా, గాయకునిగా, నటుడిగా, సామాజిక స్పృహ కలిగిన సేవకునిగా మరో వైపు మిక్కిలి కృషి చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం, కడుము పాతపొన్నుటూరు పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. తిరుమలరావు నిరంతరం విశిష్ట సేవలతో, సృజనాత్మకత కలిగిన ప్రతిభతో అనేక పురస్కారాలు పొందుట పట్ల రాజాం రచయితల వేదిక కన్వీనర్ గార రంగనాథం తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వీజీఆర్ నగర్‌లో అడ్డగోలుగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్!

### -చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న ఎలక్ట్రికల్ అధికారులు, మున్సిపల్ అధికారులు



రాజాం, నవంబర్ 1 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలో శ్రీపోలిపల్లి పైడితల్లమ్మ అమ్మవారి దేవాలయం వెనుక భాగంలో ఉన విజిఆర్ నగర్‌లో అడ్డగోలుగా ఏడు షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్‌కు ఆనుకుని విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో వీటిని పట్టించుకోకుండా నిర్మాణాలు చేపట్టారు. ఈ నిర్మాణాలపై స్థానిక విద్యుత్ అధికారులు దృష్టి సారించకపోవడం విద్యుత్ అధికారులు తీరు అయోమయానికి గురి చేస్తున్నాయి. ఏదైనా ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టిన ముందు సుడా, ఉడా అనుమతులు ప్రకారం డ్రైనేజీ వ్యవస్థ, అలాగే నిర్ధిష్ట కొలతలతో సిసి రోడ్డు పనులు చేపట్టాలి. అవేమీ లేకుండా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ ఏ విధంగా అనుమతులు మంజూరు చేశారో అర్థం కావడం లేదు. ఈ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అనుమతులు లేని నిర్మాణాలు విషయంపై టౌన్ ప్లానింగ్ అధికారి తేజేశ్వరరావును వివరణ కోరగా నేను కొత్తగా వచ్చానని ఏమీ తెలియదని సమాధానంతో దాట వేశారు. అలాగే స్థానిక విద్యుత్ సహాయక ఇంజనీర్ కుమార్‌ను వివరణ కోరగా ఈ షాపులకు ఇంత వరకు కరెంట్ మీటర్లు ఇవ్వడం జరగలేదని తెలిపారు. ప్రస్తుతం ఈ షాపింగ్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న షాపులకు విద్యుత్ సరఫరా లేదని, ఎవరైనా అక్రమంగా విద్యుత్ సరఫరా చేసినచో వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం ఈ నిర్మాణాలు విషయంపై స్థానికంగా ఉత్కంఠ నెలకొంది.

## బెంతు ఒరియాలకు నెటివిటీ సర్టిఫికేట్లు

### ఈదుపురం దీపం-2 పథకం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు -ఈదుపురం లిఫ్ట్ ఇరిగేషన్ , గ్రోయిన్ అభివృద్ధికి రూ.30 కోట్లు మంజూరు -ఈదుపురానికి 92 ఇళ్లు మంజూరు

ఇచ్ఛాపురం, నవంబర్ 1 ప్రభాతవార్త



ఎన్నో ఏళ్లుగా కుల ధృవీకరణ కోసం పోరాడుతున్న జిల్లాలోని బెంతు ఒరియాలకు త్వరలో నెటివిటీ సర్టిఫికేట్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలెండర్ పంపిణీ దీపం-2 పథకం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పేదల సేవలో ప్రజావేదిక కార్యక్రమంలో మాట్లాడారు. ఈదుపురానికి వరాల జల్లు కురిపించారు. గ్రోయిన్ల అభివృద్ధి, లిఫ్ట్ ఇరిగేషన్‌కోసం 30 కోట్లు మంజూరుచేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో కొబ్బరి పార్కు అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈదుపురం గ్రామానికి 95 ఇళ్లు మంజూరు చేశారు. 80 సెంట్లు స్థలంకు అదనంగా స్థలం కేటాయించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌ను ఆదేశించారు. రేషన్‌కార్డులో సవరణలకు అవకాశం కల్పిస్తామని అన్నారు. కొత్తరేషన్‌కార్డులు, కొత్త పింఛన్లు అందజేస్తామని అన్నారు. ప్రతి ఇంటికి కొళాయి ద్వారా నీటిని సరఫరా చేస్తామని అన్నారు. 70 ఇళ్లకు మరుగుదొడ్ల నిర్మాణం, గొర్లె పెంపకానికి 10 యూనిట్లు, 92 బోర్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. గ్రామం అంతటా సోలార్ పవర్ ఏర్పాటు చేస్తామని అన్నారు. అంబటి శాంతమ్మ అనే మహిళ ఇంటిలో గ్యాస్ సిలెండర్ పథకం ప్రారంభించి స్వయంగా టీ చేసి అందజేశారు. బలిజేపల్లి జానకమ్మ కుటుంబానికి 2లక్షల రూపాయలు ఆర్థిక సాయం కల్పించారు. ఇల్లు మంజూరు చేశారు. సభలో తల్లి ఆరోగ్యం బాగోలేదన్న మరో వ్యక్తికి లక్షా 50వేలు మంజూరు చేశారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఉచిత గ్యాస్ పథకం ప్రారంభంలోనే 7.8 లక్షల బుకింగ్‌లు నమోదయ్యాయని అన్నారు. పౌర సరఫరాల శాఖలోనే 41 వేల కోట్ల రూపాయలు అప్పులు ఉన్నాయని అన్నారు. ధాన్యం కొనుగోలు బకాయిలు రైతులకు 16.74 కోట్ల రూపాయలు చెల్లించామని అన్నారు. వ్యవసాయశాఖమంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రస్తుతం ఆక్సిజన్ అందించామని, 22 మంది ఎంపీలతో ఢిల్లీలో గౌరవం పెరిగిందని, తల్లిని, చెల్లిని కోర్టుకు ఈడ్చిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ ఒక్క అవకాశం పేరుతో రాష్ట్రాన్ని ముంచేశారని అన్నారు. సదరం సర్టిఫికేట్లు స్థానికంగానే మంజూరు చేయాలని కోరారు. వంశధార, నాగావళి, బాహుదా నదుల అనుసంధానం చేయాలని అన్నారు. జీడి, కొబ్బరి రైతులకు బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ మాట్లాడుతూ 9సార్లు తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించిన నియోజకవర్గానికి తాగునీటి రంగం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, మైనర్ ఇరిగేషన్‌లో పూడిక తీత పనులు చేపట్టాలని కోరారు. తిత్లీ తుపాన్ పరిహారం చెల్లించాలని కోరారు. ఇచ్ఛాపురంలో కిడ్నీ రోగులకు డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసి బెడ్‌ల సంఖ్య పెంచాలని కోరారు. ఈదుపురంలో జూనియర్‌కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామానికి చెందిన బోర ప్రసాద్, చక్రవర్తి బెహరా, మాజీ ఎఎంసి ఛైర్మన్ సీపాన వెంకటరమణ, గ్రామానికి చెందిన అంబటి పుష్పలత, అరుద్రమ్మ మాట్లాడారు. బెల్లుపడ వద్ద విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు , జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ తదితరులు కలిశారు.



## స్వర్ణభారతిలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, నవంబర్ 1 ప్రభాతవార్త




స్థానిక స్వర్ణభారతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ చాట్ల నీలిమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ఎదుట వంట వార్పు సిద్ధం



సీతంపేట, నవంబర్ 1 ప్రభాతవార్త

సీతంపేట మండలంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే ఐటీడీఏ కార్యాలయం ఎదుట వంట వార్పు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. తిరుపతిరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ.భాస్కరరావు స్పష్టం చేశారు. పి.వి.ఈత మను గూడ పంచాయతీలో సలాభంపాడు సెంటర్ నుంచి దొంబంగివలస వరకు రహదారి గుంతలుగా తయా రైం దని తెలిపారు. ఇప్పటికైనా ఐటీడీఏ అధికారులు దృష్టి సారించి రహదారులను పూర్తి చేయాలని లేని పక్షంలో ఐటీడీఏ కార్యాలయం ఎదుట గ్రామస్తులతో వంట వార్పు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.

## స్కూల్ పిల్లల ఆటో ప్రమాదం

మెళియాపుట్టి, నవంబర్ 1 ప్రభాతవార్త



ట్యూషన్‌కు వెళ్తున్న స్కూల్ పిల్లల ఆటో ప్రమాదానికి గురైందని ఎస్సై నర్సింగరావు తెలిపారు. స్కూల్ పిల్లలు ఆటో డ్రైవర్ అప్రమత్తత వలన పెద్ద ప్రమాదం జరగలేదని అన్నారు. ఎదురుగా వస్తున్న ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం వలన ఈ ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. పిల్లలకు ఎటువంటి ప్రాణాపాయం లేదని వారికి ప్రథమ చికిత్స చేసి టెక్కలి జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌కి పంపించడం జరిగిందని తెలిపారు. గాయపడిన విద్యార్థులు పవన్‌సాయి, నాగచైతన్య, బాలకృష్ణ, తనుశ్రీ, మేఘన, హేమలత, విష్ణుప్రియగా తెలిపారు.

## సొంతవాళ్ల మధ్య దీపావళి జరుపుకోవడం ఆనందంగా ఉంది : రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, నవంబర్ 1 ప్రభాతవార్త

భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్యదీప్తుల దీపావళిని కార్యకర్తలు, ప్రజల మధ్య దీపావళి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం ఆయన స్థానిక ఎన్టీఆర్ కార్యాలయంలో నియోజకవర్గ కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఘనంగా దీపావళి జరుపుకున్నారు. జగతిని జాగృతం ఏసే చైతన్యదీప్తుల శోభావళి దీపావళి అని, నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, టీడీపీ నాయకులు కర్రి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## చీడ పీడల నివారణకు ద్రవజీవామృతం ఎంతో దోహదపడుతుంది

కొత్తూరు, నవంబర్ 1 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని మహసింగిగూడ గ్రామంలో కొత్తూరు డివిజన్‌మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిల రైతు ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో ఎటిఎం మోడల్ కోసం మరియు కాంపాక్ట్ బ్లాక్ రైతులు కోసం శుక్రవారం 400 లీటర్ల ద్రవ జీవామృతం తయారు చేసినట్లు ఎంటి సూర్యనారాయణ తెలిపారు. ఈ ద్రావణం వలన మొక్కలకు ఎటువంటి చీడపీడలు రాకుండా రక్షణ కల్పించడంతో పాటు మొక్కలు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని ఆయన రైతులకు వివరించారు. అలాగే నిద్రావస్థలో ఉన్న సూక్ష్మజీవులు వృద్ధిలోకి వచ్చి మొక్కలకు కావల్సిన పోషకాలు అందివ్వడంలో కీలకపాత్ర పోషిస్తుందని రైతులకు అవగాహన కల్పించారు. వీటితో పాటు తన కాంపాక్ట్ బ్లాక్‌లో గల రైతులకు ద్రవజీవామృతం అందిస్తున్నట్లు రైతులు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపిసిఎన్‌ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది, కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు రమణమ్మ, ముఖలింగంలతో సహా పలువురు రైతులు హాజరయ్యారు.

## ఉదయాన్నే ప్రతి ఇంటి పింఛన్ పండగ

ఆముదాలవలస, నవంబర్ 1 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెల, ప్రతి ఇంటా పింఛన్ ఉదయాన్నే పండగ వాతావరణం నెలకొందని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. ఆముదాలవలస మున్సిపాలిటీ 13వ వార్డులో శుక్రవారం సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా ముందుకు సాగుతుందన్నారు. గత ప్రభుత్వంలో వృద్ధులు, దివ్యాంగులు, వితంతు మహిళలు పింఛను కోసం పడిగాపులు పడే వారని చెప్పారు. కాని నేడు సీఎం చంద్రబాబు హయాంలో ప్రజలకు ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్లు పంపిణీచేసి పేదల కళ్లల్లో ఆనందం నింపుతున్నారని వివరించారు. సూపర్‌సిక్స్ హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజలతో మనల్ని అందుకుంటుందని వివరించారు. దీపావళి కానుకగా ప్రజలకు ఉచిత సిలెండర్ అందజేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. త్వరలోనే తల్లికి వందనం కూడా అందించి మహిళలను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ, అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ లీడర్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## తెదేపా దళిత నాయకుడు మృతి

సంతబొమ్మాళి, నవంబర్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ దళిత నాయకుడు సాకిపల్లి రామారావు (48) శుక్రవారం మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న రామారావు శుక్రవారం వేకువజామున 3 గంటలకు ఇంటి వద్దే తుది శ్వాస విడిచారు. రామారావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంతబొమ్మాళి పంచాయతీలో పార్టీకి క్రియాశీలక నాయకులుగా పని చేసిన రామారావు మృతి విషయం తెలిసిన వెంటనే మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చరవాణి ద్వారా కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే స్థానిక మాజీ సర్పంచ్‌లు కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు దళిత నాయకుని అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



ఇచ్ఛాపురం మండలంలోని ఈదుపురం గ్రామానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి నరసన్నపేట నియోజకవర్గ సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. ప్రభాతవార్త-జలుమూరు

## ఉమ్మడి కుటుంబం ధారావాహిక ప్రారంభం

అరసవిల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త

ఆకట్టుకునే కథలతో సాగే సీరియల్స్ అందిస్తున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్‌ను తన అభిమాన వీక్షకులకు అందించేందుకు సిద్ధమైందని మీడియా ప్రతినిధి తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్య అనుబంధం, అనురాగాల నేపథ్యంలో సాగే ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఉమ్మడి కుటుంబం. ఈ సీరియల్‌లో ఉమ్మడి కుటుంబం విశిష్టత, ప్రాధాన్యం, కుటుంబ సభ్యుల మధ్య ఉన్న అనుబంధం, ప్రేమ, బాధ్యతలు, అనురాగాలను కొత్తకోణంలో చూపించనున్నారన్నారు. ఆకట్టుకునే కథతో రానున్న ఉమ్మడి కుటుంబం నవంబర్ 4న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. సోమవారం నుంచి ప్రస్తుతం ఉన్న ఇతర సీరియళ్ల ప్రసార సమయాల్లో స్వల్ప మార్పులుంటాయని మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారమవుతున్న సీతారామ ఇక నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రసారమవుతుందన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం

శ్రీకాకుళం, నవంబర్ 1 ప్రభాతవార్త

కోటబొమ్మాళిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ప్రిన్సిపాల్ టి.సంతోషి మాట్లాడుతూ విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ఉందని అన్నారు. పరీక్షల సమీపిస్తుండడంతో పిల్లల చదువుపై శ్రద్ధ వహించాలని అన్నారు. ఒకేషనల్ లెక్చరర్ పి.రాజసురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కళాశాలకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. లెక్చరర్లు ఎం.సూర్యనారాయణ, బి.శ్రీను, ఎం.సత్యశ్రీ, డి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త

## నాయీబ్రాహ్మణుల పట్ల సీఎంకు చిత్తశుద్ధి

### టీడీపీ డైరెక్టర్ పదవి ఇచ్చి గౌరవించిన ప్రభుత్వం -అరకు పార్లమెంటరీ సాధికారిక సమితి అధ్యక్షులు దల్లవలస శ్రీనివాసరావు హర్షం

వీరఘట్టం, నవంబర్ 1 ప్రభాతవార్త



టీడీపీ రాష్ట్ర నాయీబ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ వైద్యం శాంతారాంకు తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్‌గా పదవిని కట్టబెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లకు నాయీబ్రాహ్మణులు జీవితాంతం రుణపడి ఉంటారని అరకు పార్లమెంటరీ సాధికారిక సమితి అధ్యక్షులు దల్లవలస శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. నాయీబ్రాహ్మణులందరినీ ఒకే తాటిపై నడిపించి టీడీపీ గెలుపునకు అహర్నిశలు తన వంతు కృషి చేసి నిరంతరం నిమగ్నమైన నాయీబ్రాహ్మణులను అన్ని రంగాల్లో ముందుండాలని, నాయీబ్రాహ్మణ కులాన్ని బలోపేతం చేసిన వైద్యం శాంతారామ్‌కు ఎంతో విలువైన పదవిని కట్టబెట్టడం ఎంతో హర్షనీయమని కూటమి ప్రభుత్వాన్ని ఆయన కొనియాడారు. కలియుగ దైవం శ్రీశ్రీశ్రీవెంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో టీటీడీ బోర్డు మెంబర్‌గా నియమితులు కావడం, యావత్ నాయీబ్రాహ్మణ కులానికి ఆనందదాయకమని, ఇటువంటి సముచిత అవకాశాన్ని ఇచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, బిజెపి కూటమి నాయకులకు నాయీబ్రాహ్మణ కులం తరపున కృతజ్ఞతలు తలెఇపారు. ఈ సందర్భంగా అభినందనలు తెలిపిన వారిలో రాష్ట్ర నాయీబ్రాహ్మణ సంఘం సెక్రటరీ పొన్నాపు రవికుమార్, వీరఘట్టం నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సిర్లాపు గోపాలం, పున్నాపు మజ్జేశ్వరరావు, పొన్నాపు శ్రీనివాసరావు (సాయి) కింజంగి శ్రీనివాసరావు, వీరఘట్టం నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## పోర్ట్ ప్రైవేటు పరం చేస్తే ప్రజా ఉద్యమం చేస్తాం

సంతబొమ్మాళి, నవంబర్ 1 ప్రభాతవార్త



ప్రభుత్వం నిర్మాణం చేపట్టి 70 శాతం పూర్తయిన మూలపేట పోర్టును ప్రైవేటుపరం చేస్తే ప్రజా ఉద్యమం తప్పదని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ హెచ్చరించారు. మండలం సీతానగరంలో గురువారం విలేకర్లతో ఆయన మాట్లాడారు. పోర్టును ప్రైవేటు ఏజెన్సీకి అప్పగిస్తే మనకు, మన తరాల వారు తీవ్రంగా నష్టపోతారని, దీనిపై అన్ని వర్గాల వారు ముందుకు వచ్చి నీలదీసి ఖండించాలని కోరారు. అమరావతి రాజధాని కోసంపని చేయడం వల్ల ఒకే కుటుంబంలో ఒకే సామాజికవర్గానికి చెందిన కింజరాపు రామ్మోహన్‌నాయుడుకి, కేంద్రమంత్రి పదవి, కింజరాపు అచ్చెన్నాయుడుకి రాష్ట్ర మంత్రి పదవిని చంద్రబాబునాయుడు కట్టబెట్టారని అన్నారు. అంబేద్కర్ యూనివర్సిటీ, రిమ్స్ హాస్పిటల్, అఫ్‌షోర్ రిజర్వాయర్, పోర్ట్, కిడ్నీ హాస్పిటల్ వంటి శాశ్వతమైన మంచి పనులు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో జరిగాయని అన్నారు. 25 సంవత్సరాలు పాటు అధికారంలో ఉన్న టీడీపీ గానీ, 40 సంవత్సరాల పాటు అధికారం చేపట్టిన కింజరాపు కుటుంబీకులు గానీ ఈ జిల్లాకు ఒక్క మంచి పని అయినా చేశారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో భావనపాడు సర్పంచ్ బి.మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ బి.సుధాకర్, వైఎస్సార్ సీపీ నాయకులు మార్పు నాగభూషణరావు, పంగ రామయ్య, వాడరేవు రవి, సత్తారు సత్యం, పోలాకి మోహనరావు, చిన్ని జోగారావు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ దీపం పథకం

వీరఘట్టం, నవంబర్ 1 ప్రభాతవార్త

అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి దీపం-2 పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందవల్సిన పనే లేదని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం వీరఘట్టంలో దీపం పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందజేయుటకు అక్టోబర్ 31 నుంచి శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈ మొత్తాన్ని డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) ద్వారా జమ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. నాలుగు నెలలకు ఒకసారి మూడు సిలెండర్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సిలెండర్లు ఏప్రిల్ నుంచి జూలై వరకు, ఆగస్టు నుంచి నవంబర్ వరకు, డిసెంబర్ నుంచి మార్చి వరకు పంపిణీ జరుగుతుందని తెలిపారు. దీపం పథకం కింద సమస్యలు ఉంటే ప్రజా సమస్యల పరిష్కారవేదిక (గ్రీవెన్స్)లో ఫిర్యాదు చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని జయకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ మాజీ ఇన్‌చార్జ్ నిమ్మక పాండురంగ, మాజీ ఎఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు గొర్లె గౌరీనాయుడు, తహశీల్దార్ చందక సత్యనారాయణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# తొలి రోజు న్యూజిలాండ్ 235కు ఆలౌట్

## 149 పరుగుల వెనుకంజలో టీమిండియా



**న్యూఢిల్లీ:** భారత్-న్యూజిలాండ్ మధ్య మూడో టెస్టులో తొలి రోజు మ్యాచ్ ముగిసింది. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2023-25లో భాగంగా భారత్ జట్టు స్వదేశంలో న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌ల సిరీస్ ఆడుతోంది. ఇందులో భాగంగా మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భాగంగా ముంబై వాంఖడే స్టేడియంలో శుక్రవారం నాడు ఆట ముగిసేసరికి టీమిండియా 149 పరుగుల వెనుకంజలో ఉంది. ప్రస్తుతం భారత్ స్కోరు 4 వికెట్ల నష్టానికి 86 పరుగులతో ఉంది. క్రీజులో రిషబ్ పంత్ 1 పరుగుతోను, శుభ్‌మన్‌గిల్ 31 పరుగులతో ఉన్నారు. న్యూజిలాండ్ బౌలర్లలో అజాజ్ పటేల్ 2 వికెట్లు, మ్యాట్ హెన్రీ 1 వికెట్ దక్కించుకున్నారు. భారత్ తొలి ఇన్నింగ్స్ మొదలుపెట్టిన కాసేపటికే కెప్టెన్ రోహిత్ శర్మ 18 బంతుల్లో 18 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ఆది నుండి దూకుడు కనపరచిన అతడు న్యూజిలాండ్ ఫీల్డర్ల తప్పిదాల వల్ల రెండు సార్లు అవుటయ్యే ప్రమాదం నుండి తప్పించుకున్నాడు. అయినప్పటికీ అగ్రెసివ్‌గా ఆడి పేసర్ మ్యాట్ హెన్రీ బౌలింగ్‌లో టామ్ లాథమ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఇక వన్‌డౌన్ బ్యాటర్ శుభమన్ గిల్‌తో కలిసి మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ భాగస్వామ్యంనెలకొల్పే ప్రయత్నం చేశాడు. కానీ కివీస్ స్పిన్నర్ అజాజ్ పటేల్ జైస్వాల్ 30 పరుగులు చేసేటప్పటికీ అతడిని బౌల్డ్ చేసి ఈ జోడీని విడదీశాడు. జైస్వాల్ స్థానంలో సిరాజ్ క్రీజులోకి వచ్చీ రాగానే అజాజ్ పటేల్ అతడిని వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. దీంతో తొలి బంతికే సిరాజ్ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత విరాట్ కోహ్లీ 4 పరుగులతో రనౌట్ అయి మరో సారి పేలవ ప్రదర్శన చేసి వికెట్ సమర్పించుకున్నాడు. ఫలితంగా 86 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి టీమిండియా పీకల్లోతు కష్టాల్లో పడింది. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 235 పరుగులకు ఆలౌట్ అంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ శుభారంభాన్ని అందుకుంది. అయితే జట్టు స్కోరు 15 వద్ద ఉండగా ఓపెనర్ డెవాన్ కాన్వేను ఆకాష్ ఎల్బీడబ్ల్యూ చేశాడు. అనంతరం కెప్టెన్ టామ్ లాథమ్, విల్ యంగ్ 44 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.

ఈ సమయంలో వాషింగ్టన్ సుందర్ కెప్టెన్ లాథమ్‌ను ఔట్ చేయడం ద్వారా ఈ భాగస్వామ్యాన్ని బ్రేక్ చేశాడు. దీని తర్వాత ఇన్ ఫామ్ బ్యాటర్ రచిన్ రవీంద్ర ఎక్కువ సేపు మైదానంలో నిలవకుండా సుందర్ వేసిన బంతికి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. రచిన్ ఔటైన తర్వాత డారిల్ మిచల్ అత్యధికంగా 82 పరుగులు చేశాడు. అతనితో పాటు, విల్ యంగ్‌కూడా 71 పరుగులు చేయగలిగాడు. రవీంద్ర జడేజా ఈ భాగస్వామ్యాన్ని విడదీశాడు. తొలుత యంగ్ వికెట్‌తీసిన అతడు తర్వాత టామ్ బ్లండెల్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. తర్వాత గ్లెన్ ఫిలిప్స్‌ను కూడా జడేజా క్లీన్ బౌల్ చేశాడు. కివీస్ ఇన్నింగ్స్‌లో 61వ ఓవర్లలో జడేజా తొలుత ఇష్ సోధి వికెట్‌ను పడగొట్టి అదే ఓవర్లో మ్యాట్ హెన్రీని పెవిలియన్‌కుపంపాడు. సోధీ 7పరుగులు చేయగా, హెన్రీ ఖాతా తెరవలేకపో యాడు. చివరకు సుందర్ డారిల్ మిచెల్, అజాజ్ పటేల్ 7 పరుగులతో వాషింగ్టన్ ఔట్ చేయడంతో న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 235 పరుగులకు ముగిసింది.

## టీమిండియాతో టి20కి దక్షిణాఫ్రికా జట్టు ఫైనల్

**న్యూఢిల్లీ:** టీమిండియాతో త్వరలో జరగబోయే నాలుగు మ్యాచ్‌ల టి20 సిరీస్ కోసం దక్షిణాఫ్రికా జట్టును ప్రకటించారు. ఈ జట్టుకు సారధిగా ఎయిడెన్ మార్క్రమ్ ఎంపికయ్యాడు. గత కొంత కాలంగా అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్న మార్కో జన్సెన్, గెరాల్డ్ కొయెట్జీ ఈ సిరీస్‌తో రీ ఎంట్రీ ఇవ్వనున్నారు. అయితే లుంగి ఎంగిడిని పరిగణలోకి తీసుకోలేదు. ఇక దక్షిణాఫ్రికా అరబిక్ ఎమిరేట్స్‌లో ఆడిన వైట్‌బాల్ సిరీస్‌లకు దూరంగా ఉన్న హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్‌మిల్లర్, కేశవ్ మహారాజ్ 16 మంది సభ్యులతో కూడిన ఈ జట్టుకు ఎంపికయ్యారు. ఈసిరీస్‌లో కగిసో రబాడ ఆడటం లేదు. సెలక్టర్లు అతడికి విశ్రాంతినిచ్చారు. ఆలౌరౌండర్ మిహ్లాలీ మ్పోంగ్వానా తొలిసారి జాతీయ జట్టుకు ఎంపిక కాగా, అన్‌క్యాప్డ్ ఆలౌరౌండర్ల అండిల్ సైమ్‌లేన్‌కూడా జట్టులో చోటు దక్కించుకున్నాడు. దక్షిణాఫ్రికాజట్టులో ఎయిడెన్ మార్క్రమ్ (కెప్టెన్), ఒట్నీల్ బార్ట్‌మన్, గెరాల్డ్ కొయెటనఈజ, డోనోవన్ ఫెరీరా, రీజా హెండ్రిక్స్, మార్కో జన్సెన్, హెన్రిచ్ క్లాసెన్, పాట్రిక్ క్రూగర్, కేశవ్ మహరాజ్, డేవిడ్ మిల్లర్, మిహ్లాలీ మ్పోంగ్వానా, నకాబా పీటర్, ర్యాన్ రికెల్టన్, అండిల్ సైమ్‌లేన్, లూథో సిపామ్లా, రిస్టన్ స్టబ్స్ ఉన్నారు.

# టెస్ట్ సిరీస్ దక్షిణాఫ్రికా కైవసం

## బంగ్లాదేశ్‌పై 273 పరుగుల తేడాతో అతిపెద్ద విజయం

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టెస్టులో దక్షిణాఫ్రికా భారీ విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. పసికూన బంగ్లాదేశ్‌ను చిత్తుచిత్తుగా ఓడించి 2-0 తేడాతో టెస్ట్ సిరీస్‌లో ఆధిక్యం సంపాదించింది. చటోగ్రామ్ వేదికగా బహుర్ అహ్మద్ స్టేడియంలో ముగిసిన ఈ మ్యాచ్ ఇన్నింగ్స్‌లో 273 పరుగుల తేడాతో తమ క్రికెట్ చరిత్రలోనే అతి పెద్ద విజయాన్ని నమోదు చేసుకుంది. ఇదే సమయంలో బాంగ్లాదేశ్ టెస్టు క్రికెట్ చరిత్రలో రెండో అతి పెద్ద పరాజయాన్ని మూటగట్టుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో 159 పరుగులకే బాంగ్లాదేశ్ జట్టు ఆలౌట్ అయింది. దానికి ఫాలో ఆన్ ఆడుతూ బంగ్లాదేశ్ 143 పరులకు ఆలౌట్ అయింది. రెండో ఇన్నింగ్స్‌లో స్పిన్నర్లు ముత్తుస్వామి, కేశవ్ మహారాజ్ విజృంభించడంతో బంగ్లాదేశ్ జట్టు దగ్గర సమాధానమే లేకుండా పోయింది. కేశవ్ మహారాజ్ 5 వికెట్లు పడగొడితే, ముత్తుస్వామి 4 వికెట్లు దక్కించుకున్నాడు. ఇక 4 వికెట్లుకు 38 పరుగుల వద్ద మూడో రోజు తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్ రబాడా 5 వికెట్లు తీయడంతో 159 పరుగులకు ఆలౌట్ అయింది. బంగ్లాదేశ్ జట్టులో కెప్టెన్ శాంటో 82 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అంతకు ముందు మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా టోనీ డి జోర్జి 177 పరుగులతో భారీ సెంచరీ చేసి విధ్వంసం సృష్టించాడు. దీనికి తోడు స్టబ్స్ 106 పరుగులు, మల్డర్ 105 పరుగులతో



సెంచరీలు బాది బంగ్లా బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టారు. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 6 వికెట్ల నష్టానికి 575 పరులుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. తైజుల్ ఇస్లాం 5 వికెట్లు పడగొట్టాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా టోనీ డి జోర్జి ఎంపికయ్యాడు. కగిసో రబడాకు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది.




# స్టార్ ఆటగాళ్లు ఔట్

## రిటెన్షన్స్‌పై వీడిన సందిగ్ధత

### హైయస్ట్ హెన్రీచ్ క్లాసెస్ రూ.23 కోట్లున

### ఐపిఎల్ ప్లేయర్లను రిలీజ్ చేసిన ఫ్రాంచైజీలు

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 మెగా వేలానికి సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో రిటెన్షన్స్‌పై సస్పెన్స్ వీడింది. అన్ని ఫ్రాంచైజీలు తాము అట్టిపెట్టుకునే ప్లేయర్ల జాబితాలను విడుదల చేశాయి. స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మను ముంబయి అట్టిపెట్టుకుంటుందా, ధోనీ మరో సీజన్ ఆడతాడా లాంటి అనేక సందేహాలపై క్లారిటీ వచ్చింది. ఇదే సమయంలో రిటెన్షన్‌లో అత్యధిక ధర పలికిన ప్లేయర్‌గా హెన్రీచ్ క్లాసెన్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఇతనిని 23 కోట్ల రూపాయలకు సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ దక్కించుకుంది. రోహిత్ ముంబయితోనే కొనసాగనుండగా, ధోనీని అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా చెన్నై అట్టిపెట్టుకుంది. అయితే రిటెన్షన్స్‌ను పక్కనపెటితే పలు నిబంధనల కారణంగా అన్ని ఫ్రాంచైజీలు తమ తమ స్టార్ ప్లేయర్లను వదులుకుంది. అలా ఫ్రాంచైజీల నుండి దూరమై, మెగా వేలంలోకి రానున్న కీలక ఆటగాళ్లు ఎవరనేది వెల్లడైంది. ఇక పలువురు స్టార్‌లు, డైనమెట్లను వదులుకున్న నేపథ్యంలో వీరందరూ మెగా వేలంలోకి రానున్న దృష్ట్యా వారిని దక్కించుకునేందుకు పలు ఫ్రాంచైజీలు ప్లాన్ చేసుకుంటున్నాయి.

మెగా వేలంలో కేఎల్ రాహుల్ లేదా రిషబ్ పంత్‌ను దక్కించుకునేందుకు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు వ్యూహాలు రచిస్తోంది. ఈ ఇద్దరిలో ఎవరిని దక్కించుకున్నా వికెట్ కీపింగ్, కెప్టెన్సీతో జట్టుకు ఉపయోగపడతారు. ఒక వేళ విరాట్ కోహ్లీ జట్టు కెప్టెన్సీ బాధ్యతలు తీసుకునేందుకు ఆసక్తి కనపర్చుకుంటే ఈ ఇద్దరిలో ఒకరి కోసం బెంగుళూరు వేలంలో పోటీ పడే అవకాశాలు ఉన్నాయి. అలాగే రైట్ టు మ్యాచ్ కార్డ్ ఆప్షన్ కింద పాత ప్లేయర్లు డూప్లేసిస్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మహ్మద్ సిరాజ్, కామరూన్ గ్రీన్‌ను తిరిగి జట్టులోకి తెచ్చుకునే వీలు కూడా ఉంది. ఇక రిటెన్షన్‌లో అత్యధిక ధరల పలికిన ప్లేయర్లలో 23 కోట్ల రూపాయలతో హెన్రీచ్ క్లాసెన్‌ను సన్‌రైజర్స్ అత్యధిక ధరకు కొనుగోలు చేయగా, 21 కోట్ల రూపాయలకు నికొలస్ పూరన్‌ను లక్నో సూపర్ జెయింట్స్, 21 కోట్ల రూపాయలకు విరాట్ కోహ్లీని రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కొనుగోలు చేసింది.

కాగా ఫ్రాంచైజీలు వదులుకున్న స్టార్లు, కీలక ప్లేయర్లలో ముంబాయి ఇండియన్స్ ఇషాన్ కిషన్, టిమ్ డేవిడ్, డివాల్డ్ బ్రేవిస్, గెరాల్డ్ కాట్జీ ఉండగా, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు నుండి ఫాఫ్ డూప్లేసిస్, మహ్మద్ సిరాజ్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, విల్ జాక్స్, చెన్నై సూపర్ కింగ్స్ దేవన్ కాన్వే, మిచెల్ శాంట్నర్, దీపక్ చాహర్, రచిన్ రవీంద్ర, దిల్లీ క్యాపిటల్స్ నుండి రిషబ్ పంత్, డేవిడ్ వార్నర్, జేక్ ఫ్రేజర్, కోల్‌కతా నైట్ రైడర్స్ నుండి శ్రేయస్ అయ్యర్, మిచెల్‌స్టార్క్, వెంకటేశ్ అయ్యర్, లక్నో సూపర్ జెయింట్స్ కెఎల్ రాహుల్, క్వింటన్ డికాక్, దేవదత్ పడిక్కల్, మార్కస్ స్టొయినిస్, సన్ రైజర్స్ హైదరాబాద్ నుండి భువనేశ్వర్ కుమార్, ఎయిడెన్ మర్క్రమ్, వాషింగ్టన్ సుందర్, గుజరాత్ టైటాన్స్ నుండి డేవిడ్ మిల్లర్, మహ్మద్ షమీ, పంజాబ్ కింగ్స్ శిఖర్ ధావన్, కగిసొ రబాడా, అర్షదీప్ సింగ్, రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ నుండి జాన్ బట్లర్, యుజ్వేంద్ర చాహల్, ట్రెంట్ బోల్ట్ ఔటయ్యారు.

# ఈ నెలలో కీలక మార్పులు ఇవిగో!

**ముంబై, నవంబరు 1:** ప్రతి నెల ప్రారంభంలో గ్యాస్ సిలిండర్ నుంచి ఆధార్ కార్డు, క్రెడిట్ కార్డు, టెలికం వరకు వివిధ మార్పులు అవుతుంటాయి. దీని ప్రకారం, అక్టోబరు ప్రారంభంలో కూడా అనేక మార్పులు జరిగాయి. అదేవిధంగా నవంబరులో జరగబోయే మార్పులు చూద్దాం. ప్రతి నెల ప్రారంభంలో చమురు కంపెనీలు ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ల ధరలను సవరిస్తాయి. దీని ప్రకారం నవంబర్ 1 నుంచి గ్యాస్ సిలిండర్ ధరలో మార్పు ఉండబోతున్నట్లు తెలిసింది. గృహావసరాల గ్యాస్ సిలిండర్ల ధరలు గత కొన్నినెలలుగా యధాతథంగా ఉండడం విశేషం. ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ధరలను మాత్రమే కాకుండా సిఎన్‌జి, పిఎన్‌జి ధరలను కూడా చమురు కంపెనీలు మార్చబోతున్నట్లు తెలిసింది. గత కొన్ని నెలలుగా సిఎన్‌జి సహా ఎటిఎఫ్ ధరలు తగ్గించాయి. దీనికి ప్రధాన కారణంగా పండుగ సీజన్‌గా భావించారు. ఈ పరిస్థితిలో నవంబర్ 1 నుంచి వీటి ధరల్లో మార్పు రావచ్చని భావిస్తున్నారు. ఎస్‌బిఐ బ్యాంకు క్రెడిట్ కార్డు నిబంధనలలో నవంబర్ నుంచి కొత్త మార్పులను తీసుకురావాలని యోచిస్తోంది. దీని ప్రకారం నవంబర్ 1 నుంచి అసురక్షిత క్రెడిట్ కార్డులకు నెలవారీ ఫైనాన్స్ చార్జీ 3.75శాతం వసూలు చేస్తుంది. అంతేకాకుండా ఎస్‌బిఐ క్రెడిట్ కార్డుని ఉపయోగించి విద్యుత్, గ్యాస్ వంటి యుటిలిటీల కోసం మీరురూ.50 వేల కంటే ఎక్కువ చెల్లిస్తే ఒక శాతం రుసుము వసూలు చేయనున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా మ్యూచువల్ ఫండ్స్ కోసం సెబి కఠినమైన ట్రేడింగ్‌నిబంధనలను ప్రవేశ పెట్టబోతున్నట్లు తెలిసింది. దీని ప్రకారం నవంబర్ 1 నుంచి ఎఎంసిలు నామినీలు లేదా బంధువులకు సంబంధించి రూ.15 లక్షల కంటే ఎక్కువ లావాదేవీలు నిర్వహిస్తే అధికారులకు రిపోర్టుచేయాల్సి ఉంటుందని చెబుతున్నారు. స్పామ్‌లను నివారించడానికి మెసేజ్ ట్రేసబిలిటీని అమలు చేయాలని జియో, ఎయిర్‌టెల్‌తో సహా టెలికం కంపెనీలకు ప్రభుత్వం ఆదేశించింది. దీని కారణంగా టెలికం కంపెనీలు ఏవైనా కొత్త నిబంధనలను అమలు చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. పైన పేర్కొన్న మార్పులన్నీ నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి.




## ఫేక్, స్పామ్ కాల్స్‌పై ట్రాయ్ కొత్త ఆంక్షలు

**న్యూఢిల్లీ, నవంబరు 1:** ఇటీవల టెలికం నిబంధనలను మార్చింది. ఫేక్, స్పామ్ కాల్స్ నిరోధించడానికి ట్రాయ్ ప్రధానంగా నిబంధనలను తీసుకు వచ్చింది. ట్రాయ్ చేసిన కొత్త మార్పులు నవంబరు 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. అందుకే కంపెనీలను ఆదేశించింది. ఇందు కోసం టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా నవంబర్ 1వ తేదీని నిర్ణయించింది. కొత్త టెలికం నిబంధనలు అమల్లోకి వచ్చాయి. మెసేజ్ డిటెక్షన్ అంటే మొబైల్ ఫోన్‌ల నుంచి వచ్చే అన్ని ఫేక్ కాల్స్, మెసేజ్‌లను ఆపడానికి పనిచేసే సిస్టమ్ ఇది. నవంబరు 1 నుంచి మీ ఫోన్‌కి నకిలీ, స్పామ్ కాల్‌ల పర్యవేక్షణ పెరుగుతుంది. ఈ కొత్త ట్రాయ్ నియమం నకిలీ కాల్‌లను గుర్తించడం, ట్రాక్ చేయడం సులభం చేస్తుం

మీరు జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, బిఎస్‌ఎన్‌ఎల్ వంటి ఏదైనా ఆపరేటర్‌కు కస్టమర్ అయితే అది మీకు చాలా ప్రయోజకరంగా ఉంటుంది. మెసేజ్ ట్రాకింగ్‌ను అమలు చేయాలని ఇటీవల ట్రాయ్ టెలికం ది. ఆగస్టు నెలలో అన్ని టెలికం ఆపరేటర్లకు ట్రాయ్ నోటీసులు జారీచేసింది. టెలి మార్కెటింగ్, ఏదైనా ప్రమోషన్‌కు సంబంధించిన బ్యాంకులు, ఇ-కామర్స్, ఆర్థిక సంస్థల నుంచి వచ్చే అన్ని సందేశాలను బ్లాక్ చేయాలని ట్రాయ్ తెలిపింది. టెలిమార్కెటింగ్ సందేశాలు, కాల్‌లను నిరోధించాలని ట్రాయ్ తన మార్గదర్శకాల్లో పేర్కొంది. ఈ సిస్టమ్ ద్వారా వినియోగదారులకు ఇబ్బందులు తొలగనున్నాయి. అయితే కొత్త నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత ఇది కొందరికి సమస్యగా మారుతుంది. సమస్య ఏమిటంటే అవసరమైన బ్యాంకింగ్ సందేశాలు, ఒటిపిలను స్వీకరించడంలో ఇది ఆలస్యం కావచ్చు. భారతదేశంలో ప్రతి రోజూ దాదాపు 1.5నుంచి 1.7 బిలియన్ల వాణిజ్య సందేశాలు వస్తున్నాయి.




## ఇక జియో నుంచి డిజిటల్ చెల్లింపులు

**న్యూఢిల్లీ, నవంబరు 1:** దేశంలో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ మరింతగా విస్తరిస్తోంది. ఇప్పటి వరకు పేటిఎం, ఫోన్‌పే, గూగుల్‌పే లాంటి యాప్స్ ద్వారా డిజిటల్ చెల్లింపులు చేస్తుండగా, ఇప్పుడు ఆ జాబితాలో జియో చేరనుంది. ఇక నుంచి ఫోన్‌పే, పేటిఎం లాగే జియో నుంచి కూడా చెల్లింపులు చేయవచ్చు. ముఖేష్ అంబానీకి చెందిన జియో భారీ విజయాన్ని సాధించింది. ఇప్పుడు జియో పేమెంట్ సొల్యూషన్స్ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచఇ ఆమోదం పొందింది. జియో పేమెంట్ సొల్యూషన్స్ అనేది జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ అనుబంధ సంస్థ. ఆర్‌బిఐ నుంచి ఆమోదం పొందిన తర్వాత, జియో పేమెంట్ ఇప్పుడు ఆన్‌లైన్ చెల్లింపు అగ్రిగేటర్‌గా కార్యకలాపాలను ప్రారంభించనుంది. జియో పేమెంట్ ఇప్పుడు వ్యాపారులు, వినియోగదారులకు డిజిటల్ లావాదేవీ సౌకర్యాలను అందించనుంది. ఇది పేటిఎం లాంటి సర్వీస్‌ను అందిస్తుంది. దిగ్గజం ఫిన్‌టెక్ సంస్థ పేటిఎం బ్యాంకు ఆర్‌బిఐ నియంత్రణ చర్యను ఎదుర్కోవాల్సిన సమయంలో జియో ఈ ఆమోదం పొందింది. మార్కెట్లో మంచి యూజర్‌బేస్‌ను సృష్టించగలిగినప్పుడు జియో పేమెంట్‌కు గొప్ప అవకాశం ఉంది. జియో పేమెంట్స్ బ్యాంకు అనేక రకాల సేవలను అందిస్తోంది. ఇది బయోమెట్రిక్ ప్రమాణీకరణ, ఫిజికల్ డెబిట్ కార్డుతో డిజిటల్ సేవింగ్స్ ఖాతాను అందిస్తుంది.



# వాణిజ్యం

## ఐపిఒల ద్వారా రియల్ ఎస్టేట్ రూ.13,500 కోట్లు సమీకరణ

**ముంబై, నవంబరు 1:** భారతదేశంలోని రియల్ ఎస్టేట్ రంగం ఈ యేడాది ఇప్పటి వరకు మార్కెట్ల నుంచి ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌ల ద్వారా దాదాపు రూ.13,500కోట్లను సమీకరించింది. 2023లో సేకరించిన మొత్తం కంటే దాదాపు రెండింతలు. నివేదిక ప్రకారం, అనేక రంగాలలో 123 తాజా ఇష్యూలు, 2023లో చూసిన మొత్తం ఐపిఒల సంఖ్యను 2024 ఇప్పటికే అధిగమించిందని కొలియర్స్ ఇండియా నివేదిక తెలిపింది. 2017-2020 మధ్యకాలంలో గత నాలుగు సంవత్సరాలలో 11 లిస్టింగ్‌ల కంటే, 21 రియల్‌ఎస్టేట్ ఐపిఒలు ఎక్కువగా ఉన్నాయి. కరోనా మహమ్మారి అనంతరం 21 రియల్ ఎస్టేట్ కంపెనీలు ఐపిఒల ద్వారా రూ.31,900 కోట్లను సమీకరించాయి. అంతకుముందు నాలుగేళ్ల కాలంలో సేకరించిన నిధుల కంటే రెండింతలు ఎక్కువ. రియల్‌ఎస్టేట్ ఐపిఒలలో ట్రాక్షన్ ఎక్కువగా హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలచే లీడర్‌షిప్ వహిస్తుంది. ఇది 2021-2024 మధ్యకాలంలో సేకరించిన మూలధనంతో 46శాతం, రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లు 22శాతం వాటాతో ఆకర్షించాయి. రెసిడెన్షియల్, కమర్షియల్, రిటైల్ రంగాలలో బలమైన డిమాండ్ కొనసాగుతుందని, ఇది డెవలపర్‌లు, హెచ్‌ఎఫ్‌సిలు, ఆర్‌ఇటిల ఐపిఒల పట్ల ఉత్సాహాన్ని కొనసాగించవచ్చని కొలియర్స్ తెలిపారు. ముఖ్యంగా గ్రేడ్ ఎ కార్యాలయాలు, మాల్స్ ఉన్న వారు భవిష్యత్తులో వడ్డీ రేట్ల తగ్గింపు రియల్ ఎస్టేట్ కార్యకలాపాలను మరింత పెంచవచ్చు. నివాస ఆస్తులపై ప్రాథమిక దృష్టిసారించిన ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్లు కూడా రూ.5,600 కోట్ల వద్ద గణనీయమైన నిధులను సమీకరించారని, గత నాలుగేళ్ల కాలంతో పోలిస్తే 10 రెట్లు ఎక్కువ అని నివేదికలో పేర్కొంది. రుణరేట్లలో తగ్గింపు అంచనాలు, రియల్ ఎస్టేట్ కార్యకలాపాలను మరింత పెంచగలవని నివేదిక పేర్కొంది. ఇటీవలి సంవత్సరాలలో, స్టాక్ ఎక్చేంజీలలో రియల్ ఎస్టేట్ ఐపిఒలు వాల్యూమ్‌లో పెరగడమే కాకుండా కొత్త కేటగిరీలుగా కూడా మారాయి.




## ఎలక్ట్రిక్ టూవీలర్ కంపెనీలపై సిసిపిఎ నజర్

**ముంబయి, నవంబరు 1:** కేంద్ర వినియోగరంగ పరిరక్షణ సంస్థకు ఎలక్ట్రిక్ స్కూటర్ల సేల్స్ సర్వీసులపై 12వేలకుపైగా ఫిర్యాదులు రావడంతో ఇపుడు సిసిపిఎ వాటిపై దృష్టిపెట్టింది. ముఖ్యంగా బజాజ్ ఆటో, టివిఎస్ మోటా, ఏథర్ ఎనర్జీ సంస్థలపైనే ఈ ఫిర్యాదులు ఎకునకవగా ఉన్నాయి. కేంద్ర వినియోగరంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ వీటిపై ముందు దర్యాప్తు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఓలా ఎలక్ట్రిక్ ఇటీవలే తమకు అందిన అన్ని ఫిర్యాదులను పరిష్కరించామని సిఎఫ్ఒ హరిష్ అభిచందాని వెల్లడించడంతో ఇతర ఫిర్యాదులపై ఫోకస్ పెంచారు. కంపెనీ 99.1శాతం ఫిర్యాదులు పరిష్కరించా మని, 10,644 ఫిర్యాదుల్లో దాదాపుగా అన్నింటినీ పరిష్కరించామని చెపుతున్నారు. ఎలక్ట్రిక్ టూవీలర్ల విక్రయానంతర సేవలపై కస్టమర్లలో తీవ్ర స్థాయిలో అసంతృప్తి నెలకొంది. అందువల్లనే వీటి సేల్స్, మార్కెట్ టర్నోవర్‌కూడా తగ్గుతున్నట్లు వెల్లడి అవుతున్నది. అందువల్లనే రీఫండ్ పాలసీని అమలు చేయాలని సిసిపిఎ చీఫ్ కమిషనర్ నిధి ఖేర్ ఆదేశాలు జారీ చేసారు. ఒలా ఎలక్ట్రిక్ సంస్థకు ఇటీవల ఆటోమోటివ్ రీసెర్చి అసోసియేషన్ ఆఫ్ ఇండియా (అరాయ్)కు కూడా ఎక్కువ ఫిర్యాదులు వెళ్లాయి. ప్రభుత్వ సబ్సిడీలకు అనుగుణంగా వారంటీ, ధరల పరంగా కూడా కంపెనీపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ మూడు కంపెనీలపై వచ్చిన ఫిర్యాదులతో ఎలక్ట్రిక్ స్కూటర్ మార్కెట్‌లో టర్నోవర్ పూర్తిగా తగ్గిందనే చెప్పాలి.



## 2.2 లక్షలకు పెరిగిన ట్యాక్స్ పేయర్స్

**న్యూఢిల్లీ, నవంబరు 1:** ఆదాయపు పన్ను చెల్లింపుదారుల సంఖ్య భారీగాపెరుగుతోంది. 2013 ఆర్థిక సంవత్సరంలో మిలియనీర్ పన్ను చెల్లింపుదారుల సంఖ్య 44వేలు మాత్రమే కాగా, 2024 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య 2.2 లక్షలకు చేరుకుంది. కేవలం 10 యేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ ధనికులపై సంపదను కురిపించింది. ఒక నివేదికలో అసెస్‌మెంట్ సంవత్సరంలో రూ.కోటి కంటే ఎక్కువ ఆస్తులను ప్రకటించిన వ్యక్తులందరూ ఉన్నారు. పన్ను వ్యవస్థలో నిరంతర మెరుగుదల కారణంగా ప్రత్యక్ష పన్ను వాటా మొత్తం పన్ను ఆదాయంలో 56.7 శాతానికి పెరిగింది. 2023 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య 54.6 శాతంగా ఉంది. అలాగే ఈ సంఖ్య 14 యేళ్లలో అత్యధికం. వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లు కార్పొరేట్ పన్నువసూళ్లను అధిగమించాయి. అంతేకాకుండా ఒకదశాబ్దంలో మొత్తం పన్ను చెల్లింపుదారుల సంఖ్య కూడా 2.3 రెట్లు పెరిగింది. 2024 అసెస్‌మెంట్ మదింపు సంవత్సరంలో మొత్తం పన్ను చెల్లింపుదారుల సంఖ్య 8.62 కోట్లకు పెరిగింది. రూ.10 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న వారికే అత్యధికంగా పెంపుదల ఉంది. దేశంలో మధ్యతరగతి విభాగం వేగంగా వృద్ధి చెందుతోందని నివేదికలో పేర్కొంది. 2014 అసెస్‌మెంట్ సంవత్సరంలో రూ.1.5నుంచి 5లక్షల ఆదాయం ఉన్న వారు 2024 సంవత్సరంలో రూ.2.5నుంచి రూ.10 లక్షల ఆదాయ సమూహంలోకి వచ్చారు. అంతేకాకుండా మొత్తం పన్ను చెల్లింపుదారులలో మహిళా పన్ను చెల్లింపుదారుల సంఖ్య 15 శాతానికి పెరిగింది. ఐటిఆర్ ఫైలింగ్‌ల సంఖ్య యేటా పెరుగుతోందని కూడా ఆ నివేదిక వెల్లడించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.